
చిన్ని కృష్ణుని నూతన లీలలు



శంకర రావు పట్వారి

అంకితము



నాకు నాభార్యకు అన్నివిధముల తోడు నీడ అయి మాకు సామాజికముగా, సాంఘికముగా, ఆర్థికముగా నా కొడుకుతో బాటు చేయి అందిస్తున్న నా కూతురు **చి॥ మాధురికి** ఈ పుస్తకము మనసా, వాచా, కర్మణా అంకితము ఇస్తున్నాను. ఆమెకు శుభము.

చిన్ని కృష్ణుని నూతన లీలలు



రచన

శంకర రావు పట్వారి

75079 12163

ఓం భూర్భువః స్వః తత్సర్వితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ప్లాట్ నెం. 8 శ్రీరామ్ అపార్ట్‌మెంట్, చారువాక చౌక్,

మహారుద్రకాలనీ, ఇందినానగర్,

నాసిక్, మహారాష్ట్ర - 422 009

సెల్ : 9440913777 / 75079 12163 Whatsapp

ముద్రణ: సెప్టెంబర్ 2019

ప్రతులు: 1000

మూల్యము : 100/-

ప్రతులకు: రచయిత నివాసము

ముద్రణ: మౌనిక గ్రాఫిక్స్, హైదరాబాద్

9391041545

An Appeal

Dear Friends ,
I hope this message will find you in good health ,and happy mood. I wrote this book and got it printed with lots of problems in compleating this project. I had to undergo lots finanacial hardship. This project ended with big loan. It is also hampering my further work. In this connection I request you to help me with your contribution . I am herewith giving my bank details

G.SHANKAR RAO
UNION BANK OF INDIA
Deepali nagar branch NASIK
A\C no. 504302010007112
IFSC code UBINO550434

Thanking you

G.Shankar rao
mobi: 9440913777
7507912163 WatsAPP

“సామాజిక కృష్ణుడు - సృజనాత్మక శంకరుడు”

కవికైనా, కథకునికైనా ఊహాశక్తి (Imagination), అభివ్యక్తిశక్తి (Expression) రెండు అవసరం. ఈ రెంటికి తోడుగా వినూత్నరీతిలో ఆలోచించి, కథాసృజన చేసినట్లయితే వ రచన బంగారానికి తావి అబ్బినట్లుగా లోకంలో ఖ్యాతి గడిస్తుంది. శ్రీ శంకరరావు పట్వారిగారు అద్భుతమైన సృజనాత్మకత కలిగినవారు. వారిలో ఊహాశక్తి, అభివ్యక్తి శక్తులతోపాటు తార్కికశక్తి (Logical Thinking)కూడా చాలా మిక్కుటంగా ఉంది. పురాణ కథలు సాహిత్యలోకంలో దాదాపుగా అందరికీ తెలిసే ఉంటాయి. ఉన్నవాటిని పద్యంలోనో, వచనంలోనో రచించే అను సృజనకారులనేకులు ఉన్నారు. అందరికీ తెలిసిన విషయాన్నే మరోకోణంలో ఆలోచించే వారు చాలా అరుదు. నాకు తెలిసి ఎవరూ లేరు, ఒక్క శంకరరావుగారు తప్ప. ‘అలా ఆలోచించడమే తన స్వభావమని’ రచయితే స్వయంగా చెప్పుకున్నారు.

ఈ గ్రంథానికంటె ముందు జయ విజయుల శాపవృత్తాంతం గురించి కూడా వినూత్న రీతిలో ఆలోచించి, విశిష్ట రచన చేశారు. ఇప్పుడు మన దేశంలో బాగా ప్రసిద్ధమైన చిన్నికృష్ణుని లీలలను వినూత్నరీతిలో రచించడానికి వారు పూనుకున్నారు. సంస్కృతంలో వ్యాసుడు, తెలుగులో పోతన అద్భుతంగా కృష్ణలీలలను వర్ణించారు కదా! ఇంకా, శంకరరావుగారు కొత్తగా చెప్పేదేముంది? ఆ లీలలనే వచనంలో రాశారేమో అనుకుంటాం. కాని పుస్తకం చదివితేగాని రచయిత హృదయం మనకు అవగతం కాదు.

వ్యాస, పోతనల కృష్ణుడు సాక్షాత్ భగవత్స్వరూపుడు, మహామహిమాన్వితుడు. పాలు ఇవ్వడానికొచ్చిన పూతన పాలతోపాటు ప్రాణాలు లాగేయడం, శకటాసుర, తృణావర్తసంహారాలు, మట్టితిన్న నోట తల్లికి విశ్వరూపం చూపించడం, యమళార్జున భంజనం, అఘాసురాది

వధలు, కాళియమర్దనం, గోవర్ధన పర్వతాన్నెత్తడం లాంటి అనేక లీలలు మహిమలు, భగవత్తత్త్వం లేకుండా సమర్థించడం సాధ్యంకాదు. అవన్నీ అద్భుతావహాలు. అలాంటి లీలలను శంకరరావు గారు నూత్నరీతిలో ఆలోచించి, సామాజిక శ్రేయస్సు కోరే గొప్ప ఆలోచనాపరుడు ప్రజల శ్రేయస్సు కోసం ఎలాంటి పనులు చేస్తాడో అలాంటి పనులు చేసినట్లుగా చిత్రించి తాత్త్విక, ఆధ్యాత్మిక, మహామహిమాన్విత అద్భుత కృష్ణుడిని, సామాజిక కృష్ణునిగా రూపొందించారు. భగవంతుడే కాకుండా సమాజశ్రేయస్సు కోరే ఏ గొప్ప ఆలోచనాపరుడైనా ఈ లీలలను(పనులను చేయవచ్చునే సందేశాన్ని, వారి నూతన లీలలు ప్రదర్శించిన కృష్ణుడు ఇచ్చాడు. ఆపని సృజనాత్మకత కలిగిన శంకరరావుగారికే సాధ్యం. అందుకే కృష్ణుడు సామాజిక కృష్ణుడని, శంకరరావుగారు సృజనాత్మక శంకరుడు అని, ఘంటాపథంగా చెప్పగలను. ఆయన కృష్ణుని లీలలను సంక్షిప్తంగా దర్శిస్తే ఈ నా మాట నిజమని మీరే ఒప్పుకుంటారు.

సామాన్య మానవులు 5-6 శాతం మేధాశక్తినే ఉపయోగిస్తారని, శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ 10శాతం మేధాశక్తిని ఉపయోగించాడని అంచనావేశారట. కృష్ణుడు తన మేధాశక్తిని 17% ఉపయోగించి, సమాజ కళ్యాణానికి ఉపయోగపడే లీలలను ప్రదర్శించాడని రచయిత శంకర రావు పట్వారిగారి నిర్ధారణ. శ్రీకృష్ణజన్మవృత్తాంతం, కంసుని మరణం దేవకీ అష్టమగర్భంలో జనించేవాడితో అనేది, అందరికీ తెలిసిన విషయమే. ఆకథాంశం, కంసునికి నారదుడి ప్రేరణ మొదలైన విషయాలన్నీ రచయిత మొదటి ఆరుపేజీల్లో చక్కగా వివరించారు. కృష్ణుని లీలలు సమాజపంగా ఎలా ఉపయోగపడేట్టుగా శంకరరావుగారు తీర్చిదిద్దారో నేను పేర్కొంటాను.

మొదటి లీల:

కృష్ణుడు పుట్టగానే వసుదేవుడు ఆశిశివును నందుని గృహానికి చేర్చే సమయంలో జరిగింది. నందునింట శిశువును చేర్చేటప్పుడు ఆయన పాదస్పర్శతో నీటిమట్టం తగ్గి దారి ఇచ్చింది. తిరిగి వచ్చే సమయంలో యమునానది నిండుగా తిరిగి ప్రవహిస్తుండడంతో వసుదేవుడు దాన్ని దాటి

మధురకు రావడం ఎలా అని విచారిస్తుండగా తలపై గంపలో ఉన్న ఆడ శిశువు నుంచి "ఇప్పుడు పిడుగుపడి ఇక్కడికి వందగజాలదూరంలో యమునానది తక్కువ వెడల్పు ఉన్న చోట ఒక తాటి చెట్టు వేళ్ళతోసహా పెకిలించబడి యమునానదికి అడ్డంగా పడింది. నువ్వు ఆ తాటిదుంగపై నడిచి త్వరగా మధురానగరి కెళ్ళు ఇది నా ఆజ్ఞ" అనే మాటలు వినిపించాయి. వసుదేవుడు వెళ్ళి తాటిదుంగను చూసి దానిపై నడిచి ఆవల ఒడ్డుకు చేరాడు.

రెండోలీల - ఉలూఖలబంధనం:

యశోద గొల్లెతల ఫిర్యాదుపై రోటికి కట్టిన వృత్తాంతం ప్రసిద్ధం. కాని దీన్ని శంకరరావుగారు అన్యధాకరించి సమాజోపయోగి లీలగా మార్చారు. కృష్ణుడు ఆ రోలును ఈడ్చుకుంటూ యమునాతీరాన ఉన్న రెండు తాటిచెట్ల మధ్యనుంచి లాగడంతో ఆ రెండు చెట్లు పూర్వం (పైలీలలో) పడి ఉన్న తాటి దుంగ పక్కన యమునకు అడ్డంగా పడిపోయాయి. అవి వంతెనగా ఏర్పడి గోకులంవారు నడిచి వెళ్ళడానికి వీలుగా అడ్డంగా కర్రలను వరుసగా వేసి నారతాళ్ళతో కట్టమని కృష్ణుడు చెప్పాడు. అపుడది వంతెనగా మారితే నదిని దాటేగొల్లలకు, గొల్లపడుచులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పి, గోకులంలోని వారితో వంతెన నిర్మాణం చేయించాడు. సమాజానికి పనికి వచ్చే లీలలు ఈ రెండూ. ఆ వంతెన మీదుగా రెండు ప్రాంతాలవారు (మధుర, నంద ప్రజలు(గోకులం) రాకపోకలు సాగించి తమ తమ పనులు వ్యాపారాలు నిర్వహించుకుంటారు.

మూడోసామాజిక లీల:

యాదవ స్త్రీలంతా ఇంటిపనులు, పాలుపితకడం, పాలమ్మడం, పెరుగు నెయ్యి సిద్ధం చేయడం, వాటిని అమ్మడం లాంటి పనులన్నీ చేసేవారు. మగవారు కబుర్లతో కాలక్షేపం చేయడం చూసి కృష్ణుడు వారితో మీ ఆడవారు చేసే పనులు మీరు చేయండి అని దిశానిర్దేశం చేశాడు. గొల్లభామలంతా తమ భర్తలు పని చేయడం చూసి చాలా ఆనందించారు.

కృష్ణుడు గోపబాలురతో కలిసి వెన్న దొంగలించి రోటి శిక్ష అనుభవించినట్లుగానే వసంతఋతువులో తేనె తుట్టెలను పిండి కొంత తాగి,

కొంత మట్టిదుత్తలలో తీసుకెళ్ళి నిలువచేసేవారు. దాన్ని గమనించి కృష్ణుడు పిల్లలతో మైనాన్ని (తేనెతీయగా వచ్చింది) పారవేయకుండా తీసుకురమ్మని తెప్పించి, పోగుచేసి దాన్ని పెద్ద బానలో కలిగించి, కొత్త బట్టలను తెప్పించి, వాటిని కలిగిన మైనంలో ముంచి, కఱ్ఱతో నేలమీది గడ్డిపై ఆ బట్టలను వేయించగా అది గట్టిపడ్డాయి. ఆ పంచెలపై నీరుపోయిస్తే అవి కిందికి కారలేదు. అప్పుడు యాదవులతో కృష్ణుడు వర్షాకాలంలో కూడా మధుర కెళ్ళి యాదవ స్త్రీలు పాలు పెరుగు అమ్మి వచ్చి, వర్షంలో తడిసి రోగాల పాలవుతున్నారు. వారు తడవకుండా ఈ వస్త్రాలను కప్పుకుంటే ఆ స్త్రీలకు ఎలాంటి ఇబ్బంది, అనారోగ్యం కలుగకుండా ఉంటుందని చెప్పాడు. వారలాగే చేసి సుఖపడ్డారు. గొడుగులు లేని ఆయుగంలో కృష్ణుని ఈ ఆలోచన జనులకు చాలా ఉపయుక్తమైందే కదా!

నాలుగోలీ:

రాక్షస సంహారంలో వాస్తవికత– ధూమ్రకేతుడనే రాక్షసుడు కృష్ణుని ప్రత్యకతను గుర్తించి, హుక్కా పీల్చీ గొల్లవారితో కలిసి, ఒకనాడు వాడు హుక్కాను కృష్ణుని వైపు తిప్పి గట్టిగా పీల్చగా, కృష్ణుడు హుక్కా ద్వారా వాడి నోటి ద్వారా లోపలికి ప్రవేశించి, వాడి ఊపిరితిత్తులను భిన్నాభిన్నం చేయగా వాడు తట్టుకోలేక గట్టిగా దగ్గాడు. కృష్ణుడు వాడినోటి నుండి బయటపడ్డాడు. కాని వాడు మాత్రం ప్రాణాలు కోల్పోయాడు. అలాగే మకరుడు యమునానదిలో మునిగి కృష్ణుడు, గోపాలురు స్నానం చేస్తుండగా అడుగు నుండి కృష్ణుని దగ్గరకొచ్చి కృష్ణుని మింగేశాడు. లోపలికెళ్ళిన కృష్ణుడు మకరుని కడుపు గోడలను ఇతర భాగాలను తనడం, గుద్దడం వల్ల లోపల రక్తస్రావం జరిగింది. తట్టుకోలేని మకరుడు ఒక్కసారిగా నీటిపై కొచ్చి గట్టిగా దగ్గాడు. కృష్ణుడు బయటకొచ్చాడు. కాని, మకరుడు రక్తస్రావంతో చనిపోయాడు.

తర్వాత చారుల ద్వారా విషయం తెలుసుకున్న కంసుడు కృష్ణుని చంపడానికి అంటుడు(వీరవర్ధనుడు)ని పంపాడు. వాడు నోటితో ఎవరినైనా దానికి అంటుకుపో అంటే అంటుకుపోతారు. బయటకు రా! అంటే వస్తారు.

గురుకులంలో వాడున్నపుడు ఇలా ఒకసారి దొంగలను అంటుకపోండి అనగా వారంతా ఎక్కడి వారక్కడ చెట్లకు, గోడలకు &ంటుకుపోయారు. ఇపుడు కంసుని ఆజ్ఞతో గోకులానికి వెళ్ళి గోపాలకులంతా కలిసి భోజనం చేసే సమయంలో యశోద పిలవడం వల్ల కృష్ణుడక్కడ లేకుండా పోయాడు. కృష్ణుఇు క్షణాల్లో తప్పించుకున్నాడు. కాని గోపాలురంతా చలనం లేకుండా ఉన్నారు. గోపస్త్రీల ప్రార్థనతో కృష్ణుడు బ్రహ్మదేవుని ప్రార్థించి 'అంటుడు'ని శిలగా మార్చమని కోరాడు. బ్రహ్మవాడిని శిలగా మార్చగానే గోపాలురంతా మమూలు స్థితికి వచ్చారు. ఆ అంటుడి విగ్రహాన్ని మధురకు కంసునికి కానుకగా పంపించాడు.

తర్వాత మర్కటుడు వెళ్ళి యమునానదిలో గోపాలురతో స్నానానికి దిగిన కృష్ణుని కోతిలా ఎగరేసుకుపోయి ఈ కొమ్మ నుంచి ఆ కొమ్మమీదికి ఎగురుతుండగా వాడిని గట్టిగా పట్టుకొని ఆయువు పట్టును దెబ్బ తీయడంతో కృష్ణుని వదిలాడు. కింద గోపాలురు వస్త్రం పట్టుకొని కృష్ణుని కాపాడారు. మర్కటుడు పడిపోయే సమయానికి అంతా తప్పుకున్నారు. వాడు కిందపడి చచ్చాడు. ఇలా రాక్షసుల సంహారంలో ఎలాంటి మహిమలు, దైవలీలలు లేకుండా వాస్తవికత ఉట్టిపడే విధంగా కృష్ణుడు తన బుద్ధిబలాన్ని ఉపయోగించి కార్యం సాధించాడు. ఈ లీలలో స్త్రీల కష్టాలపై కృష్ణుడు ప్రత్యేక శ్రద్ధ చూపినట్లుగా మనం గ్రహిస్తాం. యమునానదిలో స్త్రీలకు, పురుషులకు వేరువేరుగా స్నానఘట్టాలు ఏర్పాటు చేయించడం, దిబ్బపైఒక రాయిని కృష్ణుడు తన కాలితో తొలగించి, అక్కడివారికి గోవులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయించడం ఈ విషయాన్ని ధృవపరుస్తాయి.

కంసుడు తీగలు (సాధిష్టుడు)ను పంపగా, వాడు రామకృష్ణులను తీగలతో బంధించగా వారు ఒళ్ళు విరుచుకొని వాటిని ముక్కలు చేసి వాడిని సంహరించారు.

కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన లీలకు మారుగా గోపాలురు, గోవులు తడవకుండా ఉండేవిధంగా, ధనిష్ఠ పంచకాల్లో కుండపోతగా కురిసే వర్షం లేకుండా బ్రహ్మదేవుని ప్రార్థించి కృష్ణుడు ఊడలు బాగా పెరిగే

మర్రిచెట్టును సృష్టింపజేశాడు.

గాలివాత పడకుండా చెట్లను పెంచమని చెప్పాడు కృష్ణుడు. కాళియమర్దనం లీలను కూడా భిన్నంగా చిత్రించారు శంకర్రావుగారు. పొడవాటి తాడుతో యమునలో దూకి కాళియుని భార్యలను బంధించి, కాళియుని బెదిరించి, యమునానది నుంచి ఆ సర్పాలను సముద్రంలోకి పంపించి, యాదవ సమాజానికి విష బాధ లేకుండా చేసి, నీటి సౌకర్యం కలిపించాడు.

అలాగే మధర చేరిన కృష్ణుడుని చంపడానికి ముష్టికులను కాకుండా కటకటాల పంజరాన్ని ఏర్పాటు చేసి దానిలోకి సంహాలను పంపడం, కుబ్జ స్థానంలో కీళ్ళవాతపు కన్యను ప్రవేశపెట్టడం, దేవకీదేవి స్వగతంలో ఒక తల్లి మనోవేదనను వ్యక్తం చేయడం లాంటి సృజనలన్నీ శంకరరావుగారి భావుకతను, ఊహాశక్తిని, సృజనాత్మకశక్తిని వెల్లడిస్తున్నాడు.

మానవావతారమైన శ్రీ కృష్ణుడు వాస్తవంగా, మేధోపరంగా, సమాజశ్రేయస్సును గోరి పనిచేసిన వానిగా చిత్రించి, 'సామాజిక కృష్ణుని' మన కళ్ళముందుంచారు రచయిత గొప్ప సృజనాత్మక శక్తిని ప్రదర్శించిన శంకరరావుగారు 'సృజనాత్మకశంకరుడు' గా మనకు దర్శనమిస్తారు. ''సామాజిక కృష్ణుడు–సృజనాత్మకశంకరుడు'' ఇద్దరి లీలారచనను దర్శించాలంటే ఈ గ్రంథాన్ని అసాంతం చదవాల్సిందే! శంకరరావుగారికి మనసా వాచా అభినందనలు.

-డా.బి. జయరాములు

మనసులోని మాట

కృత, త్రేతా యుగాలలోను భగవంతుడు భూమి పైకి వచ్చి భక్తుల కోరికలను తీర్చేవాడు. పురాణాలలో వర్ణించిన విధముగా ఆకారాలలో కనిపించేవాడు. ఋషులు, మునులు, సామాన్య మానవులకు కూడా దర్శన భాగ్యము కలిగించేవారు. ఇక ద్వాపరాయుగానికి వచ్చిన భగవంతుడు స్వయముగా భక్తులను మానవులను కనికరించినట్లు, కనపడదు. ద్వాపర యుగమున శ్రీకృష్ణపరమాత్మ మానవుడుగా జన్మించాడని అందరి నమ్మకము. మానవుడుగా, మానవుడికి ఉన్న శక్తి యుక్తుల ప్రకారము నా ఉద్దేశము గోవర్ధన గిరి ఎత్తడము, కాళీయుని పడగలపై నృత్యము చేయడము మానవాతీత శక్తులుగా భావించి దానికి బదులుగా మర్రిచెట్టును బ్రహ్మ సృష్టించి ఇచ్చేను. శ్రీ కృష్ణపరమాత్మను ఒక ఆదిశేషుడు, గరుత్మంతుడు మాత్రమే మోయగలరు, కాళీయ మర్దనమున కృష్ణ పరమాత్మను మోయ గల శక్తి, తాహతు కాళీయునికి లేదని భావించి వాని భార్యలను చంప నిశ్చయించి వానిని భయపెట్టి కాళీయ మడుగు నుండి పంపించి వేసినాడని భావించినాను. కాళీయుని తలపై నాట్యము చేస్తూ ఒక చేత్తో వాని తోకను పట్టుకున్నట్లు మనకు బొమ్మలలో పటాలలో కనిపిస్తుంది. అనగా పామును పట్టుకునే పద్ధతి అది అని కృష్ణుడు లోకానికి తెలిపినాడు. పాములను ఆడించేవారు కూడా పాము తలను ఒక చేత్తో, తోకను మరొక చేత్తో పట్టుకుంటారు. పురాణాలు,ఉప పురాణాలు,ఉపనిషత్తులు కాదనగల అంత విద్యా సంపద నాలో లేకున్నను, నాకు వచ్చిన ఆలోచన వ్రాసినాను. ఒక స్వామి వారు వాటిలో వ్రాసిన దానిని యధాతదంగా నమ్మవలెను. అని అన్నారు. కాదని నేను అనను. ప్రస్తుతము కలియుగమున మిగితా యుగాల లాగ శంఖ, చక్ర, గదా, పద్మాలతో కనపడక, ఎవరి ద్వారానో, సంఘటనల ద్వారానో నేను ఉన్నాను, అని ప్రజానీకానికి తెలియ చెప్పుచున్నాడు. తన ఉనికిని తెలియపరుస్తున్నాడు.

చాలా ఏళ్ల క్రిందట ప్రపంచ క్రికెట్ కప్పు పోటీ నాలుగు ఏళ్లకు ఒకసారి అలాగే ప్రపంచ సుందరి పోటీలో కూడా నాలుగు ఏళ్లకు ఒకసారి

జరుగుతావని తెలిసినది. వాటికి బదులుగా మరెవరు పోటీలు ఎందుకు నిర్వహించరు అని ఆలోచించేవాడిని ఇప్పుడు క్రికెట్లో I.P.L.పోటీలు మరి అందాలపోటీలలో యునివెర్సల్ సుందరి పోటీలు వచ్చినవి. ఇలా ఆలోచించడమే నా స్వభావము. అందుకు అనుగుణముగా చాలా విషయాలలో బయటపడేది. సనక సదానందుల శాపము కారణముగా జయవిజయులు భూలోకములో మూడు జన్మలు కోరుకున్నారు. శ్రీ మహా విష్ణువు వారికి మరో ప్రత్యమ్నాయము ఏడూ జన్మలలో నా భక్తులుగా జన్మించవచ్చును అని చెప్పినాడు. అప్పుడు జయవిజయులు రెండవ ప్రత్యామ్న్యాయమును ఎందుకు కోరుకునలేదు. అని ఆలోచించిన నేను జయవిజయుల విజయ వైభవము, దేవేంద్రుని నూతన పరిపాలన. దానిలో దేవతలు దానవులు సఖ్యత కోరుకుంటారు అని వ్రాసినాను ఇప్పుడు చిన్ని కృష్ణుని నూతన లీలలు సహజముగా మహాఋషి వేదవ్యాసులు వ్రాసిన భాగవతము మూల కథకు శ్రీకృష్ణుడు కేవలము మానవ మాత్రుడుగా సహజముగా సాధించగల శక్తి మేరకే సమాజములో అవకాశమునకు వీలు గల సంఘటనలను మాత్రమే క్రోడీకరించి వ్రాసినాను. మహాఋషి వేద వ్యాసులు వ్రాసిన భాగవతము కృష్ణ పరమాత్మ గోవర్ధనగిరిని ఎత్తి చిటికెన వ్రేలిపై వారము రోజులు ఉంచుకుని వారము రోజులు వర్షాలు తగ్గినా తరువాత క్రిందకు దించినట్లు వ్రాసినారు. కృష్ణ పరమాత్మకు అంతటి శక్తి లేదని నేను అనడము లేదు. కాని మానవమాత్రునిగా అఖండ వర్షాలను తట్టుకునే దానికి బ్రహ్మదేవుని ద్వారా మర్రి చెట్టును ఉద్భవింపచేసినాడు. ఫలితము ఒక్కటే. వర్షమునుండి గోకులవాసులను రక్షించడము. ఇక వసుదేవుడు యమునానదిని దాటుట. యమునానది ఆయనకు దారి ఇచ్చుట. ఇది కూడా భాగవంతుని అనుగ్రహము. ఇలాంటి సంఘటన “టెన్ కమాండ్ మెంట్స్” అను సినిమాలో కూడా చూపించబడినది. అక్కడ కూడా వారికి భగవంతునిపై అపార నమ్మకము. అన్నిటి కన్నా బాధాకరమయిన విషయము దేవికీ, వసుదేవులకు కంస మరణము తరువాత విడుదల అయినను దేవకీకి సంతానము కలుగలేదు సుభద్ర రోహిణి సంతానము. అన్నివిధములను, దేవకీదేవికి సంతానపు చిన్నప్పటి మురిపాలు చేష్టలు,

అనుభవించే భాగ్యము కలుగలేదు. అదే ఎందరో తల్లుల బాధ. జనులు ఈ పుస్తకమును చదివి అయినా తల్లుల బాధను అర్థము చేసుకుని మారుతారని నా విశ్వాసము.

ఇదివరకు ఎవరును కూడా దేవకీదేవి మనోగతమును గూర్చి వ్రాసినట్లు కనబడదు. ఇది నాలో కలిగిన దేవకీ దేవి వలె ఎందరో తల్లుల మనోగతము అనుకుని వ్రాసినాను. దీనికి ప్రేరణ,ఉత్సాహము, సంఘటనల ఊట అన్నింటికి శ్రీకృష్ణ పరమాత్మనే కారణము.

"కృష్ణం వన్దే జగద్గురుమ్" అని అన్నారు. ఎవరు అన్నారో తెలియదు కానీ అది అక్షరాలా నిజము. అది నాకు అనుభవమునకు వచ్చినది. ప్రస్తుతము గురు పరంపరలో ఆదిశంకరాచార్యులను ప్రథమ గురువుగా భావిస్తారు. ఆది శంకరాచార్యులు నారాయణ స్తోత్రములో భక్తానుగ్రహ తత్పర నారాయణా అని తన భావాన్ని వ్యక్తపరచినారు. ఆదిశంకరాచార్యులకే తప్ప ఇతరులకు నారాయణుని గుణాలను వ్యక్తము చేసే శక్తి ఎవరికీ ఉన్నది. నేను నమ్మేది కూడా. నాకును ఆయనే శ్రీ కృష్ణపరమాత్మనే నా ఈ ఆలోచనలకు భావ పరంపరలు ప్రేరణ, స్ఫూర్తి.

చిన్నికృష్ణుని నూతన లీలలు, రామాయణ, భారత, భాగవతాలే మూల కథ కాదు రామాయణములో ఖండాలు, భారతములో పర్వాలు, భాగవతములో స్కందాలు కథను, కథా గమనమును సముచిత భాగాలుగా చేయబడినవి. కృష్ణ లీలలు భాగవత, భారతాలలో అంతర్భాగాలు కనుక నేను వ్రాసిన కృష్ణుని లీలలు అనుబంధాలుగా విభజించినాను. చదివిన వారు నా భావాన్ని అర్థము చేసుకున్నగలరని నేను భావిస్తున్నాను.

అడిగినంతనే నా ఈ పుస్తకానికి పరిచయ వాక్యాలు, వ్యాఖ్యలు వ్రాసి నన్ను ఉత్సాహపరచిన మరి ఉత్తేజపరిచిన డా. బి. జయరాములు గారికి ధన్యవాదములు

సర్వం కృష్ణార్పణ మస్తు.

రచయిత గణపతి శంకర రావు

ఇందులో......

చిన్ని కృష్ణుని నూతన లీలలు

అనుబంధము -1

కృష్ణ జననము

భూమి మీద జీవ జాలము ఎలా ఉద్భవించినది ఇంకా అంతుబట్టని పరిశోధన. ఒక వాదన ప్రకారము ముందు నీటి నుండి జీవజాలము పుట్టినది అని శాస్త్రజ్ఞనుల నమ్మకము. ఈ వాదనను శ్రీ మహావిష్ణువు దశావతారాలు ఏంతో బలమును చేకూర్చుచున్నాయి. నాగరికతన ఉన్న మూడు గుణాలు సత్వగుణము, రజో గుణము, తమోగుణము, త్రిమూర్తుల ప్రతీకలని అందరి నమ్మకము. వాటికి త్రిమూర్తులలో బ్రహ్మదేవుడు సత్వ గుణము, విష్ణువు రజోగుణము, శివుడు తమోగణములకు ప్రతీకలని అందరి నమ్మకము. బ్రహ్మ సృష్టి కర్త విష్ణువు పాలన, శివుడు లయ కర్త అంటారు. ఈ అన్ని గుణములు కూడా సూర్య భగవానునిలో కలవు ఉదయము బ్రహ్మ రూపము మధ్యాహ్నము శివుని రూపము సాయంత్రము విష్ణ రూపముగా ఉండును. కారణము ఏమనగా ఉదయము సూర్యరష్మీ వేడి తక్కువ ఉండడము వలన సూక్ష్మ జీవుల పునరుత్పత్తి జరుగును. మధ్యాహ్నము వేడిమి ఎక్కువ ఉండడమువలన వాటి సంఖ్య నియంత్రించబడును. సాయంకాలము మరల వేడి తక్కువ ఉండడము వలన వాటి సంఖ్య నిలకడగా ఉండును. ఇలా మూడు గుణాలు సృష్టిలో మనుగడ సాగించును. హిందువుల నమ్మకము ప్రకారము శ్రీ మహావిష్ణువు లోకపాలకుడు కనుక వివిధ రూపములలో లోక కళ్యాణము కొరకు పాటుపడ్డాడు. శ్రీ మహావిష్ణువు మొదటి అవతారము మత్స్యావతారము. రెండవది ఉభయచరములలో కూర్మావతారము. మొత్తము భూమిపై ఉన్నది వరహావతారము. తరువాత పశు గుణము మరి మనుష్య గుణము కల నారసింహ అవతారము. మనుష్య సంస్కృతి నాగరికత మొదలు అయిన తరువాత వరుసగా వామన, పరశు రామ, రామావతారాలు. ఇక మిగిలిన అవతారాలు కృష్ణావతారము,

బుద్ధావతారము కలికిఅవతారము. కొందరి వాదనల ప్రకారము బుద్ధావతారమునకు బదులుగా బలరామావతారము. ఏది ఏమయినా ఇలా శ్రీ మహావిష్ణువు పది అవతారాలు ఎత్తి లోక కళ్యాణానికి పాటుపడినాడు. ఇలా సృష్టి జరిగినది అని హిందువుల నమ్మకము. వేదవ్యాసుల వారు వేదాలను నాలుగు వేదాలుగా విభజన, పురాణాలను, ఉపపురాణాలను ఉపనిషత్తులు వ్రాసినను ఎంతో అసంతృప్తికి లోనయి తనలో ఎంతో ఆరాట పడసాగినారు. బాధ పడసాగినారు. ఒకరోజు దేవఋషి నారదుల వారు ఆయనను చూడ రాగా తన బాధను నారదలవారికి విన్నవించగా నారదులవారు భాగవతమును వ్రాయమని సలహా ఇయ్యగా వ్యాసులవారు భాగవతమును వ్రాయ ప్రారంభించారు. శ్రీమద్భాగవతమున శ్రీ కృష్ణుని లీలలకే ఎక్కువ ప్రాధాన్యము సంతరించుకున్నది.

హిందువుల నమ్మకము ప్రకారము ఇహలోక సుఖములు, పరలోక సుఖములు వేరు చేయగా, శ్రీకృష్ణ అవతారము ఇహలోక సుఖములకే ఎక్కువ ప్రాధాన్యము ఇవ్వబడినది. మానవుడు ఇక్కడ అనగా భూలోకములో నివసిస్తున్నాడు. ఇక్కడ ఉన్న బాధలు, కష్టాలు రూపుమాపిన ఇక్కడ సుఖ జీవనము గడిపి ధర్మ మార్గమున నడచిన పరలోక సుఖములు వాతంటత అవే వస్తవి. ప్రజలు ధర్మమార్గాన నడవడానికి ఇహలోక సుఖాలకు ప్రాధాన్యత ఇవ్వబడినది. కృష్ణా అని ఒకసారి మనసారా పిలిచిన శ్రీకృష్ణ పరమాత్మ ఇదిగో ఇక్కడనే ఉన్నాను అని మనలను ఆదుకుంటాడు. ఇది ఎందరికో ఎన్నోవిధాల అనుభవము. కృష్ణుని జీవితములో చిన్ని కృష్ణుని, బాలకృష్ణుని లీలకే ప్రాధాన్యత ఎక్కువ. ఆ లీలలకే పండితులు, పామరులు, ప్రజానీకము అప్పుడు ఇప్పుడును వింటూ నాటకాల ద్వారా చూస్తూ ఆనందపడిపోతారు. మళ్లి మళ్లి చూడాలని వినాలని కుతూహలపడతారు. తమను తాము మరచిపోతారు. శ్రీకృష్ణ లీలలు అమోఘము, అపురూపము. తాను పుట్టిన రోజు నుండి తన లీలలు చూపెడుతూనే ఉన్నాడు. మానవ జాతికి ఉపయోగము, సహకారము, సహజముగా ఉండే విధముగా చేసే పనులు

మనకు లీలలుగా కనిపించేవి. శ్రీ కృష్ణుడు తనకు తానుగా లీలలు చేస్తున్నాని అనుకుని ఉండడు. సమయానుకూలంగా సమయానికి తగిన పనిని చేస్తున్నానని భావించి ఉండవచ్చును. ఇంతవరకు శ్రీ కృష్ణుని పనులను మన వైపునుండి చూచి వాటిని లీలలు అనుకున్నాము. శ్రీ కృష్ణుడు తనకు తానుగా ఇవి లీలలు అనుకుని ఉండడు. తన జీవితమును తను జీవిస్తున్నానని అనుకుని ఉండవచ్చును. మానవుల అంతరంగాన్ని భగవంతుడు గ్రహించ గలడు. కానీ భగవంతుని అంతరంగాన్ని గ్రహించడానికి మానవుల మైన మనము ఎంత వారము. ఐన్‌స్టీన్ అను శాస్త్రవేత్త ఈ శతాబ్దములో చాలా తెలివైనవాడని ప్రతీతి ఆయన 10%మేధస్సును వాడినాడని అంచన. సామాన్య మానవులు 5% నుండి 6% వరకు మేధస్సును వాడతారు. శ్రీ కృష్ణ పరమాత్మ 17% మేధస్సును వాడినాడని అంచనా. అంతటి మేధస్సును వాడి జన కళ్యాణానికి పాటుపడిన శ్రీ కృష్ణ పరమాత్ముని పనులను లీలలుగా కొనియాడడము పేర్కొనడము ఏమి అతిశయోక్తి కాదు. పుట్టినప్పటి నుండి పసికందుగా పొత్తిళ్ళలో నుండి జనహితమునకు పాటుపడిన సందర్భాలు చూసి శ్రీ కృష్ణ పరమాత్మను భగవంతునిగా కొలవడము అతిశయోక్తి ఎంత మాత్రము కాదు.

కంస మహారాజు తన చెల్లెలు దేవకిని వసుదేవునికి ఇచ్చి పెళ్లి చేసి వారి వీడ్కోలు సమయమున రథమును స్వయముగా కంస మహారాజు రథమును తోలుతున్నాడు కంస మహారాజుకు చెల్లిపై గల ప్రేమ మనకు అవగతము అవుతుంది. ఇప్పటికి కూడా అన్నలకు చెల్లెళ్ళ పై ఉన్న ప్రేమను మనము చూడవచ్చును. కంసుడు మధురానగరి పురవీధులలో దేవకీ వసుదేవులు కూర్చున్న రథమును ఆనందముతో తోలుతుండగా, ఆకాశవాణి కంస మహారాజా నీవు దేవకీ వసుదేవుల రథమును తోలుతున్నావు, వారి ఆనందాన్ని పురజనులు కూడా పాలు పంచుకుంటున్నారు. పుర జనుల సంతోషమే కాకుండా నీవు కూడా ఏంతో సంతోషానికి లోను అవుతున్నావు. కాని కాల కర్మేణ కలుగు పరిణామాలు నీకు తెలియవు. నేను చెబుతున్నది

జాగ్రత్తగా వినుము, దేవకీ గర్భమున జన్మించు ఎనిమిదవ సంతానము నీ మరణానికి కారకుడు కాగలడు. ఇది నీవు గ్రహించవలెను. అనగా కంసుడు మరొకసారి ఆకాశవాణి మాటలను మననము చేసుకునేను. క్షణ క్షణానికి కోపము పెరుగసాగెను. వెంటనే రథమును ఆపి దేవకీ జుట్టు పట్టుకుని రథము క్రిందికి లాగి తన కరవాలముని తీసి ఆమెను చంప బోయినాడు. వెంటనే వసుదేవుడు కంసుని అడ్డుకుని కంస మహారాజా నీవు ఆకాశవాణి మాటలు విని నీ చెల్లెలు దేవకిని చంప బూనడము సహజము. నీవు నీ చెల్లెలు అందునా స్త్రీ హత్యకు ఎందుకు పాటు పడతావు. నీ చెల్లెలు దేవకీ కాదుగదా నిన్ను చంపేది, ఆమెకు పుట్టిన ఎనిమిదవ సంతానము కదా నేను వసుదేవుడను యాదవకులరాజును నీకు మాట ఇస్తున్నాను నీ చెల్లెలు దేవకికి పుట్టిన ఎనిమిదవ సంతానమును నీకు పురిటిలోనే పొత్తిళ్ళలో నీకు అప్పగిస్తాను. నీవు వానిని వధించిన నీ మరణము తప్పి నీవు చిరంజీవుడుగా ఉందువు. నేను నీకు ఇస్తున్న ఇది మాట కాదు నా ప్రతిజ్ఞగా భావించి నన్ను నమ్ముము. అనగా కంస మహారాజు వసుదేవుని ఎరిగినవాడు కనుక తన కరవాలమును ఒరలో పెట్టుకొనెను. అంత వసుదేవుడు సంతృప్తిగా, గాలిని పీల్చుకునేను. అంత కంస మహారాజు తన సైనికులను ఉద్దేశించి సైనికులారా మీరు ఈ దేవకీ వసుదేవులను కారాగారంలో వేయండి. అని సైనికులకు ఆజ్ఞ ఇచ్చి రాజభవనానికి వెళ్లి పోయినాడు. అలా దేవకీ వసుదేవులు ఆకాశవాణి వాక్కు వలన కారాగారవాసులు అయినారు. కాలము ఎవరి కోసము ఆగదు రోజులు గడుస్తున్నవి దేవకీ తన మొదటి సంతానమును కన్నది. కాపలాదారులు కంస మహారాజుకు వెంటనే విషయమును విన్నవించారు. ఇలా దేవకీ గర్భమున నలుగురు మగ పిల్లలు కలిగినారు. కారాగారములోన అయినను దేవకీ వసుదేవుల తమ ఆనందమును పిల్లలతో పొంద సాగినారు. కంస మహారాజు గారు కూడా అప్పుడు అప్పుడు కారాగారమునకు వచ్చి కొంత సమయమును తన మేనళ్ళులతో గడిపేవాడు. ఇలా ఉండగా ఒకరోజు కంస మహారాజు సభ

చాలించి తన కక్షలో విశ్రాంతి తీసుకునుచుండగా దేవఋషి నారదుల వారు వచ్చినటుల భటుడు సమాచారం ఇవ్వగా కంసుడు ఎదురేగి సకల మర్యాదలు చేసి ఆసనమును గ్రహించమని కోరినాడు. అంత నారద మహాఋషి కంసుని ప్రాపంచిక విషయాలు అడిగి తెలుసుకుని, దేవకీ వసుదేవుల సంతానమును గూర్చి వాకబు చేయగా ,కంసుడు దేవకికి అప్పటికి నలుగురు మగపిల్లలు కలిగినారని తెలిపినాడు. నేను ఎనిమిదవ సంతానము కొరకు ఎదురు చూచున్నానని తెలిపినాడు. అనగా నారదుల వారు కంస మహారాజా మీరు నాకు ఒక పని స్వయముగా చేయవలసి ఉంటుంది. అనగా కంసుడు నారద మహాఋషి ఎంతమాట తమరు సెలవియ్యండి. అనగా నారదులవారు నేను ఇప్పటి వరకు నీరు కూడా తీసుకునలేదు. ఏంతో దాహముగా ఉన్నది. తమరు స్వయముగా కక్షలోనికి వెళ్లి ఒక చెంబేడు నీళ్లు తీసుకుని వచ్చిన ఆ నీరు త్రాగి నాదాహార్తిని తీర్చుకుంటాను. ఉదయము నుండి ఎందరో నీరు ఇచ్చినారు కానీ నా దాహము తీరలేదు. తమరి చేతితో ఇచ్చిన నీరును త్రాగిన నా దాహము తీరగలదని నావిశ్వాసము. అంత కంస మహారాజువారు అదెంతటి మాట నేను నా కక్షలోనికి వెళ్లి స్వయముగా తమరి కొరకు చెంబు నిండా నీరును తీసుకుని వస్తాను. అని కంసుడు లోనికి వెళ్లగా, అంత నారద మునీంద్రులవారు ప్రక్కన ఉన్న పళ్ళ సజ్జలో ఉన్న 8నారింజ పళ్ళను తీసుకుని ముందు బల్లపై ఉన్న పళ్ళెములో గుండ్రముగా 8నారింజ పళ్ళను అమర్చినాడు. అంత కంసులవారు స్వయముగా చెంబుతో నీరు తీసుకుని రాగా, ఆ చెంబు నీరు అందుకుని నీరు త్రాగి నారదులవారు ఇప్పుడు తన దాహము తీరినదని తనకు ఏంతో సంతృప్తి కరముగా ఉన్నదని అన్నాడు. కంస రాజేంద్ర మీరు నాకు స్వయముగా చెంబు నిండా నీరు ఇచ్చి ఉదయము నుండి ఉన్న నాదాహాన్ని పోగొట్టి ఎంతో ఉపకారము చేసినారు. అందుకు గాను నేను మీకు ఒక ప్రత్యుపకారము చేయతలచినాను. అనగా కంసుడు ముఖమును ప్రశ్న అర్థముగా పెట్టగా నారదుడు కంస రాజేంద్ర తమరు ఆసీనులుకండి అన్నాడు. కంసుడు ఆసీనుడు కాగానే మీరు ఈ బల్లపై

ఉన్న పళ్ళెములో ఉన్న నారింజపళ్ళను గమనించండి ఇందులో ఏది ఎనిమిదవది ఏది తెలుపమని అనగా, కంసుడు నారింజ పళ్ళను తేరిపారా చూచి ఒకటి రెండు ఇది ఎనిమిదవది అనెను. మీరు మొదలు పెట్టినది ఒకటని ఎలా ఖచ్చితముగా చెప్పగలరు. ఇందులో ఏదయినను ఒకటి కావచ్చును ఎనిమిదవది కావచ్చును జాగ్రత్తగా గమనించండి. సవ్యముగా లెక్కపెట్టిన వేరుగాను అపసవ్యముగా లెక్క పెట్టినను సంఖ్యలో తేడా ఉండును. ఇవన్నీ గుండ్రముగా అమర్చబడినవి. మీరు మొదట లెక్క బెట్టినది ఒకటి కానక్కర లేదు. ఇందులో ఏదయినను ఒకటి కావచ్చును ఎనిమిదవది కావచ్చును. ఇది తమరికి విశదీకరించుచున్నాను. ఎందుకనగా ఇప్పుడు దేవకీదేవికి కలిగిన నలుగురు సంతానంలో, వారిలో ఈ నారింజపళ్ళ లాగ, ఎవరు అయినను ఒకటి లేదా ఎనిమిదవవాడు కావచ్చును ఇప్పుడు దేవకికి నలుగురు సంతానము ఉన్నారు. ఇది తమరికి ఎందుకు విశదీకరించు చున్నానని అంటే దేవకీ సంతానంలో ఇప్పుడు ఉన్న నలుగురిలోనే ఎనిమిదవ వాడు అయి ఉండవచ్చును. ఎనిమిదవ సంతానము అని పలికినది. ఏ వరుసలో అని నిర్వచించలేదు. కనుక నీవు అమాయకత్వమునకు పోయి సంఖ్యలు లెక్క పెట్టుకుంటూ కూర్చోకూడదు. దేవకీ సంతానంలో ఎవరో ఒకరు నీ మరణానికి కారకులు అని ఇక్కడ అర్థముగా నాకు తోచుచున్నది. కంస రాజేంద్ర నీవు చాలా తెలివికలవాడవు, లోకము పోకడ తెలిసిన వాడవు. బాగా ఆలోచించి నిర్ణయము తీసుకునేది ఇక నాకు సెలవు అని నారదులవారు వెళ్ళిపోయినారు. నారద మహాఋషి వెళ్లిన తరువాత, కంసుడు, దేవకీ సంతానము సంఖ్యను గూర్చి అదేపనిగా ఆలోచించి సాగినాడు. తీవ్రముగా ఆలోచించగా దేవఋషి నారదుల వారు చెప్పిన విషయములో పిసరంత నిజము ఉన్నట్లు తోచినది. నారదుల వారు నారింజ పండ్లను వృత్తముగా పెట్టి ఒకటవది ఎనిమిదవది ఏదో తెలుసుకునడము కష్టము. అని నారదులవారు చెప్పినదానిలో పరమ సత్యము ఉన్నట్లు గోచరించుచున్నది. ఇది నిజము అయిన తన తక్షణ కర్తవ్యము ఏమి. ఇలా ఆలోచించి, ఆలోచించి బుర్ర వేడి ఎక్కగా కొంత మధిర

తీసుకుని స్వాంతన చెందినవాడు. మరునాడు ఉదయమున సభా భవనానికి వెళ్లి మంత్రి మండలిని సమావేశపరచి విషయమును చర్చించవలెనని నిర్ణయించుకున్నాడు. అంత మనసు కొంత ఊరట చెందినది. మరుసటి రోజున మంత్రిమండలి సభ్యులకు మరి ప్రభుత్వ సలహాదారులకు సమావేశానికి రావాల్సినదిగా ఆజ్ఞాపించబడినది. అందరు సమావేశము కాగానే, సభాసదులారా నిన్న నన్ను దేవఋషి నారదుల వారు కలసినారు. ఆయన మీముందు ఉన్నట్లుగానే 8 నారింజ పళ్ళను అమర్చినాడు. ఇందులో మొదటిది ఏదో ఎనిమిదవది ఏదో చెప్పమన్నాడు. నేను ఎంత ఆలోచించినను మొదటిది, ఎనిమిదవది ఏదో తెలుసుకున లేకపోయినాను. దీనికి మీలో ఎవరన్నా సమాధానమును వేదుక గలరా? అంత సభ్యులు అందరు పళ్ళ వంకా పరిశీలనగా చూసి మహారాజా ఇలా గుండ్రముగా పెట్టిన పళ్లలో సంఖ్యా వారీగా గుర్తించడము వీలుకాదు. ఇది ఎవరికిని సాధ్యము కాదు పెట్టినవారు చెబితే తప్ప సంఖ్యను నిర్ణయించడము, ఎవరికిని సాధ్యము కాదు. అయినా తమరు ఎందుకు అడుగుచున్నారు. మరియును తమరు కొంత చింతాక్రాంతులుగా కనిపిస్తున్నారు. కారణము ఏమి సెలవియ్యగలరు. అంత కంసుడు మంత్రులారా మీరు గ్రహించింది నిజము. నేను కొంత చింతకులోను అయినాను. కాదని అనను. మీకందరకు తెలిసినదే కదా! దేవికిదేవి గర్భమున పుట్టిన ఎనిమిదవ సంతానము నన్ను వధిస్తాడని. అందునా నేను దేవకీ ఎనిమిదవ సంతానము కొరకు ఎదురు చూస్తున్నాను. నిన్న నారదుల వారు వచ్చి ఇలా గుండ్రముగా ఉన్న వాటిలో ఎనిమిదవది ఏది? అనగా నేనును తడబడినాను. దైవబలము అమోఘము. నారింజ పళ్లలో సరిఅయిన సంఖ్యను చెప్పలేక పోయినావు. దేవకీ గర్భమున నలుగురు జన్మించారు. వీరి సంఖ్యను నీవు ఎలా చెప్పగలవు. అనగా నాకు కొంత అవగతము అయినది. అందువలన ఈ నలుగురిని సంహరించాలని నిర్ణయించుకున్నాను. సంగతి సరిగా నిర్ణయించుకునలేక సలహా కొరకు మిమ్మలను పిలిచాను. మీరందరు కూడా సంఖ్యను నిర్ణయించలేక పోయినారు. అనగా నారదులవారు చెప్పినది సరి అయినది.

సంఖ్యను నిర్ణయించడానికి వేరు వేరు మార్గాలు ఉంటాయి. నేను ఈ నలుగురిని వధించాలని నా నిర్ణయమును ఏమంటారు. అనగా మంత్రి మండలివారు స్వయముగా దేవఋషి నారదులవారు చెప్పకనే చెప్పి ఈ నలుగురిని హతమార్చమని తమరికి తెలియచేసినారు. తమరు వెంటనే దేవకీ సంతానమయిన ఈ నలుగురిని వధించండి దానితో ఈ సంఖ్యా సమస్య కొంత తీరుతుంది. అంత కంసుడు సభను చాలించి కారాగారము వైపు భటులను వెంట బెట్టుకుని దేవకీ నలుగురు పిల్లలను లాక్కుని వధశాల వెళ్లి వారిని వధించి కొంత శాంత చిత్తుడు అయినాడు. దేవకీ వసుదేవుడు కొన్ని రోజులుగా సంతానంతో పొందిన సుఖమును ఆనందమును క్షణాలలో హరించబడినదిగా విలపించారు. రోజులు గడుస్తున్నవి ఋతువులు కాలాలు మారుతున్నవి. ఒకసారి అనగా దేవకి వాసుదేవుని కారాగారంలో బంధించిన తరువాత ఒకరోజు వసుదేవుని భార్య రోహిణి కంసుని చూడవచ్చి, తనను దేవకి వసుదేవులతో రెండు నెలలకు ఒకసారి రెండు మూడు రోజులు వారితో గడపడానికి అనుమతి కోరగా వారికి నారాక వలన కొంత మార్పు మరి మనసు మరలాడానికి అవకాశము ఉంటుందని విన్నవించగా కంసుడు అంగీకరించాడు. నలుగురు కుమారులను ఒకసారి పోగొట్టుకున్నందుకు రోహిణి వచ్చి వారిని ఓదార్చినది. మన చేతులలో ఏమియును లేదు అంతా దైవనిర్ణయము. విచారించిన లాభము లేదు మనసును దృఢ పరచుకొనగలరు అని ఓదార్చింది. ఈసారి ఒకటి రెండు రోజులు ఎక్కువగా వారితో గడిపినది, కంసుడు కూడా ఏమియును అనలేదు. దేవకీకి వసుదేవునికి ఇక గర్భము రాకుంటేనే బాగుంటుంది అనే ఆలోచన మాటి మాటికీ రాసాగినది. గర్భము వచ్చి పిల్లలను కని వారిని చావుకు సిద్ధము చేయడము కన్నా గర్భము రాకుంటేనే మంచిదని దేవుని వేడుకునసాగినారు. కానీ మనచేతులలో ఏమియును లేదు, దేవకీ మరి రెండుసార్లు గర్భవతి అయినది. పుట్టిన పిల్లలు ఇద్దరినీ కంసుడు ముందులాగే హతమార్చినాడు. రోహిణి మరలా దేవికి వసుదేవులను ఓదార్చింది. రోహిణి గోకులం నుండివచ్చి ప్రతిసారి రెండు రోజులు వీరితో గడిపి కొంత వారి మనసుకు ఉల్లసము కలిగే

విధముగా గోకులంలోని విశేషాలను తెలియపర్చేది. దేవకీ ఏడవసారి గర్భము ధరించినది రోహిణి ప్రతి నెలా, నెలా కారాగారంలో ఉన్న దేవకీ వసుదేవులను చూడ వచ్చేది. కంసునికి తెలిసినను ఏమి అనలేదు. ఇక్కడ గోకులములోను రోహిణి తాను కూడా గర్భవతిగా ఉన్నట్లు తోచేది ఆ లక్షణాలు అనుభవిస్తున్నటుల అనిపించేది వైద్యుని సంప్రదించగా పరీక్షించి అదేమి లేవని తేల్చినాడు. దేవకికి ప్రసూతి రోజులు దగ్గర పడుతున్నవి, కంసుడు కాపలాదారులను జాగ్రత్తగా ఉండమని ఆజ్ఞ జారీచేసినాడు. మంత్ర సానులు కూడా చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. ప్రసవ సమయానికి, దేవిమాత గర్భములో పెరుగుతున్న శిశువును “మాయ” రోహిణి గర్భము నకు మార్చినది. ప్రసూతి సమయాన గర్భము నిండి శిశువు కాక శిశు వును మోసే మాయ (గర్భసంచి) మాత్రము బయట పడినది. మంత్రసానులు గర్భము పెరగకుండా గర్భ లక్షణాలు కనిపించి, ఇప్పుడు మాయ మాత్రము బయటపడింది అని అనుకున్నారు. కాపలాదారులకు మంత్రసానులు విషయమును తెలిపినారు. ఈ వార్త కంసునికి చేరగా, కంసుడు కారాగారమునకు వచ్చి చూడగా మంత్రసానులు గర్భము పెరుగ లేదని గర్భస్రావము అయినదని, మాయను కంసునికి చూపించారు. కంసుడు ఏమి తోచక రాజభవనానికి వెళ్ళినాడు. రెండు రోజుల తరువాత రోహిణి పండంటి బిడ్డను కన్నది. రోహిణి తరుచుగా కారాగారంలో దేవకీ వసుదేవులను చూడ వెళ్లేదని అందరికి తెలుసును. అందువలన ఆమెను ఎవరును తప్పు పట్టలేదు. మరలా ఆరు నెలలు గడచినవి. దేవకీ దేవి మరలా గర్భవతి అయినది. విషయము తెలిసిన కంసుడు ఇది ఏడవదా,ఎనిమిదవదా అనే మీమాంసలో పడి పోయినాడు. ఏది ఏమయితే నేమి దేవఋషి నారదుల వారు చెప్పినటులసంఖ్యను చూడకుండా సంహరించడమే కర్తవ్యము. కారాగారంలో దేవకీ వసుదేవుడు చింతించ సాగినారు. ఇది తమ ఎనిమిదవ సంతానము. వీడు పుట్టిన కంసుని సంవహరించగలడు మరి ఈ బిడ్డడిని కాపాడుకోవడము ఎలా?అదే ఇద్దరి మనసులలో మెదలసాగినది. ఇద్దరును క్షణక్షణము చింతాక్రాంతులు

అవసాగినారు. భగవంతుడే ఏదో ఒక దారి చూపించగలడని అనుకుని సంతృప్తిని పొందినారు. అనుకున్న సమయము రానే వచ్చినది. దేవకీ తన ఎనిమిదవ సంతానమునకు జన్మ నిచ్చినది. దైవానుగ్రహము చేతను దాయాలు, మంత్రసానులు, కాపలాదారులు, కారాగార సిబ్బంది గాఢ నిద్రలోకి జారుకున్నారు. కృష్ణ జననము కాగానే, కృష్ణుడు నన్ను గోకులంలో నందుని ఇంట వదలి రమ్మని అన్నాడు. అంత వసుదేవుడు పొత్తిళ్ళలో ఉన్న తన ఎనిమిదవ కుమారుని ఒక వెదురు బుట్టలో పెట్టుకుని పైన ఒక గుడ్డ కప్పి బుట్టను తలపై పెట్టుకుని గోకులం వైపు బయలు దేరినాడు. రాత్రి వేళా వర్షము అయినాను లెక్క చేయక, యమునా నది ఒడ్డుకు చేరినాడు. యమునానది పరవళ్లు త్రొక్కుతూ ఆఒడ్డు, ఈఒడ్డు ఆనుకుని నిండుగా ప్రవహిస్తున్నది. జోరుగా వాన కూడా మొదలు అయినది. వసుదేవునికి యమునానది కూలంకషముగా తెలుసును కాబట్టి కొంచెము, కొంచము తక్కువ లోతు ఉన్న రేవులో దిగి యమునా నదికి విపరీతముగా వరద వచ్చినది. నేను మునిగి పోయే లాగా ఉన్నాను అయినను నడవడానికి ప్రయత్నము చేసినాడు. వసుదేవుడు యమునా నదిలోకి దిగగానే నీటి మట్టము పెరిగి అతనిని పూర్తిగా ముంచి వేసినది. భగవంతుడా ఇది ఏమి విపరీతము నేనును మరి పిల్లవాడు పూర్తిగా మునిగిపోయేట్లుగా ఉన్నాము. కృష్ణుని స్పర్శ తగులగానే యమునా నది పైకి జరిగి,వసుదేవుని నడుము వరకు నీటిమట్టము తగ్గినది. అంత వసుదేవుడు వడి వడిగా యమునా నదిని దాటినాడు. అంత వసుదేవుడు అలా గోకులమున నందుని ఇంట లోపలి గదికి చేరి తనివితీరా బాలుని చూచి యశోద పక్కన కృష్ణుని పడుకోబెట్టి యశోద ప్రక్కన ఉన్న ఆడ శిశువును తన వెదురు బుట్టలో పెట్టుకుని యమునా నది వైపు నడక సాగించాడు. అలా గోకులమును దాటి, తిరిగి యమునా నది ఒడ్డుకు చేరుకున్నాడు. అప్పుడు యమునా నది పైన కురిసిన వానకు మరలా నిండుగా ప్రవహిస్తున్నది. అంత వసుదేవుడు ఏమి పాలు పోక కొన్ని క్షణాలు అలాగే యమునానది వైపు నిశ్చేష్టుడు అయి నిలుచుండిపోయినాడు. అంతలో పెద్ద మెరుపు మెరిసినది.

కళ్ళు మీరు మిట్లు గొలిపినవి కళ్ళు చీకట్లు కమ్మినవి. ఏమి కనిపించడము లేదు. పిడుగు పడినట్లు అనిపించసాగినది. పెళపెళ మని భయంకర ధ్వని వినిపించింది. గంప లోని పాప ఇప్పుడు పిడుగు పడి ఇక్కడికి వంద గజాల దూరములో యమునా నది తక్కువ వెడల్పు ఉన్న చోట ఒక తాటి చెట్టువేళ్ళతో పెకిలించబడి యమునా నదికి అడ్డముగా పడినది నీవు ఆ తాటి దుంగ పై నడచి త్వరగా మధురానగరిని చేరుము. ఇది నా ఆజ్ఞ అని వినిపించినది అంత వసుదేవుడు ముందుకు నడచి వంద గజాల దూరములో యమునా నదికి అడ్డముగా పడి ఉన్న తాటి దుంగను గమనించి ఒళ్ళు దగ్గర పెట్టుకుని, తాటి దుంగపై నడచి నదికి ఆవల ఒడ్డుకు చేరుకున్నాడు. నీవు పోయే టప్పుడు శ్రీ కృష్ణుడు నీబుట్టలో నున్నాడు కనుక యమునా నదిపైకి ఆగి దారి ఇచ్చినది. అది అలాగే ఉంటె నీరు పొంగి పైన ఉన్న లోతట్టు ప్రాంతాలు పల్లెలు నీట మునిగి పోయేవి అందుకనీ నీవు యమునానదిని దాటగానే, యమునానది తిరిగి తన వేగమును పుంజుకుని, సరి చేసుకుని పల్లెలను నీటి ముంపు నుండి కాపాడినది. ఇక నీవు త్వరగా కారాగారమును చేరుము. ఇక నేను మాట్లాడను. అని గంపలోని పాప అనగానే వసుదేవుడు విస్మయమును చెందినవాడు. త్వరగా కారాగారమును చేరినాడు. కారాగారమున వేయికళ్ళతో ఎదురుచూస్తున్న దేవకీ వసుదేవుని చూసి సంతోషపడిపోయినది. కానీ గంపలోని పాపను చూసి దిగులుపడి పోయినది. వసుదేవుడు పాపను దేవకీ ప్రక్కకు చేర్చగానే పాప ఉన్నట్టు ఉండి ఒక్కసారిగా ఏడవడము మొదలు పెట్టినది. అంత దాదీలు, మంత్రసానులు కాపలా దారులు, కారాగార సిబ్బంది ఒక్క సారిగా మేలుకుని, పాప వైపు చూడసాగినారు. కాపలాదారులలో ఇద్దరు వెంటనే కంసుని రాజ మందిరానికి వెళ్ళినారు. కంస మహారాజును లేపి దేవకీ పురుడు పోసుకున్నది అని తెలుపగా, కంస మహారాజు బట్టలు సరి చేసుకుని, కరవాలమును అందుకుని, కారాగృహమునకు బయలుదేరినాడు. అక్కడ దేవకీ ఒడిలో ఉన్న, ఆడ బిడ్డను చూచి ఆశ్చర్య పోయినాడు. దేవకీ ఎనిమిదవ సంతానము మగ బిడ్డడు కానాలి ఆడపిల్ల ఎలా కలిగినది. ఏది

ఏమయినా పెళ్లి సమయమున ఆకాశవాణి ఎనిమిదవ సంతానము అని అన్నది కానీ ఆడ,మగా అని చెప్పలేదు కదా అనుకుని దేవకీ ఒడిలో ఉన్న పాపను లాక్కున్నాడు. ఆ ఆడపిల్లను వధ్య స్థానానికి తీసుకుని పోయి, మామూలుగా గాలిలోకి ఎగుర వేసి చంపేవాడు. అలాగే పిల్లను గాలిలోకి ఎగుర వేయగా, ఆ పిల్ల గాలిలోకి ఎగిరి నిన్ను చంపేవాడు, గోకులంలో పెరుగుతున్నాడు అని తెలిపి గాలిలో మాయము అయినది. ఒక సంగతి ఆడపిల్ల నాకు అందకుండా గాలిలోకి ఎగరడము, మరి నన్ను చంపేవాడు గోకులంలో పెరుగుచున్నాడని, అనడము వలన కంసుడు గోకులంలో ఎందరో పిల్లలు ఉన్నారు అన్ని వయసుల వారు ఉన్నారు. అందులో నా శత్రువును గుర్తు పట్టడము ఎలా? వాడు నన్ను చంపేవాడని తెలుసుకునడము ఎలా? ఇవన్నీ దహించి వేస్తున్న ప్రశ్నలు, సమస్యలు. ఆలోచించండి అని తన మంత్రి మండలిని అడిగినాడు. ఆలోచించండి తగిన సమాధానానికి రండి. అనగా మంత్రి మండలి కొంత కాలము తర్జనబర్జనలుచేసి కంస రాజేంద్ర ఆడపిల్ల చెప్పింది నిజము అని మనము భావించిన ఆ పిల్లవాడు ఈపాటికి కొంత వయసును కలిగి ఉండడానికి ఆస్కారము ఉన్నది. ఆ వయసు ఎంత అని గుర్తించడానికి మన దగ్గర ఏవిధమయిన ఆధారాలు లేవు. మూకుమ్మడిగా అందరు పిల్లలను వధించడము అని నిర్ణయించిన ప్రజలలో వ్యతిరేకభావము బయలు దేరుతుంది అలా అని ఎందరిని సంహరిస్తాము. ఆవ్యతిరేకత ఒక గొప్ప శక్తిగా మారే అవకాశము ఉన్నది. అందువలన మనము మన గూఢచారులను గోకులమునకు పంపి అక్కడి పిల్లలను నిశితముగా పరిశీలించవలెను. మిమ్మల్ని చంపే బాలుడు సామాన్యుడు అయి ఉండడు. వాని ముఖవర్చస్సు ముఖ కవళికలు తెలివితేటలు ఆట పాటలు, మిగితా పిల్లల కన్నా భిన్నముగా ఉండడానికి అవకాశము ఎక్కువగా ఉన్నది. మనము ముందుగా ఈ సమాచారమును సేకరించవలసి ఉంటుంది. ఈ సమాచారం ప్రకారమే ఆ పిల్లవానిని గుర్తించే అవకాశము ఉంటుంది. ఒకసారి ఆ పిల్ల వానిని గుర్తించిన వానిని చంపడము మనకు కష్టము కాదు. సమస్య అంతకన్నా కాదు. ఇది మా అందరి ఆలోచన మరి

అభిప్రాయము. అందువలన కంసరాజేంద్ర తమరు సమర్థవంతులయిన గూడాచారులను దేశమంతా ముఖ్యముగా గోకులమునకు పంపండి. విషయము నిర్ధారణ అయిన తరువాత, ఇక చంపే విధానమును మనము నిర్ణయించవచ్చును. అనగా కంసుడు ఇది భేష్ అయిన ఆలోచన, ఈ రోజే నేను దేశమంతా ముఖ్యముగా గోకులమునకు గూడాచారులను పంపే ఏర్పాటును చేస్తాను అని కంసుడు సభను చాలించి దేశమంతా ముఖ్యముగా గోకులమునకు గూడాచారులను పంపించడము జరిగినది. దేశములో ఇతర చోట్లకు వెళ్లిన గూఢచారులకు పెద్ద సమస్య కాలేదు అక్కడ పిల్లలు అందరును, సామాన్య పిల్లలలాగే ఉన్నారు. కానీ గోకులంలో ఉన్న పిల్లల వలననే గూఢా చారులకు సమస్య వచ్చి పడింది. ఒక సంవత్సరము నుండి పది సంవత్సరముల వయసు వారు ఏదో ఒక చమత్కారమును, తెలివిని చూపించి గూఢాచారులకు తలనొప్పిని కలుగ చేసినారు. దానివలన ఏబాలుడు కంసుని వధించడానికి, పెరుగు తున్నాడనేది తేల్చుకున లేకపోయినారు. అలా కంసుడు తగిన సమాచారము అందక చపలచిత్తుడు అయినాడు అలా రెండు వర్షములు గడచి పోయినవి.

అనుబంధము 2

యాదవులకు దిశా నిర్దేశనము

కృష్ణుడు మూడవ సంవత్సరములోకి అడుగు పెట్టినాడు. కృష్ణుడు మురళి వాయించడము మొదలు పెట్టినాడు. మెల్లిగా మిగిలిన పిల్లల్తో గోవులు కాసే వారితో గోవుల వెంట పోయేవాడు. అక్కడ మురళి వాయించగా గోవులు మరి గొల్ల పిల్లలు పరవశులు అయిపోయేవారు. మురళి గానమును వింటూ గోవులు, ఎక్కువ మెత మేసేవి. దాని వలన ఎక్కువ పాలు ఇవ్వ సాగినవి. ఒక కడవ నిండా ఇచ్చు గోవులు ఇప్పుడు రెండు కడవలు నిండా పాలు ఇవ్వసాగినవి. ఇది చూచి గోకులంలో గొల్ల భామలు ఆశ్చర్యపో సాగినారు. ఇంటోలోకి క్రొత్త కుండలు కొనవలసి వచ్చినది. ఇంట్లో పాలు పెరుగు వెన్న సమృద్ధిగా కనపడసాగింది. గొల్ల భామలు ఎక్కువ పాలు వెన్న మధురలో అమ్మ వలసి వచ్చినది. దానివలన కుటుంబములో ఎక్కువ డబ్బు కనపడసాగినది. ఆవులు ఎక్కువ పాలు ఇవ్వడమువలన ఇంట్లో ఉన్న కుండలు సరిపోక క్రొత్త కుండలు కొనవలసి వచ్చినది దాని వలన కొంత కుమ్మరి వారికి కూడా ఆదాయము పెరిగినది. గోవులు కృష్ణుని వేణు గానానికి పరవశము అయి ఎక్కువ మేత మేసి ఎక్కువ పాలను ఇవ్వ సాగినవి దానితో గొల్లభామలు ఎక్కువ పావులు పితక వల్సి వచ్చేది తరువాత పాలు కాయడము పెరుగు తోడుపెట్టడము పెరుగు చిలికి వెన్న తీయడము వారి పని రెట్టింపు అయినది. యాదవులు అందరును ఏ పని లేక రచ్చ బండ దగ్గర ఉబుసు పోనీ కబుర్లతో కాలక్షేపము చేసేవారు. కృష్ణుడు వారిని సమీపించి, మీ ఇళ్లలో పాలు బాగా వస్తున్నవి. దానితో గొల్ల భామలకు పనికూడా ఎక్కువ అయినది, వారు బాగా అలసి పోతున్నారు, మీరు ఎప్పుడయినా గమనించారా, మీరు ఇక్కడ ఏ పని లేక కబుర్లతో కాలక్షేపము చేస్తున్నారు. రేపటి నుండి, కాదు ఈ రోజునుండి గోవుల పాలను మీరు పితకండి. గోవులను, కొట్టములను శుభ్రపరచండి, వాటికి మేత వేయండి. నీరు త్రాగించండి గోవుల కొట్టములను శుభ్రపరచండి ఇలా సోమరులుగా

సమయము గడపడానికి మీకు సిగ్గుగా లేదు. ఏకాలంలో ఆ కాలములో కాస్తున్న పళ్ళు సహజముగా లభిస్తున్నవి. మామిడి, జామ, చింత, అరటి, ఇలా రక రకాల పళ్ళు కాలానుగుణముగా దొరుకుతున్నవి. వర్షాకాలము ముగియ గానే గుంటలలో ఉన్న దూస వడ్లు జమ చేసి, తెస్తారు. కానీ గొల్లభామలు అన్ని కాలంలో పాలు పితికి వెన్న తీసి నెత్తిన కుండలు పెట్టుకుని మధురా నగరిలో అమ్మి డబ్బు తెస్తారు. మీరు కించిత్తు పని లేకుండా సోమరుల లాగ రచ్చ బండ దగ్గర కబుర్లతో కాలక్షేపము చేస్తారు. నేను చెప్పిన విధముగా పనిచేసి మీ భార్యలకు సహకరించండి. సోమరులుగా కాలక్షేపము చేయడము మీకు తగదు. ఒక రోజు యశోద పెరుగు చిలికి వెన్న తీస్తుండగా కృష్ణుడు వచ్చి, వెన్న తీసుకుని తిని, వెన్న ఇంత కమ్మగా, తీయగా ఉంటుందని తెలియదు యశోద కృష్ణునికి మరి కొంచము వెన్నను పెట్టినది. కృష్ణుడు రోజు వెన్న తినేవాడు తోటి బాలురతో మీరు ఎప్పుడయినా వెన్న తిన్నారా? వారు మేము ఎప్పుడు కూడా వెన్న తినలేదని అన్నారు. అంత కృష్ణుడు నేను మీకు మన దగ్గరలో ఉన్న ఇంటికి తీసుకుని వెళ్లి వెన్నను తినిపిస్తాను. అంత గొల్ల పిల్లలు అందరు గోవులను వదలి దగ్గరలో ఉన్న గొల్లభామ ఇంటికి వెళ్లి ఉట్టి మీద ఉన్న కుండలో నుండి వెన్నను తీసి అందరికి పంచాడు. తరువాత ఎవరికీ తెలియకుండా గోవులు మేత మేయు చోటికి వచ్చినారు. గోపాలకులు అందరును కృష్ణుని మెచ్చుకున్నారు. మాఇళ్లలో కూడా వెన్నను తయారు చేస్తారు కానీ ఒకేసారి కూడా తినడానికి ఇవ్వరు. వెన్న ఇంత రుచిగా ఉంటుందని ఈరోజే తెలిసినది. ఆవులు ఎక్కువ పాలు ఇవ్వడమువలన ఇంట్లో ఉన్న కుండలు సరిపోక క్రొత్త కుండలు కొనవలసి వచ్చినది దాని వలన కొంత కుమ్మరి వారికి కూడా ఆదాయము పెరిగినది. వెన్న మాయమై పోతున్నది మరి వెన్న దుత్తలు కూడా పగిలిపోతున్నవి. గొల్ల భామలు అందరును ఒకరోజు మధురలో వెన్న పాలు పెరుగు అమ్ముకుని తిరిగి వస్తు విషయమును, చర్చించుకునసాగినారు. కృష్ణుని మాట వలన మన మొగవారు అందరును ఆవుల పని చూడడము మొదలు పెట్టినారు, మేము అడిగితె కృష్ణుడు మీకు

సహాయము చేయమని అన్నాడు అని చెప్పినారు. దానివలన మన పని ఎంత సులభము అయినది. దానివలన కృష్ణుడు చెప్పినటుల వారికి భర్తలపై ఎంతో ప్రేమ ఎక్కువ అయింది. ఇక ఈ వెన్న దొంగతనమును గూర్చి మనము ఏదోకటి చేసి దొంగను పట్టుకునవలెను. వారు మనము అందరము, చాటుగా ఉండి గమనించి దొంగను పట్టుకున వలెనని అనుకుని, మరుసటి రోజు చాటున ఉండి, ఇది కృష్ణుని వెంట అందరు గొల్లపిల్లలు చేస్తున్న వెన్న దొంగతనము అని వారిని పట్టుకొనిరి. మీరు వెన్న తింటే తిన్నారు కానీ కుండలను ఎందుకు పగల కొడుతున్నారు. అనగా పగిలిన చప్పుడు ఎంతో ఆనందమును ఇస్తుంది అన్నారు. ఇలా కాదని అందరును గొల్లపిల్లలు మరి కృష్ణుని పట్టుకుని యశోదాదేవి దగ్గరకు తీసుకుని పోయినారు. ఇలా రోజు రోజు గొల్లభామల ఫిర్యాదును విని విని విసిగిపోయిన యశోద చిన్ని కృష్ణుని ఒక త్రాడుతో దగ్గర ఉన్న రోటికి కట్టి వేసినది. చిన్నికృష్ణుడు కర్ర రోలును ఈడ్చుకుంటూ, ఈడ్చుకుంటూ యమునానది ఒడ్డున ఉన్న రెండు తాటిచెట్ల మధ్యన అడ్డు పెట్టి గట్టిగా లాగినాడు. అంత ఆ రెండు తాటి చెట్లు యమునా నదికి అడ్డముగా, ఇదివరకు పడి ఉన్న తాటి దుంగ ప్రక్కన పడినవి. రెండు తాటి దుంగలను పెళ పెళ మంటూ పెద్ద చప్పుడు చేస్తూ యమునకు అడ్డముగా పడిపోయినవి. ఆపెద్ద చప్పుడు విని గోలోకములోని జనము అంతా, యమునా ఒడ్డుకు పరిగెత్తుక వచ్చినారు. మొత్తానికి మూడు తాటి దుంగలు యమునా నదికి అడ్డముగా పడి ఉండడము, చూసినారు చిన్ని కృష్ణుడు మాత్రము ఏమి తెలియని వానిలా ఆ రోలుతో ఆడుకుంటున్నాడు. యశోదమాత వెంటనే కృష్ణుని ఎత్తుకుని ఒదార్చసాగినది. కృష్ణునికి మాత్రమే కనిపిస్తున్న నల,కూబరులను చూచి ఇక మీకు శాపవిముక్తి అయినది. ముందు ఎన్ని ఆగడాలు చేసినను, ఇపుడు చెట్ల రూపములో మీరు యమునా నదికి అడ్డముగా పడి ఒక వంతెనలాగా ఏర్పడినారు గోలోకవాసులకు ఏంతో మేలు చేసినారు. దీనితో మీకు శాపవిమోచనమే కాకుండా మీకు మేలు కూడా జరుగుతుంది. అంత నలకూబరుడు ,మణిగ్రీవుడు అను యక్షులు

చిన్నికృష్ణునికి నమస్కరించి తమ లోకమునకు, వెళ్ళినారు. అంత అందరును కలిసి గ్రామములోనికి రాగ,కృష్ణుడు మీరు చూచినారు కదా ఇప్పుడు యమునా నదికి అడ్డముగా మూడు తాటి దుంగలు పడినవి. వాటిని కలుపుతు మీరు అడ్డముగా కర్రలను ఒకదాని ప్రక్కన మరొకటి పేర్చి నార తాళ్లతో కట్టండి. అప్పుడు అది ఒక వంతెనలాగా తయారు అవుతుంది. గొల్ల భామలు మరి ఎవరైనను వర్షాకాలములో యమునా నదిని దాటడానికి ఇక ఇబ్బంది పడే అవసరము లేదు. సునాయాసముగా కాలికి నీరు అంటకుండా యమునా నదిని దాట వచ్చును. యాదవులందరును చిన్నికృష్ణుడు చెప్పిన విధముగా మూడు తాటి దుంగలను కలుపుతూ అడ్డముగా కర్రలను కట్టడమే కాకుండా, రెండు వైపులా రిక్కల కర్రలను పెట్టి వాటిపై అన్నిటి కలుపుతూ, యమునా నది వంతెనకు చేతివాటమునకు కర్రలను కట్టినారు. రెండు వైపులా కర్రలతోను వంతెన బోను వంతెన లాగ తయారు అయింది. కృష్ణుడు అది చూసి నేను చెప్పిన దానికన్నా మీరు ఒక అడుగు ముందుకు వేసి వంతెనను అందంగానే కాకుండా, ప్రక్కలకు కర్రలు కట్టి, నడచు వారికి మరింత రక్షణ కలిగే విధముగా తయారు చేసినారు.

అందరును చిన్నికృష్ణుని మెచ్చుకున్నారు. ఇంతలో అందంగా వసంత ఋతువు వచ్చినది. చిగురించి క్రొత్త పూలను ఇవ్వసాగినవి. ప్రకృతి అందాలతో పూల, మకరందాల సువాసనలతో పులకరించి పోయినది. క్రొత్త పూలతో వాటి సువాసనలతో వాతావరణము, క్రొత్తగా కనిపించ సాగింది. దానితోబాటు తుమ్మెదల ఝున్కారము చెవులకు ఇంపుగా వినిపించ సాగినది. తేనెటీగలు గుంపులు గుంపులుగా పూలలోని మకరందాన్ని సేకరించ సాగినవి. చెట్లకొమ్మలపై తేనే తీగల తుట్టెలు కోకొల్లలుగా కనిపించే సాగినవి. అందరు వసంత కాలము అందాలను తిలకిస్తూ, చెట్ల కొమ్మలనుండి తేనేటీగల తుట్టెలను చెట్ల కొమ్మలనుండి దించి, తేనెను పిండుకుని త్రాగ సాగినారు. కొందరు ఇంటి నుండి మట్టి దుత్తలను తెచ్చి, అందులో తేనెను పోసి ఇంటికి తీసుకుని పోయి నిల్వ ఉంచుకునసాగినారు. ఒకసారి చిన్ని కృష్ణుడు పిల్లలతో మీరు తేనే తీసిన తరువాత మిగిలిన మైనమును ఏమి

చేస్తారు అని అడుగగా వారు పారవేస్తాము అన్నారు. అంత కృష్ణుడు దానిని అలా పారవేయకుండా మనము దానిని ఉపయోగించుకునాలి. అనగా గొల్ల పిల్లలే కాకుండా యాదవులందరును అది ఎలా ఉపయోగపడుతుంది. మాకు ఇంత వరకు తెలియదు. అంత కృష్ణుడు ఒక చిన్న మైనపు ముక్కను తీసుకుని దానిని వెడల్పు రొట్టెలాగా చేసి దానిపై నీరు పోయగా, నీరు క్రిందకు దిగ లేదు మరి దానికి నీరు కూడా అంటలేదు. ఒక మట్టి దుత్త లో కొంచము మైనమును వేసి మంటపై ఉంచాడు. దుత్తలో మైనము కరిగి నీరులాగాపలచగా అయినది. దుత్తను మంట పైనుండి దించిన తరువాత దుత్త లోని మైనము చల్లారి మరల ముద్ద లాగ అయినది. అంత కృష్ణుడు మీరు ఇంత వరకు మీరు పారేసిన మైనమును సేకరించి తీసుకుని రండి. అనగా అందరు అడవి అంత తిరిగి ఎవరికీ దొరికినంత మైనమును వారు తెచ్చి, కృష్ణుని ముందు ఉంచినారు. విషయము తెలియక గొల్లపిల్లలే కాకుండా యాదవులు కూడ మైనమును వెతికి తీసుకుని వచ్చి ఒకచోట గుట్టగా వేసే పనిలో మునిగిపోయినారు. కృష్ణుడు పిల్లన గ్రోవి ఊదుతూ గోవుల మనసును రంజింప చేయసాగినాడు. అవి మరింత మేతను మేయసాగినవి. అప్పటికే మధురానగరిలో పాలు,పెరుగు,వెన్న అమ్ముకుని వచ్చి స్నానాదులుచేసిన గొల్లభామలు చిన్ని కృష్ణుని వేణుగానము విని పరవశించి పోయి ఇళ్లలోనుండి బయటకు వచ్చి గోవులు మేస్తున్న చోట కృష్ణుని వేణుగానమును విని అక్కడకు చేరి వేణుగానమునకు పరవశించిపోయి కృష్ణుని చుట్టూ నాట్యము చేయసాగినారు. ఈలోగా యాదవులు వచ్చి మైనము మొత్తమును ఒకచోటికి చేర్చినామని చెప్పగా, కృష్ణుడు ఒక పెద్ద మట్టి బానను తెప్పించి దానిలో మైనమును వేయమనగా అందరు అలాగే చేసినారు. అంత కృష్ణుడు మూడు రాళ్లను పెట్టి పొయ్యిని చేసి దానిపై బానను ఉంచిపిచ్చినాడు. పొయ్యిలో కఱ్ఱలతో మంట పెట్టగా కొంత సమయానికి మైనము కరిగి నీళ్లలాగా పలుచగా అయింది. అంత వారిని ఇళ్లలోకి వెళ్లి తమదగ్గర ఉన్న క్రొత్త గుడ్డ పంచలను తెమ్మనగా వారు అలాగే చేసినారు. అంత కృష్ణుడు పంచెలను మైనములో ముంచి, కఱ్ఱ సహాయముతో తీసి ఎక్కువ ఉన్న మైనము బానలోకి జారిన తరువాత రెండు కొక్కెము కఱ్ఱ సహాయముతో నేలపై గడ్డి పైన

పరిపించినాడు. ఇలా కొంత సమయానికి గుడ్డకు అంటుకుని ఉన్న మైనము గట్టిపడి గుడ్డ అట్టు లాగా అయినది. దానిని మడత పెట్టించాడు. తరువాత వారు తెచ్చిన పంచలు అన్నిటిని మైనములో ముంచి ఆరవేయించాడు. అలా ఒక యాభయి వరకు మైనములో ముంచిన పంచలు తయారు అయినవి. అప్పుడు కృష్ణుడు నేను ఇలా ఎందుకు తయారు చేయించాను మీకు తెలిసినదా?అనగా యాదవులు, గొల్లభామలు మరి గొల్లపిల్లలు తమకు తెలియదు అని అనగా, కృష్ణుడు యమునా నదినుండి ఒక కుండలో నీరు తెప్పించి పంచపై పోయగా పంచ క్రిందకు నీరు కారలేదు. నీరు పంచ పైననే నిలిచింది. అంత కృష్ణుడు ఇక నామాట వినండి. గొల్లభామలు వర్షాకాలంలో కూడా తమ పాలు , పాల ఉత్పత్తులను మధురా నగరిలో అమ్మడానికి వెడతారు. వారు వర్షములో తడుస్తారు, దానివలన వారి ఆరోగ్యము చెడుతుంది. జలుబు, రొంప జ్వరము వస్తుంది. ఒక్కొసారి కాళ్ళు చేతులు వంకర పోతవి వారి ఆరోగ్యము బాగుపడే వరకు పాల ఉత్పత్తులు, చెడిపోతవి. కనుక వారు వర్షాకాలంలో తమపై ఈ మైనపు పంచలను కప్పుకున్న వారు వర్షానికి తడవరు. వారి ఆరోగ్యము బాగుంటుంది. ఏవిధమైన బేధము లేకుండ వర్షాకాలంలో కూడా సుఖముగా మధురానగరికి వెళ్ళి రావచ్చును. ఇదే ఈమైనపు పంచలవలన ఉపయోగము. అనగా అక్కడ ఉన్న యాదవులు, గొల్లపిల్లలు, గొల్లభామలు అందరు చప్పట్లు కొట్టినారు. కృష్ణునికి జయ,జయ ద్వానాలు పలికినాను. ఇలా తయారు చేసిన మైనపు పంచలను కృష్ణుడు ఇంటికి ఒకటి చొప్పున ఇచ్చినాడు. మీరు వీటిని కప్పుకుని ఎంత వర్షములోను మధురానగరికి వెళ్లి మీ పాలు పెరుగు, వెన్నను అమ్ముకుని రావచ్చును. మరీ ఎక్కువ వర్షము వచ్చిన కొంత సమయము ఒక చెట్టు క్రింద నిలబడవలెను వర్షము కొంచము తగ్గు ముఖము పట్టగానే మీరు బయలుదేరవచ్చును. అనగా అందరును మరొక మారు కృష్ణునికి జయ,జయద్వానాలు పలికినారు. మరి గొల్ల భామలు కృష్ణుని చుట్టూ తిరిగి నాట్యము చేసినారు. అందరు నందుని ఇంటికి వచ్చి కృష్ణుడు తమకు చేసిన సహాయమును వివరించి, తమకష్టాలు ఇక తీరుతావని చిన్ని కృష్ణుని పొగడినారు. ఇంత జరిగినా కృష్ణుడు రోజు ఒకరి ఇంట్లో

వెన్నను దొంగిలించడము మాత్రము మానలేదు.

అనుబంధము 3

రాక్షస సంహారము

రోజులు గడుస్తున్న కొలది మధురలో కంసునికి చింత ఎక్కువ కాసాగినది. తన రోజులు దగ్గర పడుతున్నవనే ఆలోచనలు రాసాగినవి. తన ఆలోచనలకు తానే బెదరి పోసాగినాడు. వెంటనే తేరుకుని తన శిష్యుడు అయిన దూమ్రకేతును పిలిచి తన ఆవేదనను తెలుపగా వాడు మీరు చింత చేయవలదు. నేను గోకులమునకు వెళ్లి బాలుని ఉనికిని తెలుసుకుని వానిని సంహరించి వస్తానని చింత చేయవలదని తనకు ఆజ్ఞ యిమ్మని అన్నాడు. అంత కంసుడు సరే వెళ్లి రమ్మని అనగా, ధూమ్రకేతు గోకులమునకు వెళ్లి అక్కడి బాలుర నందరిని గమనించసాగినాడు. గోకులంలో యాదవులందరు సోమరిపోతులని ఏపని చేయరని గొల్లభామలె పెరుగు చిలికి వెన్న తీసి మధురలో అమ్ముకుని వస్తారని యాదవులు రచ్చ బండ దగ్గర కూర్చుని ఉబుసుపోక కబుర్లు చెబుతూ కాలము గడుపుతారని గమనించి తెలుసుకున్నాడు. రచ్చబండ దగ్గర వారు హుక్కా పీలుస్తూ కాలము గడుపుతారని కూడా గమనించాడు. తరువాత ధూమ్రకేతు ఒకరోజు రచ్చ బండ దగ్గరగా చేరి తాను విదేశీయుడనని, దేశాలు తిరుగుతూ ఇక్కడికి వచ్చినానని, ఇక్కడ చాలా బాగుందని, తానూ ఇక్కడ ధర్మశాలలో కొంత కాలము గడుపుతానని, తనకు హుక్కా అన్న చాలా ఇష్టమనగా యాదవులు నీవుకూడా మాతో బాటు హుక్కా పీల్చవచ్చని అన్నారు. సాయంకాలము గొల్ల పిల్లలు గోవులను ఇంటికి తోలుకుని రాగ యాదవులు వాటిని కొట్టములో కట్టి వేసి మరలా రచ్చబండ దగ్గరకు చేరుతారు. ధూమ్రకేతు గొల్లపిల్లలు గోవులను కాసే సమయములో ఒక కృష్ణుడు మాత్రమే, పిల్లనగ్రోవి ఊదుతాడని, దానితో గోవులు ఎక్కువగా మేత మేస్తవని గమనించాడు. ఈ పిల్లవాడే కంసుని సంహరించడానికి పుట్టినవాడని గమనించాడు. అదే

కాకుండా కృష్ణుడు తన సహజ కాంతితో మిగిలిన పిల్లలకు భిన్నముగా ఉండడము కూడా గమనించాడు. ఒకరోజు గొల్ల పిల్లలు గోవులను ఇంటికి తీసుకుని రాగా యాదవులు వాటిని కొట్టములో కట్టి తిరిగి రచ్చ బండ దగ్గరకు చేరినారు. గొల్ల బాలురు అందరు ఆరోజు రచ్చ బండ దగ్గర ఆడుకున సాగిననారు. రోజు లాగ ధూమ్రకేతు కూడా వారిలో చేరి హుక్కా పీల్చ సాగినాడు. హుక్కా ను నోటిలో పెట్టుకుని కృష్ణుని వైపు త్రిప్పి గట్టిగా హుక్కాను పీల్చినాడు. ఆవేగానికి కృష్ణుడు హుక్కాలో ప్రవేశించి, ధూమ్రకేతు నోటి ద్వారా ధూమ్రకేతు వాయునాళము గుండా వాని శ్వాస కోశములోని ఊపిరితిత్తులలోనికి చేరినాడు. ఇది గమనించిన చిన్ని కృష్ణుడు తన రెండు చేతులతో ధూమ్రకేతు ఊపిరితిత్తిలను చిన్నాభిన్నము చేయ సాగినాడు. వాని ఊపిరితిత్తులను గబగబా నాశనము చేయసాగినాడు. అంత ధూమ్రకేతు ఊపిరితిత్తులు నలిగిపోగా, గాలి ఆడక ఒకసారి గట్టిగా దగ్గగా చిన్నికృష్ణుడు వాని నోటి నుండి బయట పడినాడు. ధూమ్రకేతు ప్రాణాలు కోల్పోయి తన నిజ రాక్షసరూపములో వేల్లికల పడిపోయినాడు. యాదవులందరు ఒక్కసారి ఆశ్చర్య పడిపోయినారు, భయభ్రాంతులకు లోను అయినారు. కొందరు పరుగెత్తి నందునకు, యశోదకు ఈవిషయము తెలిపినారు. వారు పరుగు పరుగున వచ్చి కృష్ణుని అక్కున చేర్చుకుని కృష్ణునికి స్వాన్తనమును చేకూర్చినారు. అంత నంద మహారాజు రాక్షసుని అంత్యక్రియలకు ఏర్పాటు చేయమని యాదవులకు ఆజ్ఞ ఇచ్చినాడు. విషయము తెలిసిన కంస మహారాజు మరింత చింతాక్రాంతుడు అయినాడు ధూమ్రకేతు మరణము తెలిసినది కానీ వివరాలు తెలియకపోవడము వలన మరింత చింతించడము మొదలు పెట్టినాడు.

రోజులు గడుస్తున్నవి గొల్లభామలు మూడు కాలాల్లో ఏవిధమైన ఆటంకము లేకుండా తాటిదుంగల వంతెన పైనుండి కాలికి నీరు అంటకుండా యమునా నదిని దాటి మధురానగరికి పోయి తమ పాల ఉత్పత్తులను అమ్ముకుని రావడము వలన గొల్లపల్లెలో అందరి దగ్గర కొంత ధనము

కూడడము మొదలు అయింది. కొందరు బంగారు ఆభరణాలు మరికొందరు నూతన బట్టలు మరి సంసారానికి కావలసిన వస్తువులు కొనుక్కున సాగినారు. ప్రతిసారి జరుగు సంతలో తమకు కావలసిన వస్తువులు కొనుక్కుని సుఖజీవనమును సాగించ సాగినారు. పున్నమి వెన్నెల రాత్రులలో బృందావనంలో అందరు వెన్నెలలో నాట్యము చేయసాగినారు. కృష్ణుని వేణునాదమునకు పరవశించి తాము మైమరచి నృత్యము చేసేవారు. రోజు మధ్యాహ్నము వేళలో గోవులను మేతకు విడిచి యమునా నదిలో కేరింతలు కొడుతూ స్నానాలు చేసేవారు. ఇక్కడ మధురలో కంసుని ఆతురత రోజు రోజుకు పెరగసాగినది. తనపై తనకే కోపము రాసాగినది. ఇంతటి శక్తి యుక్తులు, బలగాలు ఇందరు వన్నె కెక్కిన సేవకులు ఉండి కూడా, కృష్ణుని ఉనికిని కనుక్కున లేక, చింతాక్రాంతుడు అవసాగినాడు. ఒకరోజు తన మంత్రులను సమావేశపరచి విషయమును తెలుపగా మకరుడు అను వాడు తానూ గొల్లపల్లెకు పోయి ఆ బాలుని హతమారుస్తానని అనగా కంసుడు వానికి ఆజ్ఞ ఇచ్చి వానివెంట కొందరు గూఢాచారులను కూడా పంపినాడు. మకరుడు బృందావనానికి వచ్చి గొల్లపిల్లల రోజువారీ దినచర్యను గమనించ సాగినాడు. గొల్లపిల్లలు ప్రొద్దున్న లేచి స్నానాదులు ముగించుకుని చద్ది అన్నమును తిని మరికొంత అన్నమును మధ్యాహ్నము కొరకు మూట కట్టుకుని గోవులను తోలుకుని, గోవులను మేపడానికి యమునా నది ఒడ్డుకు వెడతారు. మధ్యలో ఒకరి ఇంట్లో చొరబడి, వెన్నను దొంగిలించుకుని తిని దుత్తలను పగల కొడతారు. మరి కొంత సమయానికి మధ్యాహ్నము వేళ గోవులను యమున ఒడ్డున వదలి యమునా నదిలో కేరింతలు కొడుతూ స్నానాలు చేస్తారు. బయటకు వచ్చి ఎండలో ఒళ్ళు ఆరబెట్టుకుని తరువాత బట్టలు కట్టుకుని, వెంట తెచ్చుకున్న చద్ది అన్నమును తింటారు. సాయంకాలము కాగానే గోవులను ఇంటికి తోలుకుని రాగా యాదవులు వాటిని కొట్టాలలో కట్టి వేస్తారు. తర్వాత వాటి పాలు పితుకుతారు. ఇది వారి దినచర్య ఇందులో ఏమి మార్పు లేదు. ఇక గొల్లభామలు, గొల్ల కన్నెలు పాలు పెరుగు, వెన్న మట్టి కడవలలో ఉంచుకుని నెత్తిన పెట్టుకుని

మధురలో అమ్ముకుని వస్తారు. యాదవులు వారానికి ఒకసారి వారి వారి కుటుంబానికి కావలసిన పళ్ళు, కందమూలాలు గడ్డలు సేకరించుకుని ఇంటికి తెస్తారు. వర్షాకాలము చివరలో మడుగులలో ఉన్న వరి మొక్కల కంకులను నారతో కట్టి దూస వడ్లను సేకరిస్తారు. సంవత్సరానికి కావాల్సిన అంత ధాన్యమును కూడాబెడతారు. యాదవులు గోవులను సాయంకాలము కొట్టములో కట్టడము మరి ఉదయాన మేతకు విప్పడము ఉదయము సాయంకాలము పాలు పితకడము చేస్తారు. ఇది గోకులంలో దినచర్య దీనిని ఒక వారము రోజులు గమనించిన మకరుడు, ఒక కృష్ణుడు తప్ప వేరేవరును మురళి వాయించరు గొల్లపిల్లలే కాకుండా యాదవులు కూడా అన్నివయసుల వారు కూడా కృష్ణుని మాట వింటారు కృష్ణుడు అందరి కన్నా విలక్షణమయిన రంగును కలిగి ఉండడము, ఇవన్నీ మకరుని ఆలోచనకు బలమును చేకూర్చినవి. అది గమనించిన మకరుడు కృష్ణుడే కంసుని పాలిట మృత్యువు అని నిర్ధారణకు వచ్చినాడు. గొల్లపిల్లలు రాక ముందు యమునా నదిలో గొల్ల పిల్లలు స్నానాలు చేసే మడుగులో దాగుకుని ఉన్నాడు. మామూలుగా గొల్లపిల్లలు అందరు మధ్యాహ్న సమయానికి రోజు లాగ నీటిలో దిగి స్నానాలు చేయసాగినారు. మకరుడు అప్పుడప్పుడు నీటి పైకి లేచి కృష్ణుని ఉనికిని గమనిస్తూ, కృష్ణుడు ఉన్నచోటును గమనించి నీటి అడుగునుండి కృష్ణుని దగ్గరకు చేరి కృష్ణుని మ్రింగి వేసినాడు. అందరు నీటిలో కేరింతలు కొడుతూ నీటిలో ఆటలాడుతూ ఉండడము వలన మకరుని ఎవరును గమనించలేదు. మకరుడు కృష్ణుని మ్రింగి నీటి అడుగునకు చేరుకున్నాడు. చిన్నికృష్ణుడు మకరుని కడుపులోనికి వెళ్ళిపోయినాడు. అంత చిన్నికృష్ణుడు మకరుని కడుపు భాగాలను కడుపు గోడలను, గట్టిగా తన్నడము మొదలు పెట్టినాడు. చేతులతో కడుపు గోడలను గట్టిగా గృద్దసాడిగినాడు. దానితో మకరుని కడుపు గోడలు చినిగి పోయినవి. కడుపు గోడలనుండి రక్తము స్రవిస్తూ కడుపులో నింద సాగినది. మకరుడు ఆ రక్త స్రావానికి తాళలేక ఒక్కసారిగా నీటి పైకి వచ్చి గట్టిగా దగ్గినాడు. ఆదగ్గు బలానికి కృష్ణుడు మకరుని నోటినుండి బయటకు వచ్చి యమునా

నది ఒడ్డున పడిపోయినాడు. అంత మకరాసురుడు విపరీతమైన రక్త స్రావముతో ప్రాణాలు కోల్పోయినాడు. పెద్ద దేహముతో యమునా నది ఒడ్డున నీటిపై తెలియాడ సాగినాడు. ఇది గమనించిన కొందరు గోపాలకులు కృష్ణుని లేపి యమునా నది నీటితో వాని శరీరమునకు అంటుకున్న రక్తమును కడిగినారు. మరికొందరు యాదవులు ఊరి వైపు పరుగులు తీసినారు. విషయము తెలిసిన నంద మహారాజు, యశోద పరుగు పరుగున యమునా ఒడ్డుకు చేరుకున్నారు. యశోద తన పైటతో కృష్ణుని ఒళ్ళు అంత తుడిచి అక్కున చేర్చుకున్నది. మకరుని వెంట ఉన్న కంసుని గూఢా చారులు విలక్షణమైన నీలము రంగు దేహచ్ఛాయ కలిగిన బాలుడే కృష్ణుడు అని తెలుసుకుని, విషయము కంస మహారాజుకు విన్నవించ మధురకు బయలుదేరినారు. ఇక గోపాలకులు యాదవులు గోవులను తోలుకుని ఇళ్ళకు బయలుదేరినారు. మధురానగరికి చేరుకున్న కంసుని గూఢాచారులు రాజును కలిసి ఇలా విన్నవించారు. కంసరాజేంద్ర మకరుని చంపిన కృష్ణుడు గోకులములోనే ఉన్నాడు. నీలమేఘచ్ఛాయతో ఉన్న కృష్ణుని గొల్లపిల్లల నడుమ గుర్తించడము కష్టము కాదు. మకరుని ప్రతి కదలికను మేము గమనిస్తూనే ఉన్నాము. మకరుడు ఏంతో చాకచక్యముగా గొల్లపిల్లతో కలసిపోయినాడు. బృందావనంలో యాదవుల, గొల్లపిల్లల, గొల్లభామల దినచర్యను వారము రోజుల పాటు గమనించాడు. చివరకు యమునా నదిలో నీటి అడుగున చేరి కృష్ణుని మ్రింగి వేసినాడు. కృష్ణుడు మకరుని కడుపులో చేరి కడుపు గోడలను చించి వేసినాడు. అంత కడుపులో రక్త ప్రవాహము కాగా మకరుడు ఆ రక్తస్రావానికి బాధకు తాళ లేక దగ్గగా కృష్ణుడు మకరుని నోటినుండి బయటపడ్డాడు. ఇది మేము చూచినాము. తరువాత మకరుడు చచ్చి ఒడ్డున పడ్డాడు. మేము ఇదంతా ప్రత్యక్షంగా చూచినాము. బృందావనములో కృష్ణుడు మాత్రమే విలక్షణమైన రంగులో ఉంటాడు. అతనిని గోకులంలో గుర్తించడము కష్టము కాదు చాలా సులభము. అంత కంసుడు ఇన్ని రోజులకు మీరు నాకు సరి అయిన

సమాచారము అందించారు. అంత మహారాజా ఇంతకు ముందు మన వారిని కృష్ణుడే చంపి ఉంటాడు. ఇన్ని రోజులు కృష్ణుని గుర్తించడము వీలు కాలేదు. ఇప్పుడు, ఇక నాభయమంతా తీరిపోయింది. కృష్ణుని గుర్తు బట్టడము సులభము అయిపోయినది. కనుక వానిని చంపే మార్గము కూడా సులభము అయినది. అలా అనుకుని కొంత స్వాన్ తనమును చెందినాడు. ఎంతో సంతృప్తికి లోను అయినాడు.

ఇంత జరిగినను కంస మహారాజు చింత తీరలేదు. సమస్య, సమస్య గానే ఉండి పోయినది. ఇలా ఆలోచిస్తుండగా, ఒక భటుడు వచ్చి అంటుడు ఒక వ్యక్తి రాజా వారి దర్శనమును కోరుతున్నాడని విన్నవించాడు. వానిని ప్రవేశపెట్టమని ఆజ్ఞ ఇవ్వగా, అంటాడు రాజా వారి ముందుకు వచ్చి ప్రణామములు ఆచరించాడు. అంత కంసుడు విషయము ఏమిటని చూడగా! అతడు మహారాజా నేను ఒక ఘోర విపత్తులో చిక్కుకున్నాను. నాభార్య నాకూతురు ఏదో తెలియని వ్యాధితో బాధపడుతున్నారు నేను వైద్యుని సంప్రదించగా వైద్యుడు అడిగిన శుల్కము ఇవ్వడానికి నాకు శక్తి లేక తమను ఆశ్రయించినాను. అంత కంసుడు నీవు కూర్చుండుము అని ఆసనమును చూపినాడు. ఒక సేవకుని పిల్చి రాజ వైద్యుని త్వరగా రమ్మనమని పంపినాడు. అతని వైపు తిరిగి ఇక రాజ వైద్యుల వారు వస్తారు, నీ భార్యకు నీ కూతురికి చికిత్స చేస్తారు. కొంత ఓపిక పెట్టుము. అంత రాజ వైద్యుల వారు పరుగు, పరుగున వచ్చినారు. అంత కంస మహారాజు వైద్యుల వారిని చూచి మీరు ఈతని ఇంటికి వెళ్లి వాని భార్య, కూతురిని పరీక్షించి చికిత్స చేయండి. నా రథమును తీసుకుని వెళ్ళండి. అనగా వైద్యుల వారు మహారాజా నేను వీరి ఇంటికి వెళ్లి పరీక్షించి రోగ నిర్ధారణ చేసి మరలా నావైద్య శాలకు వెళ్లి మందులను తీసుకుని చికిత్స చేయడము వలన కొంత సమయ జాప్యము జరుగును. తమరి ఆజ్ఞ అయిన నేను రథమును అతని ఇంటికి పంపి రోగులను తీసుకుని రమ్మని చెబుతాను వారు నా వైద్యశాలకు రాగానే పరీక్షించి వెంటనే చికిత్స మొదలుపెడతాను. వైద్యశాలలో ఉన్న సమయ

సమయానికి మందులు మార్చి ఇవ్వవచ్చును. వారికి త్వరగా స్వస్థత చేకూరే విధముగా ప్రయత్నము చేయవచ్చును. అదియును కాక నాశిష్యులు కూడా ఈ వ్యాధిని గూర్చి తెలుసుకుని చికిత్స విధానమును నేర్చుకునే అవకాశము కలుగుతుంది. అంత కంస మహారాజా వారు అలాగే చేయమని ఆజ్ఞ ఇచ్చినారు. చికిత్సకు కావలసిన శుల్కము రాజా వారి కోశాగారము నుండి లభిస్తుంది. తమరు చింతించవలదు. ఇంత జరిగినను నీవు నాకు జ్ఞాపకము రాలేదు. నేను నిర్ణయము చేస్తున్నాను అనే అనుకున్నాను కానీ అది నీకోరికని నాకు మతికి రాలేదు. మేము సమస్యలో మునిగినప్పుడు మనసు కకావికలము అవుతుంది. నిర్ణయము సహజముగా జరుగుతుంది. ఇక నీవు నీ భార్యకూతురు గూర్చి చింతించవలదు. ధనమును గూర్చి కూడా చింతిచవలదు. అయితే నీవు నాకు ఒక పని చేసి పెట్టవలెను. అనగా అంటుడు మహారాజా తమరు ఆజ్ఞ ఇవ్వండి తమకు పనికి రావడమే నాకు గొప్ప వరము.

మహారాజా నాకు నా తల్లిదండ్రులు పెట్టిన పేరు" వీర వర్ధనుడు." తాను అయిదు సంవత్సరాల వాడు ఉండగా ఒక దూరపు బంధువు ఇంటికి వచ్చినాడు. ఏదో అనవసర కారణమున వీరవర్ధనుని దండించబోయినాడు. అంతనే వీరవర్ధనునికి కోపము వచ్చి గోడకు అంటుకపో అనగా బంధువు చేష్టలు ఉడిగి గోడకు అంటుక పోయినాడు. కర్రలాగా బిగుసుకు పోయినాడు. వీరవర్ధనుడు ఇదేమి తెలియక తోటి పిల్లల్తో ఆడుకునడానికి బయటకు వెళ్ళినాడు. ఇంట్లో వాళ్ళు కొంత సమయానికి చూచి బంధువు గోడకు అంటుకుని ఉండడము గమనించి, ఎంత లాగినాను అతను కదల లేదు. ఇంటిల్లిపాది గొల్లున ఏడవ సాగినారు. పిల్లవాడు కొంత తడవు తరువాత ఇంటికి రాగ ఇంటిల్లిపాది ఏడవడము గమనించాడు. బంధువు గోడకు అంటుకుని పోయినాడు. తనను తప్పులేకున్నాను దండించాలని చూచి నాడు కనుక కోపంతో అంటుకపో అన్నానని అది నిజము అయి అతను నిజముగా గోడకు అంటుక పోయినాడు. దానికి విరుగుడు కూడా వీరవర్ధనునికి తెలియదు. పిల్లవాడు కూడా బంధువు వంక చూస్తూ అనుకో

కుండా "బయటకురా" అన్నాడు. అంత బంధువు గోడనుండి వెలువడి బయటకు వచ్చినాడు. మామూలుగా అయినాడు. అంత వీరవర్ధనునికి తన వాక్కులో ఉన్న శక్తి అర్థము అయినది మరి దాని విరుగుడు కూడా తెలిసినది. బంధువు త్వరగా వెళ్లి పోయినాడు. బంధువు వెళ్ళిపోగానే వీరవర్ధనుడు తల్లిదండ్రులను కూర్చో బెట్టి జరిగిన అసలు సంగతిని వివరించాడు. అంత వాని తల్లిదండ్రులు కూడా చింతితులు అయినారు. పిల్ల వానికి ఎప్పుడు కోపము వస్తదో వానికి గాని వాళ్లకు గాని తెలియదు. ఏమి చేయాలో తెలియక తమ కుటుంబ పురోహితుని సంప్రదించగా, అతను పిల్లవానిని ఒక మంచి గురువు దగ్గర చేర్చి చదువు చెప్పించిన గురువు గారు వాని శక్తిని చదువులో మరల్చే విధముగా ప్రయత్నము చేస్తాడు. గురువుగారికి ముందే విషయమును వివరముగా చెప్పండి అయితేనే ఆయన విని మనస్తత్వానికి తగినవిధముగా చదువు చెబుతాడు. కోపాన్ని నియంత్రింకునే విధముగా బాబుకు శిక్షణ ఇస్తాడు. ఆవిధముగా గురుకులంలో గురువుగారి ప్రత్యేక పర్యవేక్షణలో వీరవర్ధనుడు తన కోపమును భావొద్వేకమును నియంత్రించుకునే విధముగా తనకు తానూ మనసును అదుపులో ఉంచుకొన సాగినాడు. గురుకులంలో ధ్యానము, ఏకాగ్రత, మనసు చెదరకుండా తనకు తానుగా శిక్షణ ఇచ్చుకున్నాడు . దానితో వానికి తెలియ కుండానే వాని అంటుకునే శక్తి కూడా వృద్ధి చెందినది. శారీరక శక్తి శరీర ధారుడ్యము మానసిక శక్తి అతనిలో ఎంతో పెరిగినది. ఒకసారి ముప్పది మంది దొంగలు గురుకులముపై దండెత్తి రాగా, వీరవర్ధనుడు కోపముతో ఊగిపోయి తట్టుకొనలేక అంటుక పొండి, అన్నాడు దొంగలందరు చెట్లకు మరి గురుకులంలో గుడిసెల గోడలకు అంటుక పోయినారు. గురు కులము చాలా ఏళ్ళనుండి నడవడము వలన మరి కొందరు దాతలు ఇవ్వగా గురువు గారి దగ్గర చాలా ధనము ఉన్నదని తెలుకున్న దొంగలు రాగా, వీరవర్ధనుని శక్తి వలన అంటుకపోయి నిశ్చేష్టులు అయినారు. గురువు గారికి తప్ప తోటి విద్యార్థులకు తెలియనందున వారు కూడా ఆశ్చర్య పోయినారు. ముందుగా గురువు గారు తేరుకుని నాశిష్యుడు అనే వరకు మీరు ఇలాగే

ఉండిపోతారు. అన్నము నీరు లేక శుష్కించి పోతారు. మీరు మీతప్పును తెలుసుకునండి. అంత గురువు గారు వీరవర్ధనుని సమీపించి నాయనా వీరిని క్షమిచుము. ఇకపై వీరు ఏగురుకులము వైపు కూడా కన్నెత్తి ,చూడరు. అంత శాంతించిన వీరవర్ధనుడు వారి వైపు చూచి బయటకు రండి అన్నాడు. అనగా దొంగలు అందరు మామూలుగా అయి తమ శరీర అవయవాలను మామూలుగా కదలడము గమనించారు. గురువు గారిని సమీపించి తమను క్షమించమని దగ్గర ఉన్న ధనమును గురుకుల నిర్వహణ నిమిత్తము ఇచ్చివెళ్ళినారు. విషయము తెలియని విద్యార్థులు అయోమయములో పడిపోయినారు. గురువుగారు వీరవర్ధనుని తన గదికి తీసుకుని వెళ్లి నాయనా వీరవర్ధనా నీవు ఇక్కడ ఇన్ని సంవత్సరాలనుండి ఉంటున్నా నీ శక్తిని తెలిసినను, నాశిక్షణలో శాంతమును అలవరచుకున్నావు. కోపాన్ని అదుపులో ఉంచుకుంటున్నావు. ఈరోజు అత్యవసర పరిస్థితి ఏర్పడినది కనుక నీవు కోపాన్ని అదుపులో ఉంచుకోకుండ దొంగలను కట్టి పడవేసినావు. కోపాన్ని అదుపులో ఉంచుకునే మనస్తత్వము నీకు అలవడినది. నీ చదువు కూడా పూర్తి అయింది ఇక నీవు వెళ్ళవచ్చును నేను నీ తల్లిదండ్రులకు కబురు పెడతాను, వారు రేపు రాగానే నీవు వారితో వెళ్ళ వచ్చును. అంత వీరవర్ధనుడు గురువు గారికి నమస్కరించి, గురుదేవా నేను మీకు ఎంతో ఋణపడి ఉన్నాను తమరు నాకు నాకోపాన్ని ఉద్రేకాన్ని అదుపులో ఉంచుకునే విధముగా నాకు శిక్షణ ఇచ్చినారు. మీకు నాధన్యవాదములు. మరుసటి రోజు తల్లిదండ్రులు రాగా వీరవర్ధనుడు వారి వెంట మధురకు బయలుదేరినాడు. మధురకు చేరిన వీరవర్ధనుడు ఏదయినా ఉద్యోగమూ గాని, వ్యాపారము గాని చేద్దామని ఆలోచించ సాగినాడు. ఈరెండింటిలోను పలు వ్యక్తులతో సంబంధము కలిగి ఉండవలసి వస్తుంది. ఎంత కోపాన్ని అదుపులో పెట్టుకున్నా పరిస్థితులు ఎలానన్నను రావచ్చును. తన కోపాన్ని వ్యక్తము చేసే పరిస్థితి కలుగ వచ్చును, అందునా అన్నిటి కన్నా తక్కువమంది వ్యక్తులతో సంబంధము కలిగిన వ్యవసాయము చేద్దామని నిర్ణయించు కున్నాడు. వంశ పారంపర్యముగా తనకు సంక్రమించిన భూమిని సాగు

చేసిన లాభమే కాకుండా కొందరికి ఉపాధిని కలుగ చేయవచ్చును. ఎక్కువ కాలము ఆరుబయుట ఉండడము వలన శరీరము ఆరోగ్యముగా ఉండును. కూలీలతో తప్ప ఇతర సంబంధాలు ఉండవు. కూలీల మానసిక ప్రవర్తన అంతగా పెరిగి ఉండదు కనుక తానూ తొందరపడి అవకాశము రాకపోవచ్చును. ఇలా తన జీవితాన్ని మలచుకున్న వీరవర్ధనుడు ఒక సామాన్య జీవితమును గడపసాగినాడు. కాలక్రమమున కోపాన్ని పూర్తిగా మర్చిపోయే స్థితికి చేరుకున్నాడు. అయినను చిన్నపాటి నుండియే వచ్చిన అంటుడు అను పేరు మాత్రము చెరిగి పోలేదు. వాని అసలు పేరు వీరవర్ధనుడు అనునది మరుగున పడిపోయినది. వానిని మధురలో అందరు అంటుడు అనే గుర్తుపడతారు.

రెండు రోజుల అనంతరము రాజవైద్యులవారు అంటుడి ఇంటికి వచ్చి వాని భార్యా, కూతురు ఆరోగ్యము బాగు పడినదని, వారిని ఇంటికి తీసుకుని రావచ్చును అన్నాడు. వైద్యుని వెంట వాని వైద్యశాలకు వెళ్లి భార్యా, కూతురు ఆరోగ్యము బాగుండడము చూచి ఆనందపడినాడు. రెండు రోజుల అనంతరము కంస మహారాజును కలవడానికి రాజభవనానికి వెళ్ళినాడు. కంసుడు అంటుడితో ఈవిషయము మధురలో అందరికి తెలిసినదే నా చెల్లెలు దేవికీ ఎనిమిదవ సంతానమున నాకు మృత్యువు ఉన్నదని నేను ఎంత కారాగారంలో ఉంచినను దేవకీ ఎనిమిదవ సంతానము గోకులము నకు చేరినాడు. గోకులంలో పెరుగుచున్నాడు. నా సేవకులను ఇద్దరు, ముగ్గురిని పంపగా, వారు హతము అయినారు. వారి వివరాలు కూడా తెలియలేదు కానీ చివరగా మకరుడు అనే వానిని పంపుతూ వాని వెంట గూఢాచారులను పంపగా వారు చెప్పినది ఏమగా గోకులంలో గోపబాలురు యమునా నదిఒడ్డుకు గోవులను మేపడానికి వెడుతారు వారిలో విలక్షణమైన కుర్రవాడే కృష్ణుడు. వానిని గుర్తు బట్టడము సులభము. కృష్ణుడు నీల మేఘచ్ఛాయతో చాలా చురుకుగా ఉంటాడు. ఉత్సాహముగా అందరిని అజమాయిషీ చేస్తుంటాడు. పిల్లన గ్రోవిని ఊదుతాడు నీవు గోకులమునకు వెళ్లి పిల్లలు యమునా నదికి వచ్చినప్పుడు వారిని కట్టి పడేసిన వారు నిద్రా,

ఆహారాలు లేక పిల్లలు మరణిస్తారు. వారితో బాటు కృష్ణుడు కూడా మరణిస్తాడు. దానితో నాకు ఇక మృత్యుభయము ఉండదు. నీవు ఇక వెంటనే గోకులమునకు బయలుదేరుము. అని ఆజ్ఞ ఇచ్చినాడు అంటుడు మరుసటి రోజు ఉదయాన గోకులమునకు బయలుదేరినాడు. మధురా నగరి నుండి గొల్లపల్లెకు ఉన్న దారిలోని ప్రకృతి అందాలను తిలకిస్తూ , ఎంతో ఆనందము పొందినాడు. గొల్ల పల్లెకు చేరి పల్లెలోని అందరి దినచర్యను గమనించసాగినాడు. యాదవులు రోజు ఉదయాన గోవుల పాలను పితుకుతారు. గొల్లభామలు పాలను పాల పొంతలో కాగ బెడతారు. పాల పొంతలు రెండు రకములుగా ఉంటవి. మొదటి రకము నేలలో ఒక చిన్న గొయ్యి త్రవ్వి దానిపై కర్రలతో చేసిన చట్రమును బిగిస్తారు. దానిని మూస్తారు.. గొయ్యిలో పిడకలు వేసి నిప్పు కణికలు వేసి దానిపై పాల దుత్తను కంచుడితో మూసి పిడకలు పెడతారు. మట్టి కంచుడికి చిన్న రంధ్రము చేస్తారు . పాల ఆవిరి ఆరంధ్రము గుండా బయటికి పోతుంది. పాలు ఒకజాము వరకు అలా కాస్తారు. పాలు మెల్లిగా కాగి మీగడ అంతా పాల పైకి వస్తుంది. ఇక రెండవ రకము ఇంటి గోడలో ఒక దిడ్డి కొడతారు. గోడ లోపల కొంత స్థలము ఉంచి సగభాగమును వదలి పైన బయటి వైపు కర్ర చట్రము శాశ్వితముగా బిగిస్తారు లోపలి వైపు కర్రతో చేసిన తలుపును బిగిస్తారు. గోడ లోపల దిడ్డిలో కూడా పిడకలు వేసి నిప్పురవ్వలు వేసి పాల కడవ పెడతారు. ముందు మాదిరిగానే కంచుడికి రంధ్రము ఉంటుంది. రెండు రకాల పాల పొంతలలో పాలు ఒక జాము వరకు కాస్తారు. మొదటి రకములో పిడకల పొగ ఇంటిలో వ్యాపిస్తుంది. రెండవ రకములో గోడకు అమర్చున కర్ర చట్రము ద్వారా, పొగ బయటకు పోతుంది. మొదటి రకములో ఒకే చట్రము ఉంటుంది కనుక దానిని పైకి లేపి పాల దుత్తను తీస్తారు. రెండవ రకములో లోపలి వైపు ఉన్న తలుపును తెరచి పాల దుత్తను తీస్తారు. రెండవ రకములో పిడకల పొగ అంతా బయటకు పోతుంది కనుక ఇంటి వారికి పొగతో కలిగే ఇబ్బంది ఉండదు. ఏ పొంతలో కాగినను పాలు నిదానముగా కాగుతవి. పాలపొంతలో కాగిన పాలు కొంత ఎరుపు రంగును కలిగి ఉంటవి. పాల పొంతను కొన్ని చోట్ల పాలదాలి

అని కూడా అంటారు. ఇలా కాగిన పాలపై మీగడ అట్టులాగా పేరుకుని ఉంటుంది. దానిని వేరు చేసి పెరుగుతో తొడు పెడతారు. దానిని రెండవ రోజు కవ్వముతో చిలుకగా వెన్న వస్తుంది. గొల్లభామలు ఈపనిలో మునిగి ఉంటారు. యాదవులు ఉదయాన గోవుల పాలు పితకడము. గోవులను మేతకు వదలడము. సాయంకాలము గోవులు రాగానే వాటిని కొట్టములో కట్టడము తరువాత పాలు పితకడము. మిగిలిన సమయములో రచ్చ బండ దగ్గర కబుర్లలతో కాలక్షేపము చేయడము. గొల్లపిల్లలు గోవులను యమునా నది ఒడ్డునకు వాటిని మేత మేయుటకు తీసుకరావడము, ఎండా కాగానే, వాటిని వదలి యమునా నదిలో కెరింతలు కొడుతూ స్నానాలు చేయడము. గొల్లభామలు వెన్న చిలికి తరువాత నెత్తిపై పాలు, పెరుగు, వెన్న ఉన్న మట్టిదుత్తలనుపెట్టుకుని మధురానగరికి పోయి అమ్ముకొని రావడము. యాదవులు గొల్లభామలు వచ్చే సమయానికి ఇంటికి పోయి, తమ భార్యల కొరకు ఎదురు చూస్తారు. వారు మధుర నుండి రాగానే, ఇద్దరు కలసి మధ్యాహ్నము భోజనము చేస్తారు. గోపాలకులు ఉదయాన చద్ది అన్నమును తిని, గోవులను మేపి కృష్ణునితో కలసి ఒక ఇంటికి పోయి వెన్నను దొగలించి తింటారు, తరువాత వెన్న దుత్తలను పగల కొడతారు. మధ్యాహ్నము యములో స్నానాలు చేసి వెంట తెచ్చుకున్న మూటలోని అన్నమును తింటారు. ఇది వారి దినచర్య. ఇందులో కించిత్తు అయినా మార్పు లేదు. నందుడు గొల్లపల్లె పెద్ద కాబట్టి ఒక గొల్లభామను ఇంట్లో పనికి పెట్టుకున్నాడు. ఆమె ఇంట్లో పని చేసి పాల ఉత్పత్తులను మధురలో అమ్మి వస్తుంది. కృష్ణుడు కూడా అందరు గోపబాలకుల లాగ గోవులను మేపడానికి వెడతాడు. మూడవ రోజు గొల్లభామలు వచ్చే సమయానికి యాదవులు రోజు లాగ ఇళ్లకు వెళ్ళినారు. గొల్ల పిల్లలు నదిలో స్నానాలు చేసి అన్నలు తినడానికి కూర్చున్నారు ఇదే తగిన సమయము అనుకుని అంటుడు అంటుక పొండి అన్నాడు. కానీ కర్మవశాన అదే క్షణమున యశోద ఏదో జ్ఞాపకము వచ్చి కృష్ణుని పిలువగా కృష్ణుడు అమ్మఒడికి చేరినాడు. అంటుడు అంటుకపో అనడము అదే క్షణ కాలములో కృష్ణుడు అమ్మ ఒడికి చేరడము లిప్త కాల బేధములో జరిగి పోయినవి. అందువలన అంటుడి శక్తి కృష్ణునిపై పడలేదు. గోపాలకులు

అందరు రచ్చ బండ గోడకు అంటుక పోయినారు. అంటుడు కూడా రచ్చ బండ గోడకు అంటుకుని కూర్చున్నాడు. అంటుడి శక్తి యశోద పైన కృష్ణుని పైన పడనందు వలన వారు మామూలుగా ఉన్నారు. క్షణాలు గడుస్తున్నవి ఎవరిలోను చలనము లేదు. కదలిక లేదు మాటా మంతి లేదు. ఇది చూచిన యశోద అలజడి చెందినది. కృష్ణుడు అమ్మ ఒడి నుండి దిగి అందరిని గమనించసాగినాడు. అందరు బొమ్మలలాగా అందరు రచ్చబండ గోడలకు అంటుక పోవడము గమనించి యశోద మరియు కృష్ణుడు వారిని పేరు పేరున పిలిచారు. వారిలో ఏవిధమైన స్పందన లేదు. ఆ సమయానికి పళ్ళు కోసుకున అడవికి వెళ్లిన నందుడు తిరిగి వచ్చి రచ్చ బండ దగ్గర విషయము గమనించి గాబరా పడసాగినాడు. ఎవరిలోనూ కదలిక లేదు. ప్రాణము ఉన్నా లేనట్లే ఉన్నది. ఏమి తోచక ఎటు పాలు పోక ఒకచోట కూలబడ్డాడు. వ్యధతో సమయము గడచిపోతున్నది. యాదవులు భోజనాలు చేసి రచ్చ బండ దగ్గరకు వచ్చినారు. కేకలు వేయగా గొల్లభామలు కూడా రచ్చ బండ దగ్గరకు చేరినారు. యాదవులు వారి భార్యలు తమ పిల్లల పరిస్థితిని గమనించి విలవిల లాడి ఏడుపు లంఘించు కున్నారు. అందరు చిన్నికిష్ణుని వద్దకు వచ్చి, ధూమ్రకేతును, మకరుని సంహరించి మమ్మలను కాపాడినావు. తాటి చెట్లను లాగి యమునకు వంతెనగా చేసినావు. కాలికి నీరు అంటకుండా మధురకు వెళ్లి వెన్న పాలు, పెరుగు అమ్మే సౌకర్యము చేసినావు. వర్షాకాలములో వర్షములో తడవకుండా మైనపు పంచలను చేసి ఇచ్చినావు. నీవే ఈ విపత్తునుండి మా పిల్లలను కాపాడుము నీవే మాకు శరణ్యము. నీవే మమ్ము రక్షించాలి. కృష్ణుడు యాదవుల మరి గొల్లభామల ఏడ్పులకు భయపడి మరలా అమ్మ ఒడిలోకి చేరినాడు. ఇప్పుడు మరలా మెల్లిగా అమ్మ ఒడి నుండి దిగి యాదవులను గొల్లభామలను దూరముగా కూర్చునమని, గొల్లపిల్లలను గమనించసాగినాడు. ఒక్క అంటుడు తప్ప మిగిలిన వారు అందరును చిన్న పిల్లలు. గోపాలురను గమనించిన కృష్ణుడు అంటుడి దగ్గరకు వచ్చి వానిని సూటిగా గమనించసాగినాడు. కొన్ని క్షణాల తరువాత, అంటుడి కనురెప్పలు కొట్టుకున్నాయి. విషయము అర్థము అయినది. కృష్ణుడు అంత

బ్రహ్మదేవుని ప్రార్తించి అంటుడిని శిలగా మార్చమని వేడుకున్నాడు. బ్రహ్మ కృష్ణునికి నమస్కరించి దేవాదిదేవా నీ లీలలు అమోఘము. నీకు తోడ్పడమని నన్ను కోరినావు అదే నాకు గొప్ప అవకాశము. అంధుడు శిలగా మారగానే వానినుండి వెలువడు తరంగాలు ఆగిపోతవి. గోపాలకులు అందరు మామూలుగా అవుతారు. నీకు నా ధన్యవాదములు. నీ లీలలో ఒకటిగా ఇది ప్రసిద్ధి చెందుతుంది . అని బ్రహ్మ దేవుడు అంటుడిని శిలగా మార్చి వేసినాడు. అంటుడు శిలగా మారగానే వానినుండి వెలువడు తరంగాలు ఆగిపోయినవి. పిల్లు అందరిలోను చలనము వచ్చి మామూలుగా అయిపోయినారు. అందరు అమ్మ ఒడిలోకి చేరినారు. అందరు ఆనంద పడిపోయినారు. గొల్లభామలు కృష్ణా నీవే మమ్మలను ఈ ఆపదనుండి కాపాడినావు. నీకు కోటికోటి దీవెనలు. కృష్ణుడు గోపాలకులతో మీరు లేకున్నా గోవులు యమునా నది ఒడ్డున మేత మేస్తున్నవి సాయంకాలము వరకు మేయనిచ్చి ఇళ్లకు తోలుకరండి. గోపాలకులు యమునా నదికి పరుగు తీసినారు. అంత కృష్ణుడు నేను కూడా ఈ అంటుడి శక్తికి బలి కావలసిన వాడినే కానీ అమ్మ నన్ను రక్షించింది మిమ్మల్ను కూడా రక్షించినది. నేను క్షణకాలములో అమ్మ ఒడిని చేరడము వలన వాని ప్రభావము నాపై పడలేదు. ఇప్పుడు మీరు ఈ విగ్రహమును బండిలోవేసుకుని మధురకు తీసుకుని వెళ్ళి కంసమహారాజు గారికి కానుకగా ఇచ్చిరండి. వారు విగ్రహమును బండిలో వేసుకొని కంస మహారాజును కలిసి మహారాజా ఈ బండిలో ఉన్న విగ్రహము చాలా అందముగా ఉన్నది తమరికి కానుకగా తెచ్చినాము. కంసుడు అంటుడి విగ్రహమును గమనించి వాని భార్యకు కూతురికి తెలుపమని అన్నాడు. నా ఈ ప్రయత్నము కూడా వృధాగా అయిపోయినది అని వాపోయినాడు.

కంస మహారాజు చింత రోజురోజుకు అధికముగా కాసాగినది. ఇతర యోధులు గోకులములోకి వెళ్లి, అక్కడనే చంపబడి దహనము చేయ బడినారు. కానీ అంటుడిని రాతి విగ్రహముగా మార్చి తనకు కానుకగా పంపబడినాడు. అంటుడి విగ్రహమును కంసుడు ఉద్యానవనములో

ఉంచాడు. ఉద్యానవనమునకు వెళ్ళినప్పుడు అంటుడి విగ్రహమును చూచినప్పుడల్లా కంసుని మనసు మరింత కలత చెందేది. కకావికలం అయేది. అంటుడి విగ్రహము పదే పదే తన చేతగాని తనమును వికటాట్ట హాసముతో పరిహాసము చేస్తున్నట్లు అనిపించేది.

తన చావు దగ్గర పడినదనే ఆలోచన భయము నిలువెల్ల దహించి వేస్తున్నది. ఒకరోజు సాయంకాలమున ఉద్యానవనములో విహరిస్తుండగా కొన్ని కోతులు చెట్లపై ఒక కొమ్మ నుండి మరొక కొమ్మపైకి దూకడము కంసుని కంటబడినది. అవి వానిని ఆకర్షించినవి. అంత కంసుడు చప్పున, అయ్యో ఇన్ని రోజులు ఈఆలోచన ఎందుకు రాలేదు. అనుకుని, గబ గబ రాజ మందిరానికి పోయి, మర్కటుడికి కబురు చేసినాడు. కొంత తడవు తరువాత మర్కటుడు వచ్చి రాజుకు నమస్కరించాడు. ఆలోచనలో ఉన్న కంసుడు తేరుకుని, మర్కటుడిని ఉద్దేశించి నేను నీపై ఒక బృహత్కార్యమును ఉంచదలచినాను . నీవు దానిని సక్రమముగా నిర్వహించాలి. అనగా మర్కటుడు మాహారాజా ఎంత మాట తమరు ఆజ్ఞ ఇవ్వండి. తమరి పని క్షణాలలో చేసి పెడతాను. అంత కంసుడు మర్కటునితో ఈ కార్యము అంత సులువు అయినది కాదు. ఇది అందరికి తెలిసిన విషయమే దేవకీ, వసుదేవుల ఎనిమిదవ సంతానము గోకులంలో పెరుగుతున్నాడు. వానిని చంపడానికి నేను చేసిన ప్రయత్నాలు అన్నియును వ్యర్థము అయినవి. ఏదియును సఫలము కాలేదు.

అంత మర్కటుడు రాజా తమరు చింతించవలదు. నేను ఈ కార్యమును సాధించుక వస్తాను, తమరు నిశ్చింతగా ఉండండి. అని మర్కటుడు గోకులమునకు బయలుదేరినాడు. రాజు గారు చెప్పినట్లనే గోకులంలో దినచర్య ఏవిధమయిన మార్పు లేకుండా జరుగుచున్నది. కృష్ణుని గుర్తు పట్టడము కష్టమేమి కాలేదు. అయినను మర్కటుడు రెండు రోజులు తనకు తానుగా గోకులంలో దినచర్యను గమనించి, మూడవరోజున గోపాలకులందరు, గోవులను వదలి యమునా నదిలో స్నానాలకు దిగగానే మార్కెటుడు అతి వేగముగా కృష్ణుని సమీపించి కృష్ణుని ఒడిసి పట్టుకుని

దాపున ఉన్న చెట్టు పైకి ఎగిరినాడు.

కృష్ణుడు వాని పొట్టను కోతి పిల్లలాగా గట్టిగా పట్టుకున్నాడు. వానితో బాటు కొమ్మలపై ఎగర సాగినాడు. వాడు ఒక కొమ్మ నుండి మరొక కొమ్మపైకి దూకడము వలన కృష్ణుడు పట్టు సడలి క్రిందపడి మరణిస్తాడని వాని ఆలోచన. కానీ కృష్ణుడు వాని పొట్టను గట్టిగా పట్టుకుని వానితో బాటు ఎగర సాగినాడు. విషయము గమనించిన కృష్ణుడు మర్కటుడు ఒక కొమ్మ పై కొంచము ఆగగానే, కొంచము ముందుకు జరిగి మార్కెటుని పట్టుకుని వాని మెడను పిసికి చంపాలని అనుకున్నాడు. కానీ కోతుల తల శరీరమునకు అంటుకుని మీద భాగము వేరుగా ఉండనందున కనుక ఆ ఆలోచన మాకుకున్నాడు. తరువాత కొంచము క్రిందకు జరిగి, వాని వృషణాలను గట్టిగా తన్ని వాటిని గాయపరచినాడు. మరల కృష్ణుడు మరొక తన్ను తన్నగా వాని వృషణాలు పగిలి రక్తము కారడము మొదలు అయినది. మర్కటుని చర్మము శక్తి లేక వదులుగా అయినది అంత కృష్ణుని పట్టు కూడా వదలి కృష్ణుడు క్రింద పడ సాగినాడు. అంత క్రింద ఉన్న గోపాలకులు ఒక పంచను వెడల్పుగా పరచి ఎనిమిది మంది బాలురు పంచను కృష్ణుడు క్రింద పడుచోటికి తెచ్చినారు కృష్ణుడు ఆ పంచలో పడినాడు. దానితో కృష్ణుడు భూమిపై పడగానే గాయాలు కాకుండా కాపాడినారు. వెంటనే ప్రక్కకు జరిగినారు. పైనుండి క్రిందకు వస్తున్న మర్కటుని శరీరము దబ్బున భూమి పై పడినది. దానితో మర్కటుడు పెద్ద మానవ ఆకారములో పడి మరణించాడు. అందరు క ృషునికి పెద్ద ప్రమాదం తప్పినదని, పరుగు పరుగున గొల్లపల్లెలో తెలుపడానికి వెళ్ళినారు. నందుడు, యశోద యాదవులు, గొల్లభామలు పరుగు పరుగున యమునా నది ఒడ్డుకు వచ్చి జరిగిన ది గమనించి కృష్ణునికి మరొక ప్రమాదం తప్పినదని సంతోషించారు. కొందరు భామలు క ృష్ణునికి దృష్టి తీసినారు. విషయము గమనించిన కంసుని గూఢాచారులు కంస మహారాజుకు విషయము విన్న వించినారు. కంసుడు మరింతగా క్రుంగిపోయి నిద్ర లేక, ఆహారము సహించక ఏమిచేయాలో తెలియని స్థితిలో రోజులు గడప సాగినాడు.

అనుబంధము 4

యాదవులకు మరింత పని గొల్ల భామలకు సౌకర్యము

యాదవులకు మరింత పని గొల్లభామలకు సౌకర్యము బృందావనము యమునా నది ఒడ్డున ఉన్నది కానీ గోకులంలో రెండు నీటి బావులు ఉ న్నవి. రోజు గొల్లభామలు నీరును ఆబావులనుండే తోడుకోవాలి. లేదా యమునా నది నుండి మోసుకుని రావాలి. గొల్లభామలు రోజు నీరు తోడి అలసి పోయే వారు. ఇది గమనించిన చిన్నికృష్ణుడు. యాదవులందరు రచ్చబండ దగ్గర కూర్చున్నప్పుడు మీరు ఇదివరకులా కాకుండా పాలు పితుకు తున్నారు కొట్టమును శుభ్రము చేస్తున్నారు. కానీ రోజువారీ ఇంటికి అవసరము అయిన నీరు ఇంకను భామలే బావులనుండి తోడుతున్నారు. అది ఎంతో కష్టము బావిలో నీరు చాలా లోతున ఉంటుంది. .మీరు ఎప్పుడయినా ఒక చేద వేసి నీరును తోడినారా లేదు ఒకసారి నీరును తోటి చూడండి తెలుస్తుంది. నేను చెప్పేది ఏమనగా రేపటి నుండి ఇంటికి అవసరము అయిన నీరును మీరు తోడి కావడులతో మోసి ఇంటిలోని బానలను నింపండి. మీకే తెలుస్తుంది. మగవారు ఆడవారి కన్నా ఎక్కువ శక్తిని కలిగి ఉంటారు. ఈమాత్రము మీకు తొచలేదా. మీ భార్యలు ఎంత కష్టపడుతున్నారు, గమనించండి. వారికి సహాయము చేయండి. యాదవులు కృష్ణుని మాటలలో యదార్థము గ్రహించి, రేపటి నుండి ఆపనిమీదే ఉంటాము అని అన్నారు. మరి రెండురోజులు గడచినవి, బావిలో నుండి నీరు తోడి చేతులు మంటలు పుట్టినవి. అది గమనించిన యాదవులు కృష్ణునితో నీవు చెప్పినది నిజము. మా భార్యలు ఇన్ని రోజుల నుండి నీరు చేది చేతులు నొప్పించుకున్నారు. రెండు రోజులలోనే మాకు అర్థము అయినది. గోవుల పాలు పితికి, కొట్టములు శుభ్రపరచి, ఇంటికి కావలసిన నీరును నింపసాగినారు. ఇది వారి దినచర్యగా మారిపోయినది. విషయము తెలిసిన గొల్లభామలు కృష్ణుని వేనోళ్ళ పొగడ సాగినారు. వెన్నెల రాత్రులలో యమునా ఒడ్డున చల్లని గాలికి కృష్ణుని మురళి గానమును విని గొల్ల భామలు పరవశించి కృష్ణుని చుట్టూ నాట్యము చేసేవారు. యాదవులు

కూడా మురళి గానము వింటూ పరవశించిపోయేవారు. ఒకరోజు సాయంకాలము ఇంకా గోవులు మేత మేసి రానందున యాదవులు గోపాలకులు రచ్చ బండ దగ్గర ఆడుకున సాగినారు. కృష్ణుడు కూడా వారితోబాటు ఆడ సాగినాడు. రచ్చబండకు దగ్గరగా కొన్ని రాళ్లు చిన్న దిబ్బలాగా ఒకదాని పై ఒకటి పేర్చబడినాయి. అంతలో ఏదో గుర్తుకు వచ్చినటుల కృష్ణుడు దిబ్బ దగ్గరికి వచ్చి, తన కాలితో ఒక రాయిని తొలగించాడు. అంతే రాయిని తొలగించిన చోటు నుండి నీరు ఊటలాగా ప్రవహించ సాగినది. అంతే అందరు అటు వైపు పరుగులు తీసినారు. నీరు ధారాళముగా ప్రవహిస్తున్నది. కొందరు నీరును రుచి చూడగా తియ్యగా అనిపించింది. తరువాత అందరు నీటిని రుచి చూసి అమృతములా ఉంది అన్నారు. అంత కృష్ణుడు నీటి ప్రవాహాన్ని కొంచము ప్రక్కకు మరల్చండి. నీటి ప్రవాహము దారిలో రెండు గజముల వెడల్పు ఒకగజము లోతుతో ఒక గొయ్యిని త్రవ్వండి, ఆ గొయ్యి అడుగున చుట్టూ గోడలకు రాళ్ళు తాపడము చేయండి. ప్రవాహము బయలుదేరిన చోటు నుండి ఈ గోతి వరకు కూడా కాలువ త్రవ్వి దానికి కూడా రాళ్లను తాపడము చేయండి. దానివలన నీరు మట్టితో కలుషితము కాకుండా ఉంటవి. ఇక ఈ నీరును మీరు మీఇంటి అవసరాలకు వాడుకున వచ్చును. ఇకనుండి మీరు లోతు బావులనుండి నీరు తోడి చేతులు నొప్పి చేసుకునే బాధ తప్పుతుంది. ప్రక్కన రెండు మూడు మట్టి గోల్యాలను ఉంచి వాటిని నీటితో నింపిన పశువులకు అవసరము అయినా వాటిలోని నీరు త్రాగే విధముగా చేయాలి. ఈ ఊట నుండి నీరు నిరంతరంగా ప్రవహిస్తుంది దానిని క్రిందకు మళ్లించి భూమిలో బోదెలు చేసి, బోదెలలో నీరు తనకు తానుగా తిరుగునట్లు చేసి ఆ బోదెలపై అరటిదుంపలు నాటిన నీరు తిరుగుతూ అన్ని బోదెలను తడుపుతుంది. అంత బోదెల పై నాటిన అరటిదుంపలు పెరిగి ఆరటి చెట్లు అయి సంవత్సరం పొడుగునా అరటి గెలలను ఇస్తవి. కొంత పళ్ళ అవసరము తీరుతుంది. అనగా యాదవులు అందరు ఇది మంచి ఆలోచన. అని అన్నారు. మధురా నగరిలో పాలు, పెరుగు అమ్ముకుని వచ్చిన గొల్లభామలు నీటి ఊట గూర్చి తెలిసి పరుగు, పరుగున అక్కడికి వచ్చి నీరును రుచి చూడగా

వారి కళ్ళలో నీరు ఉబికినది కృష్ణుని వారు ప్రేమతో చూస్తూ కృష్ణుని అక్కున చేర్చు కున్నారు. పొగడ సాగినారు. ఇలా కృష్ణుని రకరకాల లీలలు బృందావనిలో అందరిని ఆనందపరుస్తున్నాయి. కాని మధురలో కంసుడు మాత్రము కృష్ణుని కడతేర్చడానికి ఎన్ని పన్నాగములు పన్నినను అన్ని ఫలితము లేకుండా పోతున్నాయి. అన్ని నిర్వీర్యము అయిపోతున్నాయి. అన్నిటికన్నా ఎక్కువ బాధించేది అంటుడి విగ్రహము. ఉద్యానవనానికి వెళ్ళినప్పుడల్లా వాని విగ్రహము తన చేత కానీ తనమును గుర్తు చేస్తున్నది.

అనుబంధము 5

కంస మహారాజు మరొక ప్రయత్నము

బృందావనములో రోజు రోజుకు కలుగుతున్న నూతన సౌకర్యాలను విని, కంసుని అరికాలి కోపము తలకు ఎక్కినట్లు అనిపించసాగినది. రాజుగా తానూ ప్రజలకు కల్పించలేని సౌకర్యాలు కృష్ణుడు కల్పించడము మరీ కోపమును ఎక్కువ చేయసాగినది. ముఖ్యముగా యమునా నదికి అడ్డముగా తాటి దుంగల వంతెన దానితో గొల్లభామలు కాలికి నీరు అంటకుండా మధురకు వచ్చి పాలు పెరుగు, వెన్న నిరంతరంగా అమ్ముకుని పోవడము ఎక్కువ ధనమును పొందడము వానిని చాలా బాధించింది. ఒక రోజు ఉద్యానవనములో విహరిస్తుండగా అతని చూపు మర్రి చెట్టుపై పడినది. మర్రిచెట్టుకు ఉన్న అనేక ఊడలు వాని దృష్టికి వచ్చినవి. వెంటనే తన పౌరుడు మధురా నగరవాసి అయిన తీగలు గుర్తుకు వచ్చినాడు. తీగలు అసలు పేరు " సాధిష్టుడు" వాడు పుట్టిన తరువాత పురోహితుడు జాతకము ప్రకారము వాడు దేనినైనను సాధించగలడని వానికి సాధిష్టుడు అని నామకరణమ చేసినాడు. వాడు పెరిగి గురుకులంలో చదువుకుంటున్న అన్ని రోజులు గురువుగారు వాడు చూపిన తెలివి, ఏకాగ్రతకు ప్రతి క్షణము అబ్బుర పడేవాడు. విద్య పూర్తి చేసుకున్న సందర్భమున గురువుగారు వానికి ఒక మంత్రమును ఉపదేశించారు. ఆ మంత్రమును ఏకాగ్రతతో మనసు చలించకుండా దానిని పఠించి సాధన చేసిన మంత్రసిద్ధి కలుగును. దాని తరువాత వాడు ఏది కోరిన అది చేకూరును. గురువుగారు చెప్పిన విధముగా సాధిష్టుడు మంత్రమును పఠించి సిద్ధిని పొందినాడు. అలా సాధనలో వానికి వినిపించింది. వాడు కళ్ళు తెరవగా వానికి ఎదురుగా తీగలు కనిపించినవి. తనకు తీగలు ఇనుప సంకెళ్ళకన్నా బలముగా తన బాహులు తీగలుగా మారాలని వాడు కోరుకున్నాడు. అంత బలము వాని బాహులకు కలిగినది. ఇక చదువు పూర్తి కాగానే ఇంటికి వచ్చి వంశ పారంపర్య మయిన వర్తక వృత్తిని స్వీకరించాడు. ఒకసారి కొందరు దొంగలు దుకాణ ప్రాంతములో దండెత్తి వచ్చి అన్ని దుకాణాలలో డబ్బు,

ధనము, నగలు బంగారము, దోచుకున సాగినారు. కొందరు మహారాజు గారికి తెలుప పరిగెత్తినారు. దొంగలు సాధిష్ఠుని దుకాణమునకు వచ్చి డబ్బు ధనము ఇమ్మని అన్నారు అంత సాధిష్ఠుడు వారిని తేగల రూపమున కట్టి పడవేసినాడు. వారిని తీగలు గట్టిగా బంధించి ఎముకలు విరిగేలా చేసినాడు . వారు విగతాజీవులు కాగానే తీగలు వారిని వదలి వేసినాడు. దుకాణదారులంతా తమ డబ్బును ధనమును తీసుకుని వెళ్ళినారు. తీగలకు కృతజ్ఞతలు తెలిపినారు. అంత రాజభటులు వచ్చి దొంగల శరీరాలను తీసుకుని వెళ్ళినారు. ఆ విధముగా సాధిష్ఠుని శక్తి సామర్థ్యాలు అందరికి తెలిసినవి. అప్పటినుండి వాడు తీగలుగా ప్రసిద్ధి చెందినాడు వాని అసలు పేరు మరుగున పడిపోయినది. కంసుడు ఉద్యానవనములో మ్రి ఊడలు వైపు చూడగా తీగలు గుర్తుకు వచ్చి, భవనానికి పోయి వానికి కబురు చేసినాడు. కొంత తడవు తరువాత తీగలు మహారాజు ముందు హాజరు అయినాడు. కంస మహారాజు వానిని కూర్చొమ్మని, తీగలు నా సంగతి నీకే కాదు మధురా నగరిలో అందరికి తెలుసును. దేవకీ,వసుదేవుల అష్టమ సంతానముతో నాకు మరణము ఉన్నదని. కొంతకాలముగా నేను ఎన్ని ప్రయత్నములు చేసినను గోకులంలో పెరుగుతున్న వాని ఉనికిని తెలుసుకున లేక పోయినాను. కాని మకరుని వెంట వెళ్లిన నా గూఢాచారులు కృష్ణుని తెలుసుకుని నాకు సమాచారం ఇచ్చారు. నేను అంటుడిని పంపగా కృష్ణుడు వానిని విగ్రహముగా నాకు కానుకగా పంపినాడు. ఆ విగ్రహమును చూచినప్పుడల్లా నా చేతగాని తనము గుర్తుకు వస్తున్నది. నీవు దొంగలను రాజభటులు రాకముందే బంధించి వారిని చంపిన విధానము అందరికి అవగతము. ఇప్పుడు నీవు గోకులమునకు వెళ్ళి నీ తీగల శక్తితో కృష్ణుని బంధించి సంవహరించవలెను. అంత సాధిష్ఠుడు మహారాజా తమరు ఇలా సహాయము అర్థించవలదు. ఆజ్ఞాపించండి. ఇది తమ ఆజ్ఞగా భావించి నేను రేపే గోకులమునకు వెడతాను. కృష్ణుని చంపి శుభవార్త మీకు తెలుపుతాను. తీగలుఎవరికీ కనబడకుండా రచ్చబండకు ఉన్న చెట్టు చాటున దాగుకుని విషయమును గమనించసాగినాడు. కృష్ణుడు నీలి రంగులో అందరికి భిన్నముగా అందరిని అజమాహిషి చేస్తూ కనిపించాడు. గొల్ల

పిల్లలు యమునా నది ఒడ్డున గోవులను మేతకు వదిలినారు. మధ్యాహ్నము యమునలో స్నానాలు చేసి రచ్చ బండ దగ్గర అన్నపు మూటలు విప్పి తినడానికి కూర్చున్నారు. యాదవులు ఉదయాన పనులు ముగించుకుని రచ్చబండ దగ్గర కబుర్లు చెబుతూ గడిపినారు. గొల్లభామలు మధుర నుండి వచ్చే సమయానికి భోజనాలు చేయాలని ఇళ్లకు చేరినారు. సాయంకాలము గోవులను కొట్టములో కట్టి పాలు పితికి ఇంట్లో ఉట్టిలపై పెట్టినారు. ఇదే వారి దినచర్య అని గమనించి సాధిష్టుడు మధురకు తిరిగి వెళ్ళినాడు. మరుసటి రోజు సాధిష్టుడు కొంచెము తొందరగా గోకులమునకు చేరి చెట్టు వెనుక దాగుకుని ఉన్నాడు గోపాలకులు కృష్ణుడు రచ్చ బండ దగ్గరకు వచ్చినారు కృష్ణుడు అందులో ఒకరిని బలరాం దాదా అని సంబోధించినాడు. వారు అందరు రాగానే గమనించగా కృష్ణుడు బలరాముడు దగ్గరగా ఉన్నారు. మిగిలిన గోపాలకులు వారికి కొంచెము దూరముగా ఉన్నారు. అంత సాధిష్టుడు కృష్ణుని, బలరాముని తన తీగలతో గట్టిగా బంధించినాడు. తీగలు తమ చుట్టూ అల్లుకుని పోయి తమను పైకి లాగుతున్నటుల బలరామ కృష్ణులు గమనించారు. ఇది చూచిన గొల్ల పిల్లలు హాహాకారాలు చేయసాగినారు. బాలరామ్, కృష్ణులు ఈ తమాష ఏందో చూద్దామని మిన్నకుండి పోయినారు. చిన్నికృష్ణుడు పుట్టిన వెంటనే దేవకీ వసుదేవులను బంధించిన ఇనుప గొలుసులను చూపుల ద్వారా విడగొట్టినటువంటి అపార శక్తిసంపన్నుడు. ఈ తీగలు వానికి ఒక లెక్క. సాధిష్టుడు సమయ సమయానికి తన తీగలను మరింత గట్టిగా బిగించసాగినాడు. బలరామ, కృష్ణులు చిరునవ్వుతో ఒకరిని మరొకరు పరామర్శించుకున్నారు. సాధిష్టుని తీగల శక్తి తారస్థాయికి చేరుకున్నదని గమనించి, ఇద్దరును ఒక్కసారి ఒళ్ళు విరుచుకున్నారు. అంతే ఇద్దరిని బంధించిన తీగలు తునాతునకలు అయిపోయినవి. అంగుళము ముక్కలుగా తెగిపోయి గంపలోనుంచి పోసినట్లు కుప్పగా పడిపోయినవి. అంతే సాధిష్టుడు తన ధృడమైన దేహముతో భూమిమీద పడిపోయినాడు. గొల్ల పిల్లలు యాదవులు సాధిష్టుని దేహము చూచి చకితులు అయినారు. వార్త గొల్లపల్లెకు చేరినది. మరుసటి రోజు గొల్ల భామల ద్వారా వార్తా మధురా నగరికి చేరగా కంసుడు మరింత కోపోద్రేకుడు అయినాడు. తాను ఏమి చేసినను ఓడిపోవడము పట్ల మరింత

వ్యాకులతకు గురి అయినాడు.

వర్షాకాలము అయిపోయి ఆశ్వయుజమాసము మొదలుఅయినది. వాతావరణము ఆహ్లాదకరముగా మారింది. పున్నమి దగ్గర పడడముతో రాత్రులు నేలంతా పున్నమిచంద్రుని వెన్నెల కాంతులతో నిండిపోయినది. యాదవులు కొందరు వెన్నెలలో యమునా నదిలో నౌకావిహారం చేయ సాగినారు. కృష్ణుని వేణువు నాదముతో అందరు పరవశించి కృష్ణుని చుట్టూ పరవశించి నాట్యము చేయ సాగినారు. అందరు ఆధ్యాత్మిక భావనతో పరవశించసాగినారు. యమునా నది అంత గోకుల వాసుల కేరింతలతో మారు మ్రోగ సాగినది. వెన్నెల రాత్రులలో బృందావన వాసులు ఒకరోజు యమునా నదిలో నౌకలపై విహారం. మరొక రోజు రాచలీలలు, నాట్యాలు. మరొక రోజు సామూహిక వంటలు భోజనాలు తరువాతి రోజు ప్రతి ఒక్కళ్ళు ఏదో ఒక వంటకాన్ని చేసి తీసుకుని రావడము ఇలా రకరకాలుగా వెన్నెల రాత్రులు ఆనందముగా గడప సాగినారు. యమునా నదికితాటి దుంగలతో వంతెన వర్షములో తడవకుండా మైనపు దుప్పట్లు ఎందరో కంసుడు పంపిన యోధులను హతమార్చి గొల్లపల్లెను రక్షించడము ఈ పనులన్నీ గొల్లపల్లెలోని ప్రతి ఒక్కరు కృష్ణుని పైచెదరని ప్రేమను పెంచు కున్నారు. చలికాలము వెన్నెల రాత్రులు గడచి పోయినవి ఎండాకాలం సమీపించినది. గ్రీష్మతాపము అందరిని కలవరపరచింది. యమునానది నుండి చల్లని గాలులు వీస్తున్నను ఎండకు చెట్లు ఎండిపోయి ఆకులు రాలి వేడిమి పెరిగినది. కృష్ణుడు యాదవులందరితో మీరు చూస్తున్నారు కదా ఎండాకాలము వాతావరణము ఎలా మారి పోయినది. మనము అందరము ఈ వర్షాకాలములో చాలా ఎక్కువగా చెట్లను నాట వలెను. బాటలు, త్రోవల వెంట దారుల ఇరువైపులా, ఇళ్ల వెనుకా ముందు, ఎక్కువగా చెట్లను నాటవలెను. దానితో ఎండాకాలము వాతావరణము కొంత చల్లబడే అవకాశము ఉంటుంది. దీనితో ఎండ తీవ్రత తగ్గే అవకాశము ఉంటుంది. మనము ముఖ్యముగా ఆకురాల్చని చెట్లను నాటవలెను. గొల్లభామలు ఎండ తీవ్రము కాక ముందే మధురకు బయలు దేరాలి. ఎండ ముదరక ముందే ఇళ్లకు చేరాలి.

అనుబంధము 6

మర్రి చెట్టు మానవాళికి బ్రహ్మ దేవుని కానుక

ఇలా ఎండకాలము ముగిసి వర్షాకాలము మొదలు అయినది. జేష్టమాసములో వర్షాలు అడపా దడపాను ఆషాడమాసములో కూడా వర్షాలు పడుతూనే కొంచెము ఎక్కువగాను వర్షాలు పడుతవి కానీ శ్రావణ, బాద్రపద మాసములలో ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతునే ఉంటవి. కొన్ని రోజులు రాత్రి వర్షము పడితే పగలు తెరపి ఇస్తుంది పగలు వర్షము పడితే రాత్రి తెరపి ఇస్తుంది. కొన్నిసార్లు పగలు రాత్రి భేదము లేకుండా వర్షము పడుతుంది. శ్రావణ మాసము మొదలు కావడానికి రెండు రోజులు సమయమై ఉన్నది. అంతలో మధుర నుండి గొల్లభామలు ఈసారి ధనిష్ఠ పంచకాలు మొదలు కాబోతున్నవని వార్తా తెచ్చినారు. మధురా నగరిలో పురోహితులు, పండితులు, పూజారులు, జ్యోతిష్యులు, పంచాంగ కర్తలు ధనిష్ఠ పంచకాలు ఉంటవని అనుకుంటున్నారని వార్తను తీసుకుని వచ్చినారు. ఆరోజు తెరపిగా ఉండడము వలన రచ్చబండ దగ్గర గుమికూడిన యాదవులు ఈ ధనిష్ఠ పంచకాలు అనగా ఏమి? అందరు దాని గూర్చి మాట్లాడు కుంటున్నారు. భయ పడుతున్నారు! అనగా ఒకతను నేను మీకు సవిస్తరంగా తెలియపరుస్తాను. వర్షా కాలము అనగా శ్రావణ, భాద్రపద మాసములు. ఈ మాసములలో వర్షాలు పడుతూనే ఉంటవి. కానీ మధ్య మధ్య తెరపిని ఇస్తవి. అనగా వర్షము ఆగుతుంది. అప్పుడు మనము మన బయటి పనులను చేసుకుంటాము. కానీ పంచాంగములో ధనిష్ఠ నక్షత్రము ఉన్న రోజున వర్షము, మొదలు అయిన ఐదు రోజులు పగలు రాత్రి అను బేధము లేకుండా ఏడతెరపి లేకుండా కుండపోతగా భారీ వర్షాలు పడుతవి. ఆ అయిదు నక్షత్రాలు ధనిష్ట,శతభిషము, పూర్వా భాద్ర, ఉత్తరా భాద్ర, రేవతై.. ఈ నక్షత్రాలు ఉన్నా అయిదు రోజులు వర్షాలు పడుతవి. జనజీవనము స్తంభించి పోతుంది. అయిదు సంవత్సరాల క్రింద ధనిష్ఠ పంచకాలు వచ్చినవి యమునా నది ఒడ్డున ఉన్న లోతట్టు గ్రామాలు నీట మునిగి పోయినవి. మన గొల్ల

పల్లె ఎత్తున ఉన్నను ఇళ్ల, గుడిసెలపై కప్పులు ఎగిరిపోయినవి, మీకు జ్ఞాపకము ఉన్నదని అనుకుంటాను. జనులకు, జంతువులకు, పశుపక్ష్యాదులకు నిలువ నీడ లేకుండాపోయినది. చలి గాలి కూడా ఎక్కువ ఉన్నది అందువలన గోవులు, పశు, పక్ష్యాదులు చలికి కట్టే దరుచుకపోయి మరణించినవి. బట్టలు అన్ని తడిచిపోయినవి. ఇళ్ళన్నీ నీటితో నిండిపోయినవి. ఒక్క పొడి బట్ట కూడా లేదు. ఎంతో ప్రాణ నష్టము కలిగినది. అందుకే ఈసారి ధనిష్ఠ పంచకాలు ఏమి ఉద్భృతమును కలుగ చేస్తవో, అని జనులు భయపడు తున్నారు. గొల్లపిల్లలు అందరు కృష్ణుని వైపు పరుగు తీసినారు. వారు కృష్ణునితో మనము ఈ ధనిష్ఠ పంచకాలనుండి ఎలా బయట పడగలము. ఇన్ని సార్లు ఎన్ని కష్టాలు వచ్చిన నీవు ఏదో విధముగా మమ్ములను కాపాడి, కడతేర్చినావు. అనగా కృష్ణుడు నేను మీకు ఒక చిన్న కథ చెబుతాను.

ఒక ఊళ్ళో ఒక కుర్రవాడు ఉండేవాడు. చదువుసంధ్యలు లేక పోయినను. పుట్టుకతో, చాలా తెలివి కలవాడు. ఒకసారి వాడు ఊరి బయట ఉండగా వర్షము వచ్చే సూచనలు కనిపించాయి. క్షణకాలములో ఆకాశము నల్లబడి అంతలోనే వర్షము పుంజుకున్నది. చాలా కాలము వర్షము పడుతూనే ఉన్నది. కొంత సేపటికి వర్షము ఆగినది. అంతలో అక్కడికి ఒక సాధువు వచ్చినాడు. వర్షానికి వాని బట్టలు మొత్తము తడిచినవి. తడిబట్టలతో చలికి సాధువు వణికి పోసాగినాడు. వాని జోలెలో ఉన్న బట్టలు కూడా తడిసి పోయినవి. దగ్గరలో ఉన్న గ్రామానికి వెడితే ఎవరన్నా ఒక పొడి బట్ట ఇస్తారేమోనని అతను వేగముగా గ్రామము వైపు నడవ సాగినాడు. సాధువు ఊరి దగ్గరకు రాగానే ఈ కుర్రవాడు పొడిబట్టలు కట్టుకు హుషారుగా ఉల్లాసముగా ఉండడము గమనించాడు. దగ్గర్లో ఒక చెట్టు గాని నీడ కాని గుహ కానీ ఏమియును లేదు. అంత సాధువు కుర్రవానిని సమాపించి, బాబు నేను చాలా దూరము నుండి వస్తున్నాను వర్షానికి నా బట్టలు పూర్తిగా తడిచి పోయినవి. చలికి తాళ లేకుండా ఉన్నాను. ఇక్కడ కూడా వర్షము పడినట్లు ఉన్నది. మరి నీవు వర్షములో తడవ కుండా పొడి బట్టలు కట్టుకుని

ఇంత ఉల్లాసముగా ఎలా ఉన్నావు. అనగా ఆకుర్రవానికి సాధువును ఒక ఆట పట్టించాలని అనిపించింది. అది ఒక దేవరహాస్యము. చూడండి నా బట్టలు పొడిగానే ఉన్నాయి. కదా! ఇక్కడ కూడా వర్షము పడినది. అంత సాధువు ఆ దేవరహాస్యము ఏమిటి నాయనా. నాకు కూడా తెలుసు కొనాలని ఉన్నది. నేను ఇన్ని సంవత్సరాలు తపస్సు చేసి శక్తులను పొందినాను. నీవు కుర్రవాడివి అయినా వర్షములో తడవకుండా ఎలా ఉండ గలిగినావు అని అంటాడు. ఆ బాలలుడు నేను నీకు చెప్పినందు వలన నాకు ఏమిటి లాభము. అంత సాధువు చూడు నాయనా నేను తపస్సు చేసి భాగవత్ శక్తి ద్వారా పాదుకలను పొందినాను వాటిని ధరిస్తే మనము కోరుకున్న చోటికి అవి చేరుస్తాయి. నీవు నీ బట్టల రహాస్యమును చెప్పుము నేను నీకు పాదుకలను ఇస్తాను. ఆ బాలుడు ఏవి ఆ పాదుకలను నేను ఒకసారి చూడని. అనగా సాధువు తన జోలెలోనుంచి పాదుకలు తీసి ఇచ్చినాడు. బాలుడి నేను ఈ పాదుకలను ఒకసారి పరీక్షిస్తాను. అని పాదుకలను కాళ్లకు వేసుకుని ఆ రాయి దగ్గరకు పోనీ అనగా అవి బాలుని రాయి దగ్గరకు తీసుకుని పోయినాయి. తిరిగి సాధువు దగ్గరకు పోనీ అనగా సాధువు దగ్గరకు తిరిగి వచ్చినాడు. ఈ పాదుకల శక్తి నిజముగా అమోఘమయిన మహిమ కలవి. నేను ఇప్పుడు నా దేవరహాస్యము చెబుతాను ఇక ఈ పాదుకలు నావే కదా అనగా సాధువు అవును అన్నాడు. స్వామీ నేను రోజు బయట తిరుగుతూ ఉంటాను వాన రాకడ నాకు బాగా తెలుసు. వాన వచ్చే ముందు నేను ఒక చిన్న పంచ గుడ్డ ను నా మొలకు చుట్టుకుని నాచొక్కా నిక్కరు నా దగ్గర ఉన్న చిన్న మట్టి దుత్తలో పెట్టి దగ్గరలోఉన్న ఒక రాతిపై బోర్లించుతాను లోపల ఉన్న నాబట్టలు వర్షానికి తడవవు. వర్షము తగ్గిన తరువాత తుండుగుడ్డను బాగా పిండి దానితో ఒళ్ళు తుడుచుకుంటాను. ఇలా రెండు సార్లు చేస్తే ఒళ్ళు తడి ఆరి పొడిగా అవుతుంది. దుత్తలోనించి నా పొడి బట్టలు కట్టుకుంటాను తడి గుడ్డను మరలా దుత్తలో పెడతాను ఇంటికి పోయి ఆరవేసుకుంటాను. ఇదే దేవ రహాస్యము. మీరు ఈదుత్తను తీసుకుని ఉపయోగించుకునగలరు అని మట్టిదుత్తను ఇచ్చి ఇక నేను

వెడుతున్నాను. నాయింటికి పో అనగా రివ్వున ఎగిరి పోయినాడు. సాధువు ఇంత చదివి తపస్సు చేసి కూడా ఇంగిత జ్ఞానమును కోల్పోయినాను. అని వాపోయి ఊరి వైపు సాగినాడు. దీని వలన మీకు తెలిసినది ఏమి? పెద్ద ఆపదను కూడా చిన్న ఉపాయముతో దానినుండి కాపాడుకున వచ్చును. సాధువు తనదగ్గర ఉన్న పాదుకలను ఉపయోగిచుకోలేక పోయినాడు. వర్షము చినుకులు రాగానే పాదుకలు వేసుకుని దగ్గరి ఊరికిపో అని అన్న అతను వర్షానికి తడిచేవాడు కాదు. లోకజ్ఞానము లేక పాదుకలను పోగొట్టు కున్నాడు. మరి కృష్ణా ఈ ధనిష్ట పంచకాల సంగతి ఏమి శ్రావణ పూర్ణిమ రెండు రోజులే ఉన్నది. ధనిష్ఠ పంచకాలు మొదలు కాబోతున్నవి. అనగా కృష్ణుడు అన్నిటికి భగవంతుడే ఉన్నాడు. మీరు గోవులను కాయడానికి వెళ్ళండి. గోపాలకులు వెళ్లిన తరువాత రచ్చ బండ దగ్గర ఉన్న చెట్టుకు ఆనుకుని, బ్రహ్మదేవుని ప్రార్తించినాడు. అంత బ్రహ్మదేవుడు దేవాదిదేవా నీకు నా నమోవాకములు. మీరు నన్ను ఎందుకు జ్ఞాపకము చేసినారు. బ్రహ్మదేవా నీకును నా నమోవాకములు. రెండు రోజుల తరువాత ధనిష్ఠ పంచకాలు మొదలు కాబోతున్నవి. ఇదివరకు ధనిష్ఠ పంచాకాల వలన కలిగిన నష్టమును తెలిసి గొల్లపల్లెలో అందరు ఎంతో వ్యాకులత చెందుచున్నారు. అనగా బ్రహ్మదేవుడు దేవాదిదేవా నేను గొల్లపల్లెకు దగ్గరగా ఒక చెట్టును సృష్టించి ప్రాణికోటికి ఇస్తాను. దానికి "మర్రిచెట్టు" అని నామకరణము చేస్తాను. అది శాకోపశాఖలుగా విస్తరించి ఎంతో వ్యాసము కలిగి, సుమారుగా నాలుగు ఎకరాల స్థలమును ఆక్రమించి ఉంటుంది. దాని ఆకులు ఒకదానిపై ఒకటి పేర్చబడినట్లు ఉంటవి. గొడుగు లాగ పనిచేస్తవి. దానిపై పడ్డ వర్షము నీరు క్రిందకు కాకుండా, చెట్టు చుట్టు ప్రక్కలకు చేరుతుంది. చెట్టు క్రింద ఉన్నవారు కొంచము కూడా తడవరు. మీరు అందుకని ధనిష్ఠ పంచకాలు మొదలుకాక ముందు, అనగా పూర్ణమి రోజున చెట్టు క్రిందకు చేర్చు. గోవులు, గోపాలకులు, గొల్ల భామలు, యాదవులు అందరును చెట్టు క్రిందకు రావలెను. ఆరురోజులకు సరిపడు తినుభండారాలు, ధాన్యము, పశువులకు మేత, ఆరు రోజులకు ఆవులు ఇచ్చు పాలకొరకు కుండలు, దుత్తలు వంట

చెరుకు పొయ్యి రాళ్లు వండడానికి సరిపడా గిన్నెలు కుండలు, బట్టలు, మంచాలు, అన్నివిధాలా సరిపడా వస్తువులు సరంజామను. చెట్టు క్రిందకు చేర్చు. వర్షము ఆగిన తరువాత ఇళ్లను సరిచేసుకుని తిరిగి ఇళ్లలోకి వెళ్ళవచ్చును. ముందు మర్రి చెట్టు మానవాళికి ఎంతో ఉపయోగకరముగా ఉంటుంది అని మర్రి చుట్టును సృష్టించి బ్రహ్మదేవుడు సెలవు తీసుకుని వెళ్ళినాడు.

ఆ సాయంకాలము కృష్ణుడు బ్రహ్మదేవుడు చెప్పిన విధముగా అన్ని చెట్టు క్రిందకు చేర్చినాడు. యాదవులు, గోపాలకులు, గొల్లభామలు గోవులు. వాటి దూడలు ఎద్దులు, పశువుల మేత, దాణా చెట్టు క్రిందకు చేరినవి. మీరు అందరును మైనము పూసిన పంచలను కూడా తీసుకునిరండి. చెట్టు చుట్టూ ఒక కాలువ త్రవ్వండి ఆకాలువను, క్రింది వైపుగా అనగా వాలు ఉన్న దిక్కుగా కలుపుతూ కొంత దూరము వరకు తీసుక వెళ్ళండి. చెట్టుపై నుండి పడిన నీరు ఈకాలువ గుండా పారి క్రిందకు వెడుతుంది.ఆ కాలువ ద్వారా నీరు యమునానది వైపు వదలండి. వర్షము మొదలు కాగానే ఎక్కడయినా నీరు కారుతున్న అక్కడ మైనపు పంచలను కట్టి నీరు క్రిందకు రాకుండా చూడండి. అందరు మర్రి చెట్టు క్రిందకు చేరినారు. ఆ రాత్రి అందరు కంటిమీద కునుకు లేకుండా గడిపినారు. మర్నాడు ధనిష్ఠ నక్షత్రము మొదలు అయినది. వర్షము కూడా పడడము మొదలు అయినది. ఎడతెరపిపై లేకుండా కుండపోతగా పడసాగినది. కృష్ణుడు మీరు చింతించ వలదు ఈ అయిదు రోజులు ఈ మర్రి చెట్టు మనను ఆదుకుంటుంది. వంట వార్పులు అందరు కలిసి చేసుకున్నారు. వెన్నెల రాత్రులలో నెలకు ఒకసారి వంట కలిసి చేసుకునేవారు. ఈ అయిదు రోజులు రెండు పూటలకు, అందరికి సరిపడా వంట చేసుకునసాగినారు. గొల్లభామలు పాలు కాచి మట్టి దుత్తలలో పెరుగు తోడు వేసేవారు. వర్షము పుణ్యమా అని యాదవుల పిల్లలు రోజు మీగడ పెరుగుతో అన్నము తినసాగినారు. అందరు సమృద్ధిగా పెరుగు, వెన్న పాలు ఆరగించిసాగినారు. రోజు మధురలో

అమ్ముకొనడానికి వెళ్లి తమకు కొంచెము కూడా దొరకని పాడి పదార్థాలు తనివి తీరా ఆరగించి సాగినారు. అయిదు రోజులు సెలవు రోజులుగా అనిపించసాగినవి. అయిదు రోజులు రాత్రుళ్ళు, పగళ్లు గడిచినవి వర్షము ఆగినది. అందరు బయటికి వచ్చి తమ ఇళ్లను చూచుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన ఒకరికి మరొకరు సహాయము చేసుకుంటూ రెండు రోజులలో, ఇంటి పైకప్పులు, గోడలు సరి చేసినారు నేల అంత తడిగా ఉండడము వలన తాటి ఆకుల చాపలు పరచినారు. ఇళ్ళు నివాస యోగ్యము కావడానికి మరి రెండు రోజులు పడుతుంది. కనుక ఆ రెండు రోజులు కూడా మర్రి చెట్టు క్రిందనే వంటలు భోజనాలు కానిచ్చినారు. కృష్ణుడు మర్రి చెట్టుకు తన కృతజ్ఞతలను తెలుపుకున్నాడు. ఏడవ రోజు తరువాత గోకులంలో మామూలు జీవితమూ మొదలుఅయినది. తమను ధనిష్ఠ పంచకాలనుండి రక్షించిన కృష్ణుని అందరు వేనోళ్ళ పొగడ సాగిననారు. గొల్లభామలు ప్రేమతో కృష్ణునికి ముద్దులు పెట్ట సాగినారు. శ్రావణ, భాద్రపద మాసములు వర్షాకాలము వెళ్లి పోయినది ఆశ్వయుజ మాసము మొదలు అయినది. గొల్ల కన్నెపిల్లలు అంతా ఆనంద పడిపోసాగినారు. వెన్నెల రాత్రుల కోసము ఎదురు చూడసాగినారు. గొల్లపల్లెలో అందరు వెన్నెల అందాలను ఆస్వాదించడము. కృష్ణుని వేణునాదమునకు పరవశించి గొల్లభామలు నాట్యము చేయడము. కృష్ణుని చుట్టూ చేరి వివిధ రకాల నాట్యాలు ఆటలు పాటలు కేరింతలతో రాత్రుళ్ళు గడపడము అంత ఆనందమయముగా కనిపించసాగినది. గొల్లపల్లె అంతా ఉల్లాసముగా కనిపించసాగినది. ఆట పాటలతో అలసిన ఆరు బయట పొయ్యి పెట్టి పాలు వేడి చేసి, ఇళ్లలోంచి తెచ్చిన చిరుతిళ్ళను తింటూ ఎంతో సంతృప్తిని పొందేవారు.

ఒక రోజు కృష్ణుడు యాదవులందరితో కార్యక్రమమును వేరు విధముగా గడపాలని అనుకున్నాడు. కాని ఆరోజు రాత్రి గాలి విపరీతముగా వేయడము వలన ఎక్కడ చెట్టు కొమ్మలు తమపైన పడుతావోనని భయముతో జనులు ఇళ్లలోనుండి బయటకు రాలేదు ఇంటి పట్టునే ఉండి పోయినారు. ఆ రాత్రి

వెన్నెల కురిసినను ఆనందించలేకపోయినారు. మరుసటి రోజు ఉదయాన రచ్చ బండ దగ్గర చేరి, రాత్రి వీచిన గాలి వేగము గూర్చి మాట్లాడుకున సాగినారు. గొల్లభామలు మధురకు వెళ్ళినారు, గోపాలకులు గోవులను మేప సాగినారు. అంత కృష్ణుడు నిన్న రాత్రి గాలి బాగా వీచింది ఇంకా నయము అయినది గాలికి తోడు వాన లేకుండెను. వాన కూడా ఉన్న ఇళ్ల పై కప్పులు ఎగిరిపోయేవి. మనము అందరమూ ఒక పని చేయవలెను. మన వూరి చుట్టూ చెట్లను నాటవలెను. అవి దట్టముగా దడి లాగ పెరిగిన అది గాలి వేగమునకు అడ్డుకట్ట వేయును. ముఖ్యముగా వర్షాల కాలమున గాలి వాన మొదలు అయినా ఆదడి గాలి వేగమును ఆపగలదు. మనము మన ఊరికి మూడు ప్రక్కల నాలుగు వరుసలలో గుంటలను త్రవ్వుదాము. నాలుగవ వైపు యమునా నది ఉన్నది కనుక ఆ వైపు వదలివేద్దాము.

మొదటి రెండు వరుసలలో అనగా ఊరి వైపు ఉన్న వరుసలలో, పొడవుగా వేగముగా పెరిగే అవిసె, జీలుగ, దేంచ. విత్తనాలను నాటుదాము రోజు వంతుల వారీగా గుంటలలో నీళ్లు పొద్దాము. విత్తనాలు మొలచి వర్షాకాలము సమయానికి పెరిగి కొంత ఎత్తుగా అవుతవి. వాటికి అడ్డముగా చెట్లను కలుపుతూ అడ్డముగా కట్టేలను కడదాము. అప్పుడు రెండు వరుసలలో దడిగా తయారు అవుతుంది. అవతల ఉన్న గుంటలలో దేవదారు, మామిడి, తుమ్మ సరుగుడు, చింత, టేకు, రెండువందల గుంటలకు ఒకటి చొప్పున వెదురును నాటుదాము. ముందు ఉన్న గుంటలలో చెట్లు వేగముగా పెరుగుతవి. అవతల ఉన్న రెండు గుంటలలో ఉన్న చెట్లు నిదానముగా పెరుగుతవి వాటి ఆయుర్ధము ఎక్కువ. అవి నిదానముగా పెరుగుతవి. దృఢముగా ఉంటవి. ఈ నాలుగు వరుసలు పెరిగిన ఎంతటి గాలి అయినను అవి ఆపి ఇళ్లకు, కొట్టాలకు, వాటి కప్పులను నష్టపరచలేవు. అనగా యాదవులు కృష్ణా నీకు ఎంతటి అవగాహన ఉన్నది. మమ్ములను రక్షించాలని నీకు ఎంతటి తపన, తాపత్రయము ఉన్నది. నీకు మేము ఎంతో రుణపడి ఉంటాము. అనుకున్న విధముగా గుంతలు త్రవ్వి విత్తనాలు విత్తి, చెట్ల

మొక్కలను సేకరించి నాటడము జరిగినది. మన గ్రామము వైపు ఉన్న మొదటి వరుసల గుంతలు ముందు ఒక పొడుగాటి మట్టి కట్టను వేద్దాము. పై నుండి వచ్చిన నీరు ముందు ఉన్న నాలుగు వరుసల గుంటలలో నీరు ఇనికి పోతుంది ఇంకా ఎక్కువ వర్షము కురిసిన మట్టి గట్టు వర్షము నీరును ఆపుతుంది. అందువలన మన ఇళ్లలోనికి నీరు వచ్చే అవకాశము ఉండదు. నీరు గుంటలలో ఇంకి చెట్ల వేరు భాగమున చేరుతుంది కనుక చెట్లు ఏపుగా తొందరగా పెరుగుతవి. ఉబుసు పోక రచ్చబండ దగ్గర కూర్చుని కబుర్లు చెప్పే బదులుగా ఆ సమయాన్ని ఇలా ఉపయోగించుకునడము వలన యాదవులకు ఏమి కష్టము అనిపించలేదు. కార్తీక మాసము వచ్చినది. కార్తీక, మాఘ మాసపు వెన్నెల ఎక్కువ కాంతివంతముగా ఉంటుంది. వెన్నెల రాత్రులలో చల్లని గాలి వీచి మనసును శరీరాలను ఎంతో ఉత్సాహపరుస్తుంది. వెన్నెలలో ఆటపాటలతో వెన్నెల రాత్రులు ఆనందంగా గడుస్తున్నవి. బృందావనిలో రాసలీల ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. కృష్ణుడు వేణువు మ్రోగించగా గొల్లభామలు కృష్ణుని చుట్టు తిరుగుతూ నాట్యము చేయడము చూపరులకు ఆహ్లాదకరముగా, ఆనందకరముగా సమయము తెలియకుండా గడిచిపోతున్నది. ఒకరోజు నందమహారాజు మనము అందరమూ కలసి విందు చేసుకుందామని అనుకున్నప్పుడల్లా, మధుర నుండి పెద్ద వంట పాత్రలు తేవలసి ఉంటుంది. గొల్లభామలు పాల ఉత్పత్తులు మధురాలో అమ్ముతున్నటుల మనము అడవిలో పళ్ళు సేకరించి మధురలో అమ్ముదాము. ఇంకా అడవిలో దొరికే అడవి ఉత్పత్తులు అనగా తేనే, బంక సేకరించి అమ్ముదాము. వచ్చిన డబ్బును కూడ బెట్టి, ఒకచోట చేర్చి మనకు సామూహిక విందుకు కావలసిన పెద్ద వంట పాత్రలు ,మిగిలిన సరంజామ కొందాము. దానితో మాటిమాటికీ మధురకు పరుగెత్తి వలసిన అవసరము ఇక ఉండదు. పెద్ద పాత్రలు లేక ధనిష్ఠ పంచకాల సమయమున మన ఆడవారు పడ్డ ఇబ్బంది అందరకు తెలిసినదే. అంత యాదవులు అందరును, నంద మహారాజు ఆలోచనలను మెచ్చుకున్నారు. ఒక నెల శ్రమ పడగా సరిపడా ధనము చేరలేదు. మరొక నెల కష్టపడదామని, అందరు

నిర్ణయించుకున్నారు. రెండు నెలలు గడచినవి మార్గశిర మాసము వచ్చింది. సామూహిక వంటకు వంటపాత్రలు కొనడానికి కావలసిన డబ్బు సమకూరినది.. వంట పాత్రలు కొనడము కూడా జరిగినది. మంచి వెన్నెల రోజు చూచి అందరు నూతన వంటపాత్రలతో వంట చేసుకుని విందు ఆరగించడము కూడా జరిగినది. విందులో అందరు తమ కృషి ఫలించిందని ఆనందపడిపోయినారు. తరువాతి రోజు ఉదయాన పాలు పితికి కొట్టములను శుభ్రపరచి, ఆవులను మేతకై విడిచి రచ్చబండ దగ్గరకు చేరినారు. కొంత సమయము రాత్రి విందు గూర్చి చర్చ జరిగినది. తరువాత ఒకరు లేచి రెండు రోజుల క్రింద వరకు మనము అడవిలోకి పోయి పళ్ళు, తేనే, బంక సేకరించి మధురలో అమ్మినాము. వంట పాత్రలకు కావలసిన డబ్బును సంపాదించినాము. ఈ రెండు నెలలో మనకు పళ్ళు, తేనే, బంక సంపాదించడములో వాటిని మధురానగరిలో అమ్మడములో అనుభవము వచ్చింది. డబ్బు సంపాదించడము కూడా తెలిసినది. ఇక పైన కూడా మనము ఈ అనుభవమును ఉపయోగించి అదేవిధముగా పని చేసిన మన స్వంతానికి డబ్బును సంపాదించవచ్చును కదా! దానితో మనకు, మన పిల్లలకు, మన భార్యలకు మంచి బట్టలు కొనవచ్చును. మన భార్యలకు నగలు చేయించవచ్చును. వారానికి ఒకసారి మధురానగరి నుండి మిఠాయిలు తేవచ్చును. జీవితమును ఇంకా బాగా అనుభవించవచ్చును. వీటి వలన మన భార్య, పిల్లల కళ్ళలో వెలుగు చూచి ఆనంద పడిపోవచ్చును . అనగా అందరు ఆలోచనలో పడిపోయినారు. అంత మధ్యాహ్నము కావడము వలన గోపాలురు, కృష్ణుడు యమునలో స్నానాలు చేసి అన్నలు తినడానికి రచ్చబండ దగ్గరకు రాగ యాదవులు అందరును దీర్ఘ ఆలోచనలో, విచారములో మునిగి ఉండడము చూసి విషయము ఏమిటి అని అడుగగా వారు విషయము. కృష్ణునికి చెప్పినారు. అంత కృష్ణుడు ఇంత కాలానికి మీకు సమయాన్ని ఉపయోగించడము, దానివలన లాభము పొందడము తెలిసినది ఇది ఎవరు చేసినారో గాని భేషైన ఆలోచన. అలా పనిచేసిన మీకు లాభము చేకూరుతుంది. యాదవులు అందరు అడివిలోకి వెళ్ళి అడవి

ఉత్పత్తులను సేకరించు పనిలో మునిగిపోయినారు. ఇక రచ్చబండ దగ్గర సభలు, సమావేశాలు, ఉబుసు పోక కబుర్లు మూత బడిపోయినవి. ఎవరికీ కూడా మాట్లాడుకునే సమయము లేకుండా పోయినది. ఇది చూసిన నంద మహారాజు, కృష్ణుడు ఎంతో ఆనందపడినారు. మాఘమాసపు వెన్నెల రాత్రులలో బృందావనిలో అంతలా ఆనంద, ఆహ్లాదకర వాతావరణము చుట్టివేసినది. రోజు వెన్నెల రాత్రులలో కృష్ణుని వేణు గానము గోపిక నృత్యము. తరువాత రోజు రాత్రి సామూహిక వంటలు భోజనాలు గొల్ల పల్లెలో అంత ఆనందమయమే. గొల్లభామలు కొత్త బట్టలతో రోజు అలంకరించుకోవడము వలన వారి భర్తల మనసులు ఆనందముతో నిండి పోయినవి. ఇదివరకు పేరు రుచి ఎరుగని మిఠాయిలు తిని అన్ని యాదవ కుటుంబాలు సంతోషపడినవి.

అనుబంధము 7

కాళీయ మర్దన ము

యమునా నదిలో దిగువ భాగాన ఒక లోతైన మడుగు ఉన్నది. దానిని కాళీయ మడుగు అని అంటారు ఆ మడుగులో కాళీయుడు అను అఖండ విషసర్పము నివాసము ఉంటుంది. పొరబాటున అందులోకి దిగిన చేపలను, అడవి జంతువులను మరి ఏదయిన ప్రాణిని అది మ్రింగి వేస్తుంది. విషయము తెలిసిన గొల్లపిల్లలు ఎవరును ఆ మడుగు దరిదాపులలకు పోరు. గోవులు కూడా ఆవైపుకు పోకుండా జాగ్రత్త పడతారు. ఒకరోజు అనుకోకుండా బెదరిన రెండు గోవులు వేగముగా పరుగెత్తి కాళీయ మరుగున చేరినాయి. అంతే క్షణాలలో ఆ ఆవులు నీటిఅడుగున చేరినాయి. వాటి వెంట పరుగెత్తి వస్తున్నా గోపాలకులు చూస్తుండగానే ఆవులు రెండు నీట మునగడము చూచినా గోపాలకులు పెద్ద పెట్టున ఏడవ సాగినారు. వారి వెంట వస్తున్నా ఇతర గోపాలకులు వారి ఏడ్పును చూచి గోవులు నీట మునిగి పోయినవని గ్రహించారు. వారిని ఓదార్చే ప్రయత్నము చేయ సాగినారు. కొందరు పరుగెత్తి విషయము కృషునికి తెలియపరచాలని పరుగు తీసినారు. వెనక నుండి హాయిగా నడచి వస్తున్నా బలరామ,కృష్ణులు ఎందుకు పరుగెత్తి వస్తున్నారు అని అడుగగా. కాళీయ మడుగులో వారి రెండు ఆవులు మునిగి పోయినవని తెలిపినారు. విషయము వివరించమనగా మన పల్లెకు కొంత క్రింద యమునా నదిలో కాళీయ మడుగు అని ఉంటుంది. అందులో కాళీయుడు అను అఖండ విషసర్పము నివాసము ఉంటుంది. అది తన విష జ్వాలలతో నీటిని విషపూరితము చేస్తుంది. అందులో ఎవరు దిగిన నీటి అడుగునకు చేరి వానికి ఆహారము అవుతారు. ఈ రోజు మన రెండు ఆవులు బెదరి అందులోకి చేరినవి అంతే నీట మునిగి పోయినవి. మేము ఎవరమూ ఈ దరిదాపులకు రాము. అనగా బలరామ,కృష్ణులు సరే మమ్మలను అక్కడికి తీసుకొని వెళ్ళండి అనగా గోపాలకులు వారిని కాళీయ మడుగు దగ్గరకు తీసుకుని వెళ్ళినారు. కృష్ణుడు మడుగును చూచి, మీరు ఒక

పొడుగాటి నారతో అల్లిన గట్టి త్రాడును తీసుకుని రండి అనగా గోపాలకులు కొంత తడవుకు ఒక పొడుగాటి గట్టి త్రాడును తీసుకుని వచ్చినారు. కృష్ణుడు ఆ త్రాటిని తీసుకుని కాళీయ మడుగున దూకినాడు. దానికి నివ్వెరపోయిన గోపాలకులు కొందరు. విషయము యశోదా మాతకు, నంద మహారాజుకు తెలుప పరుగిడినారు. కృష్ణుడు మడుగులో దూకి విశ్రాంతి తీసుకుంటున్న కాళీయ సర్పము భార్యలను తాడుతో బంధించాడు. తాడు తమ చుట్టూగట్టిగా బిగుసుకోవడము వలన వారు గట్టి గట్టిగా కేకలు వేయసాగినారు.. వారి కేకలు విన్న కాళీయుడు వచ్చి కృష్ణుని చుట్ట బోయినాడు. అంత కృష్ణుడు నీవు నా దగ్గరకు వస్తే నేను త్రాడును మరింత గట్టిగా బిగిస్తాను దానితో నీ భార్యలు మరణిస్తారు. నీవు ఒంటరి వాడివి అయిపోతావు. ఆలోచించుకొనుము. అనగా వాడు వెనక్కితగ్గి ఇప్పుడు నేను ఏమి చేయాలి? అనగా కృష్ణుడు నీవు ఇంత కాలము ఇక్కడ జనాలను, జీవాలను బాధ పెట్టినావు. ఇప్పుడు నీ భార్యలు మరణిస్తారని అనగానే నీవు వెనక్కి తగ్గినావు. ఈ యమునా నది ఒడ్డున ఉన్న అన్ని గ్రామాల ప్రజలను భయభ్రాంతులకు లోను చేసి నావు. ఇక నీవు నిన్ను నీ భార్యలను కాపాడుకోవాలని అనుకుంటే, నేను చెప్పినట్లుగా మీరు అందరు యమునా నదిలో క్రిందకు ప్రయాణము చేసి గంగానది ద్వారా సముద్రమునకు చేరి సముద్రములో ఒక చోట నివాసము ఏర్పరచుకొండి. సముద్రపు నీరు ఉప్పగా ఉంటుంది కనుక నీ విషజ్వాలలను అవి నిర్వీర్యము చేస్తాయి. కనుక ప్రాణికోటికి నష్టము ఉండదు. సముద్రములో అనేక రకాల జీవులు, చేపలు మీకు ఆహారముగా దొరుకుతవి నీకు ఆహారము గూర్చి చింత ఉండదు. ఇక్కడి వారికి నీవలన ముక్తి దొరుకుతుంది. ప్రజల భయ భ్రాంతులు దూరము అవుతవి . అనగా కాళీయుడు కృష్ణునికి నమస్కరించి ఇంత చేసినను తనను శిక్షించకుండా క్షమించి తనకు మంచి మార్గ దర్శనము చూపినందుకు ధన్యవాదములు తెలిపి కాళీయుడు ఒకసారి నీటి పైకి వచ్చి గోకులవాసులకు నమస్కారము చేస్తున్నట్లు తల ఊపి యమునా

నది క్రింది భాగానికి బయలుదేరినాడు. కాళీయుడు యమునా నది క్రింది భాగానికి బయలుదేరి వెళ్ళడము చూచి గోకుల వాసులు ఊపిరి పీల్చుకుని తమ కష్టాలు తీరినవని సంతోషపడినారు. కాళీయుడు తన భార్యలతో సముద్రము వైపు సాగిపోయినాడు. కృష్ణుడు పైకి వచ్చి ఇక కాళీయుడు మడుగును వదలి వెళ్ళినాడని ఇంతవరకు కాళీయుడు మడుగు లోనికి క్రొత్త నీరు రాకుండా కట్టడి చేసేవాడు. రెండు మూడు రోజులలో కాళీయ మడుగులో క్రొత్త నీరు చేరి విషము నుండి దూరము అయి తియ్యగా అవుతావని, అందరు వాడుకున వచ్చునని తెలిపినాడు. కృష్ణుని యశోద అక్కున చేర్చుకుని తన కొంగుతావు వాని ఒళ్ళు అంతా తుడిచింది. గొల్ల భామలు కృష్ణునికి దిష్టి తీసినారు. కృష్ణా నీవు లేకపోతే మాకష్టాలు ఎలా తీరేవి. నీవు మా అందరిలో చిన్నవాడవు కనుక నీకు కృతజ్ఞతలు, ధన్య వాదములు తెలుపలేము. అనగా కృష్ణుడు నేను చేసినది ఏముంది మీ ప్రేమే నాకు చాలు. ఇలా అంతా సుఖమయము అయినది. మరలా పున్నమి రోజులు వచ్చినవి. పున్నము రాత్రి వేడుకలు, రాసలీలలు, కృష్ణుని మధుర వేణుగానము బృందావని వాసులందరిని ఆనందంలో ముంచి సాగినది.

అనుబంధము 8

స్నాన ఘట్టాల నిర్మాణము

ఒకరోజు ఉదయాన బలరామకృష్ణులు ఇంట్లో ఏమి తోచక యమునా నది ఒడ్డున చల్లని గాలి వీస్తుంది, మనసు కొంత ఆహ్లాదకరముగా మారవచ్చును అని యమునా నదికి బయలుదేరినారు. ఇంట్లో వెన్న తిందామని అనుకుంటే ఇంకా పెరుగు చిలకడము కాలేదు. అక్కడ చూడగా యాదవులు, గోపికలు అందరు యమునలో స్నానాలు చేసన్తూ కనిపించారు. బలరాముడు, కృష్ణుడు వారిని గమనించారు. గోపికలు స్నానాలు ముగించుకుని బట్టలు మార్చుకునడానికి ఇబ్బంది పడడము గమనించారు. ఎందుకనగా ఒకే రేవులో గొల్లభామలు, యాదవ యువకులు స్నానాలు చేస్తున్నారు. ఆడవారి ఇబ్బందిని గమనించిన కృష్ణుడు దీని కోసము ఏమన్నా చేయవలెనని అనుకున్నాడు. వారి ఇబ్బందిని తొలగించాలని అనుకున్నాడు. అలా యమునా నది ఒడ్డున నడుస్తూ మరొక యాభై గజాలు నడవగా యమునా నదిలోకి దిగడానికి వాలుగా ఉన్న గట్టు రేవులా కనిపించినది. అక్కడ కూడా స్నానాలు చేయడానికి అనుకూలముగా ఉన్నట్లు కృష్ణునికి తోచినది. విషయము అర్థము అయి బలరామకృషులు అటు, ఇటు తిరుగుతూ పరిసరాలను గమనించసాగినారు. మరొక విశేషము ఏమనగా రెండు రేవుల మధ్య ఒక ఎత్తయిన మట్టిదిబ్బ ఉన్నది. ఇలా ఆలోచిస్తూ ఇంటికి చేరినారు. వారు ఇంటికి చేరగానే యశోద మాత, రోహిణీ మాత ఎక్కడికి వెళ్ళినారు మీకోసము వెన్న తయారు అయింది. మీకోసము చూస్తే మీరు కనపడలేదు. ఇక వెన్న తినండి. వారు వెన్న తింటుండగా నంద మహారాజు అక్కడికి వచ్చినారు. కృష్ణుడు నాన్న గారు మీకు తీరిక ఉంటె మేము మీతో కొంచము మాట్లాడేది ఉన్నది. నేను కొంచెముసేపటిలో వస్తాను మీరు వెన్న తినండి. చద్ది అన్నము కూడా తిని నంద మహారాజు కొరకు ఎదురు చూడసాగినారు. అంత నంద మహారాజు వచ్చి ఇప్పుడు చెప్పండి. అనగా కృష్ణుడు మీరు మాతో యమునా నది ఒడ్డుకు రావాలి. సరే పదండి అని ముగ్గురు యమునా నది ఒడ్డుకు చేరినారు.

విషయము ఏదో ముఖ్యమయినది అనిపించి యశోదా, రోహిణి కూడా వారి వెనుక బయలుదేరినారు. వారు యమునానదికి చేరగా ఇంకను కొందరు యాదవ యువకులు స్నానాలు చేస్తూ కనిపించారు. అంత కృష్ణుడు ఇక్కడ చూచారా ఈ ఒకే రేవులో యాదవులు, యాదవ యువకులు గోపికలు స్నానాలు చేస్తారు. స్నానానంతరము గోపిలకు బట్టలు మార్చు కోవడానికి ఎంత ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకనగా మగవారు కూడా ఇక్కడే స్నానాలు చేస్తుంటారు. వారు గోపికల అందాలనే చూడాలని అనుకుంటారు. ఇంతకు ముందు నుండి కూడా ఆడవారు, మగవారు ఇక్కడే స్నానాలు చేస్తున్నారు కదా, అని నందుడు అన్నాడు. అంత కృష్ణుడు నేను అదే చెప్పాబోతున్నాను ఆడవారు మగవారు చూస్తుండగా బట్టలు మార్చుకునడానికి ఎంత ఇబ్బందికి గురి అవుతారు. అంత యశోద ఇది నిజము. మరి మనము ఏమి చేద్దాము. అనగా మనము యమునానదికి కొంచెము పైవైపుకు యాభై గజాలు నడుద్దాము. అనగా అందరు ముందుకు నడిచారు. కృష్ణుడు అక్కడ ఆగి ఇక్కడ చూడండీ, ఇక్కడ కూడా యమునా ఒడ్డు ఏటవాలుగా ఉన్నది. లోనికి సుఖముగా దిగడానికి వీలుగా కూడా ఉన్నది. ఈ రెండు రేవుల మధ్య ఎత్తయిన మట్టి దిబ్బ కూడా ఉన్నది. నేను చెప్పేది ఏమంటే ఈ రెండు రేవులో మొదటి అనగా పాత రేవులో ఆడవారు ఈకొత్త రేవులో మగవారు స్నానాలు చేసే విధముగా మనము యాదవులకు నచ్చ చెప్పాలి. దానివలన ఆడవారికి కలుగుతున్న ఇబ్బంది దూరము అవుతుంది. ఆతరువాత ఇప్పుడు ఎండాకాలం యమునలో నీరు అంతగా ఉండదు. మనము బండ్లలో రాళ్లు జమకూర్చి రెండు రేవులలోకి తరలించాలి. రెండు రేవులలో పైనుండి నీటి వరకు రాళ్లతో మెట్లు కట్టాలి. అప్పుడు ఏ కాలంలొ అయినను యమునలో స్నానాలు చేయడానికి అసౌకర్యముగా ఉండదు. యమునా నదిలో కూడా ఇసుక వరకు రాళ్లతో పళ్ళెము కట్టవలెను. ఒడ్డు నుండి నీటి వరకు కాలికి మట్టి అంటకుండా నదిలో దిగి సుఖముగా స్నానాలు చేయవచ్చును. ఆడవారి రేవులో క్రింది రెండు మెట్లు వదలి రెండు గజముల పొడవు వెడల్పుతో రాళ్లు నేలపై పరచి చుట్టూ తాటి ఆకుల చాపలను

కట్టిన ఆడవారు ఆగదిలో బట్టలు మార్చుకుంటారు. ఆ గదులలో వెదురు బొంగులతో మూడు దిక్కులా అరలను కట్టిన ఆడవారు ఆ అరలలో తమ బట్టలు పెట్టుకుని స్నానము తరువాత మార్చుకుంటారు. వారి ఇబ్బంది దూరము అవుతుంది. మగవారు రెండవ రేవులో స్నానాలు చేస్తారు కనుక వారికి కూడా ఏమి ఇబ్బంది ఉండదు. రెండు రేవుల మధ్య ఉన్న మట్టి దిబ్బ పైన చెట్లెను నాటుదాము . దానితో ఇతరులు చూస్తున్నారనే బాధలేకుండా హాయిగా స్నానాలు చేస్తారు. అప్పుడు ఆడవారికి వారి ఇబ్బందులు పూర్తిగా తొలగి మరింత సంతృప్తి కలుగును. ఇది నా ఆలోచన. అంత నంద మహారాజు ఇది చాలా బాగున్నది మేము కూడా ఒకటి రెండు సార్లు స్నానానికి వచ్చినప్పుడు ఆడవారు బట్టలు మార్చుకొనుటకు చాలా బాధ పడడము నేను గమనించినాను. నేను ఈ రోజే సాయంకాలము యాదవులందరిని సమావేశపరచి, విషయము వారికి తెలిపి రాళ్లను సేకరించే పనిమీద ఉందాము రెండు రేవులో ఆడవారు మొదటి రేవులో మగవారు రెండవ రేవులో స్నానాలు చేయుడము వలన వారి ఇబ్బందులు తొలగిపోతవి. వారు హాయిగా స్నానాలు చేసుకున్నవచ్చును అని తెలుపగా యాదవులు అందరును సమ్మతించారు. మరుసటి రోజు నుండి రాళ్లు సేకరించడము మొదలు పెట్టినారు కొందరు సేకరించిన రాళ్లను యమునా ఒడ్డుకు బండ్లలో చేరవేయ సాగినారు. మరి కొందరు మట్టిని త్రవ్వి మెట్లలాగా చేసినారు. రాళ్ల సేకరణ కాగానే ఆ రాళ్లను మెట్లపై తాపడము మొదలు పెట్టినారు. వారము తిరిగే సరికి రెండు స్నాన ఘట్టాలు సిద్దము అయినవి. ఇదివరకు చెట్లు నాటిన అనుభవము ఉన్నందున రెండు స్నానఘట్టాల మధ్య ఉన్న మట్టి దిబ్బ పైన చెట్లను నాటినారు. మగవారు,ఆడవారు వేరు వేరుగా తమతమ రేవులో స్నానాలు చేయసాగినారు. బృందావనములో మరొకసారి ఆనందము పెల్లుబికినది. అంత నంద మహారాజు యాదవులందరితో ఈ రోజు రాత్రి నేను స్నానరేవులు పూర్తి అయిన సందర్భమున నావైపునుండి గొల్లపల్లెలో అందరికి విందు ఇస్తున్నాను. యాదవులందరు నందుని పొగడినారు. గోపికలు కృష్ణుని దగ్గరకు తీసుకుని ముద్దాడినారు.

అనుబంధము 9

రాస లీలలు

శ్రీ కృష్ణపరమాత్మ రాసలీలలు అర్థము చేసుకునడము మానవ మాత్రులకు అంత సులభము కాదు. కృష్ణునిపైన అపారమైన, నిశ్చలమైన అనిర్వచనీయమైన ప్రేమ, భక్తి, అనుబంధము, మానసా, వాచా, కర్మణః, ఉంటే తప్ప అది సాధ్యము కాదు. ప్రశ్నించనంతటి నిశ్చల భక్తి మాత్రమే శ్రీ కృష్ణుని రాసలీలలను అర్థము చేసుకునగలదు. భౌతికమైన వ్యాఖ్యలు, అనుమానాలకు తావివ్వకుండా అంతా కృష్ణమయమే. అనే మనసంతా నిండిన అనిర్వచనీయమైన మనసుతత్వమే కృష్ణభక్తిని, రాసలీలల మర్మాన్ని అర్థము చేసుకునగలదు. అందుకు పూర్వ జన్మ, జన్మ, జన్మల అనుబంధము. మరి భక్తితత్పరత అవసరము. ఆశ్వయుజ మాసములో వెన్నెల రాత్రులతో మొదలు అయి కార్తీక, మాఘము, పుష్య మాసము అను నాలుగు నెలలు వెన్నెల రాత్రులు వ్యాపించి ఉన్నవి పున్నమి రాత్రులు ఎప్పుడు వస్తవో అని గోపికలు, గొల్లభామలు, గొల్లకన్నెలు మనసంతా భక్తిని పులుముకుని ఎదురు చూచేవారు. కృష్ణునితో బాటు యాదవ యువకులు కూడా రాసాలీలలో పాల్గొనేవారు. వారు వారి ప్రేమికులతో కలిసి నృత్యము చేసేవారు. వారు కూడా తమ ప్రేమికులతో తన్మయత్వమును పొందేవారు. ఇతర గోపికలతో పాటు వారు కూడా తమ ప్రియురాళ్లతో ఈ లోకాన్ని దాటి తెలియని మనః స్థాయికి చేరుకునే వారు. పరమాత్మ రాధా, మరి అష్టసఖులతో తన రాసలీలలో మునిగి ఉన్నప్పుడు వారు ఏవో తెలియని అవినాభావ సంభందములేని లోకాలకు చేరి పోయే వారు. ప్రతి ఒక్కరు తానూ తనముందు కృష్ణుడు మాత్రమే ఉన్నాడనే భావముతో అనుభూతిని చెందేవారు. ప్రతి ఒక్కరికి రాధ గాని ఇతర సఖులు గాని ఉన్నట్లు కనిపించేది కాదు. ప్రతి ఒక్కరు తాము ఇద్దరు మాత్రమే ఆవృత్తములో మరెవరు లేనట్లుగా అనుభూతిని పొందేవారు. వారి ప్రేమ భాషకు గాని, భావాలకు గాని, మనః తరంగాలకు గాని, అందనంత

పైస్థాయిలో ఉండేది. ప్రతి ఒక్కరు ఇదే అభిప్రాయముతో, అనుభూతికి లోను అయ్యేవారు. రాత్రంతా ఇలా రాసలీలలతో గడచిన తరువాత తెల్లవారు జామున ఎవరో లేపినట్లు అందులోంచి బయటపడి తమ ఇళ్లకు బయలు దేరుకుని ఒళ్ళు తెలియకుండా నిద్ర పోయేవారు. ఏ కవిగాని, పండితుడు గాని, గాయకుడు గాని, వారి మానసికస్థితిని, సంఘటనలను వర్ణించే స్థితికి చేరుకోలేదు. ఒక జాము నిద్ర పోయి లేవగానే అలసట అంత తీరినట్లు అనుభూతిని చెందేవారు. ఉదయాన యాదవులు గోవుల పనిని, గోపికలు పెరుగు చిలికి వెన్న తీసి పాలు, పెరుగు, వెన్న కుండలలో పోసి తలపై ఎత్తుకుని మధురలో అమ్మడానికి బయలుదేరేవారు. కొంత వెన్నను తీసి దుత్తలలో పెట్టి ఉట్ల పై ఉంచి కృష్ణునికి, వాని పరివారము కొరకు పెట్టెవారు. ఈ రాసలీలలు ఆమవాస్య చీకటి రాత్రులు వచ్చే వరకు. కొనసాగేవి. అమావాస్య చీకటి రోజులు రాగానే బృందావనములో నిర్లిప్తత ఆవహించేది. అమావాస్య రాత్రులలో రాసాలీలల అనుభవాలను నెమరు వేసుకుని ఆనందపడిపోయేవారు. రాసలీలల అనుభవాలు ఆనందడోలికలలో ముంచెత్తేవి. బృందావనిలో రాసలీలల సమాచారం మధురానగరికి కూడా ప్రాకింది. కొందరు మధురా నగరవాసులు కూడా వెన్నెల రాత్రులు బృందావనికి వచ్చి నృత్యములో పాల్గొనడము మొదలు పెట్టినారు.

ఇలా ఒకటి రెండు సంవత్సరాలు గడిచినవి బలరామకృష్ణులు యుక్త వయసుకు రాదొడగినారు. మధురలో కంస మహారాజు భయము రోజు రోజుకు అధికము కాసాగినది. తన చావు దగ్గర పడుతున్నది అను అనుమానము, సందేహము, కలవర పెట్టసాగినది.

అనుబంధము 10

కంస మహారాజు ప్రణాళిక

ఇలా ఉండగా ఒకరోజు కంసుడు చింతాక్రాంతుడయి సింహాసనముపై కూర్చుని శూన్యములోకి చూస్తున్నాడు. దేవఋషి నారదుల వారు కంసుని మందిరానికి వచ్చినాడు. కంసుడు నారదుల వారికి వందనములు ఆచరించి ఆసీనులు కమ్మని విజ్ఞాపన చేయగా నారదుల వారు ఆసనమును గ్రహించి కంస రాజేంద్ర నీవు చాలా చింతాక్రాంతుడవు అయినట్లు నీ ముఖకవళికలు చెబుతున్నవి. కారణము ఏమి?అనగా కంసుడు నారద మహాఋషి తమకు తెలియనిది ఏమున్నది. తమరు త్రికాలజ్ఞులు గోకులంలో కృష్ణుడు రోజురోజుకు పెరిగి పెద్దవాడు అవుతున్నాడు. నేను ఎందరు బలశాలులు అయిన వారిని పంపిన కృష్ణుడు వారందరిని మట్టుపెట్టినాడు. కొందరిని వాడు ఎలా చంపినాడు అనేది కూడా తెలియదు, కానీ నా ఉద్యానవనమున ఉన్న అంటుడి విగ్రహము చూచినప్పుడల్లా నావ్యాకులత పెరిగిపోతున్నది. ఇదివరకు కూడా తమరు దేవకీ ఎనిమిదవ సంతానమును గూర్చి వివరించి, నాకు దిశానిర్దేశనమును చేసినారు. ఇప్పుడు కూడా నాకు సరి అయిన దారిని చూపించమని నా ప్రార్థన. అంత నారదుల వారు కంస రాజేంద్ర ఇంత వరకు నీవు కృష్ణుని సంహరించుటకు నీ సేవకులను, స్నేహితులను, హితోభిలాషులను ఆశ్రయించి ఓడిపోయినావు. నీవు ఏంతో బుద్ధిశాలివి బలవంతుడవు. ధైర్యశాలివి. అయినను ఇలా ఎందుకు ఆలోచించలేదు. ఇతరులపై ఆధారపడి భంగపడినావు. నీవే కృష్ణుని ఎందుకు చంప పూనుకొనలేదు. అలా చేసిన నీవు ఇన్ని రోజులు మనస్తాపమున పొందే వాడివి కాదు. నీ కార్యము సులభము అయి పోయేది. గోటితో పోయే దానికి ఎన్నో గొడ్డళ్లను ఉపయోగించినావు. భంగ పడినావు. నా సలహా ఏమంటే నీకున్న బలము, బుద్ధి, చాతుర్యము కూడా ఎక్కువే కనుక నీవు కృష్ణుని మధురానగరికి పిలిచి ఇక్కడే వానిని సంహరించిన నీ బాధలు శాశ్వతముగా తీరిపోతవి. నీవు చిరంజీవివి అవుతావు. అనగా కంసుడు

అవునవును నాకు ఇంతవరకు ఈ ఆలోచన రాలేదు. నారద మహాఋషి ఇదివరకు లాగా నీవు నాకు మార్గదర్శనము, దిశా నిర్దేశనమును చేసినందుకు నా ధన్యవాదములు. కానీ నా సందేహము ఏమంటే కృష్ణుడు నేను పిలిస్తే వస్తాడా? యాదవులు నంద మహారాజు వానిని రానిస్తారా? అని కంస మహారాజు తన సందేహమును వెలిబుచ్చగా నారదుడు అందుకు నేను నీకు తగిన ఉపాయమును చెబుతాను అని అన్నాడు. నీవు ధనుర్యాగము అను యాగమును మొదలు పెట్టుచున్నాననీ ప్రకటించుము. ఆయాగము కొరకు కృష్ణుని, యాదవులందరిని ఆహ్వానించుము . కృష్ణుని వెంట బెట్టుక రావడానికి నీ దగ్గర ఉన్న కృష్ణ భక్తుడు అక్రూరుని పంపుము. అతను కృష్ణుని భక్తుడు ఈ విషయము కృష్ణునికి కూడా అవగతము. కనుక కృష్ణుడు, అతని వెంట మధురకు తప్పక వస్తాడు. నేను నీకు ప్రణాళిక వివరముగా తెలిపినాను. ఇక ప్రణాళికను సిద్ధము చేసుకొనుము. అని నారద మహాఋషి సెలవు తీసుకుని వెళ్ళిపోయినాడు.

అనుబంధము 11

కంస మహారాజు జన్మ రహస్యము

కంస మహారాజు రాజు ఉగ్రసేనుని కుమారుడు. వాని తల్లి పద్మావతి. కంసుడు తన అనుచరుడైన చాణూరుని సలహా మేరకు మగధ రాజైన జరాసంధుని కూతుళ్లను ఇద్దరినీ వివాహము చేసుకున్నాడు. వారి పేర్లు అస్థ, ప్రతాపని. కంసుడు రాజు ఉగ్రసేనునికి మరి రాణి పద్మావతికి పుట్టిన కుమారుడు కాడు. ఒకరోజు ఉద్యానవనములో విహరిస్తున్న రాణి పద్మావతికి రాజు ఉగ్రసేనుని పట్ల ప్రేమ ఉద్భవించినది. అదే సమయములో కాకతాళీయముగా ఆకాశములో పైన వెడుతున్న ఒక గంధర్వుడు రాణి పద్మావతి మనసులోని ఆలోచనలను పసి కట్టిన గంధర్వుడు తనకు తానుగా ఉగ్రసేనుని రూపము దాల్చి ఆమెతో సంభోగించినాడు. రతి కార్యము పూర్తి అయిన తరువాత రాణి పద్మావతి తనతో సంభోగించినది రాజు ఉగ్ర సేనుడు కాదని మరెవరో అని తెలుసుకున్నది. అంత గంధర్వుడు తన నిజ రూపము దాల్చి రాణి పద్మావతితో నీకు పుట్టబోయే కుమారుడు గంధర్వ , మరి మనుష్య గుణాలను కలిగి ఉంటాడని అతను చాలా బలశాలి అవుతాడని అనగా రాణి పద్మావతి తన గర్భమును పడగొట్టుకోవాలని ప్రయత్నము చేయగా గంధర్వుడు వారించాడు. గర్భము పడగొట్టుకోవాలని రాక్షసత్వముగా ప్రయత్నించినందు వలన ఆమె కుమారుడు రాక్షస గుణాలను కలిగి ఉంటాడని గంధర్వుడు చెప్పినాడు. ఎంత ప్రయత్నించినను గర్భము విచ్ఛిన్నము కాదని గంధర్వుడు చెప్పినాడు. కంసుడు పూర్వ జన్మములో కాలనేమి అను రాక్షసుడు మహావిష్ణువుచే అంత మొందించబడినాడు. చిన్నప్పటి నుండే యాదవవీరులు కంసునికి యుద్ధవిద్యలలో శిక్షణ ఇచ్చినారు. రాజు జరాసంధుడు మధురపై దండెత్తి రాగా కంసుడు ఒక్కడే ఒంటరిగా జరాసంధుని సైన్యాన్ని ఓడించాడు. దానితో జరాసంధుడు ముచ్చటపడి తన ఇద్దరు కూతుళ్లను కంసునికి ఇచ్చి వివాహము జరిపించాడు. వివాహము తరువాత తనకు రాజ్యము కట్ట బెట్టి వానప్రస్థ ఆశ్రమమును స్వీకరించమని తండ్రి ఉగ్రసేనుని కోరినాడు. ఉగ్రసేనుడు నిరాకరించగా

కంసుడు రాజు ఉగ్రసేనుని పదవీచ్యుతుని చేసి తనకు తానుగా రాజుగా ప్రకటించుకొని తల్లిదండ్రులను చెరసాలలో వేసినాడు. రాజు అయిన తరువాత కంసుని అరాచకాలకు కొదువలేదు.

దేవఋషి నారదుని సలహా మేరకు కంసుడు తన దగ్గర ఉన్న శివ ధనస్సు పేరున ధనుర్యాగమును మొదలు పెట్ట తలచి రాజప్రసాదమునకు ముందు ఒక మండపమును నిర్మించి దానిలో ఒక శకటముపై రాజ్య ప్రజలు దర్శించే విధముగా ఉంచి ప్రజలను అనుమతించినాడు. అంత వరకు రాజా కుటుంబీకులకు మరి రాజా ప్రముఖులకు ముఖ్యసేవకులకు మాత్రమే దర్శించుకునే అనుమతి కలిగిన శివ ధనస్సు అందరికి దర్శించుకునే అవకాశమును రాజు కల్పించాడు. ప్రజలందరును ధనస్సును దర్శించి ప్రదక్షణము చేసి అక్కడ ఉంచిన పూలు అర్పించి తమ శ్రద్ధను వ్యక్తము చేసినారు.

యాదవ రాజు వసుదేవుడు కంసుని స్నేహితుడు. తన చెల్లెలు దేవకీ అనిన కంసునికి అపారప్రేమ. దేవకీని వసుదేవునికి ఇచ్చి వివాహము జరిపించి వారిని మధురానగరి వీధులలో త్రిప్పడానికి కంసుడు స్వయముగా వారు కూర్చున్న రథమును త్రోలసాగినాడు. అంత ఆకాశవాణి దేవకీ గర్భమున పుట్టిన ఎనిమిదవ సంతానము వాని చావుకు కారణము కాగలదని తెలుపగా, కంసుడు దేవకీని వధించబోయినాడు. అంత వసుదేవుడు అడ్డుపడి దేవకీ ఎనిమిదవ సంతానమును నీకు ఇస్తాను నీవు వానిని వధించి చిరంజీవివి కావచ్చును అనగా, కంసుడు వసుదేవుని మాటమీద నమ్మకంతో దేవకీని చంపకుండా విడిచాడు కానీ వారిద్దరిని కారాగారంలో వేసినాడు. వసుదేవునికి ఇంతకు ముందు కూడా పెళ్లి అయినది. వారు రోహిణి, భద్రా, మధిర అను ముగ్గురు భార్యలు.

కంసుడు దేవకీ వసుదేవులకు చెరసాలలో బంధించినను వసుదేవుని భార్యలను చెరసాలలోవారిని చూడడానికి అనుమతిని ఇచ్చినాడు. ఆకారణముననే దేవకీ వసుదేవుల ఏడవ సంతానమును ఇతరులకి అనుమానము రాకుండా రోహిణి గర్భమున ప్రవేశ పెట్టబడినది ఆ గర్భమే

పెరిగి బలరాముడుగా జన్మించినాడు. కంసుని దుర్మార్గతనము తెలిసిన వసుదేవుడు తన ముగ్గురు భార్యాలను గోకులమున ఉంచాడు. మరొక కథనం ప్రకారము వసుదేవునికి పదహారు మంది భార్యలు ఉన్నారంటారు. కానీ వారి పేర్లు వివరాలు పూర్తిగా తెలియవు. కానీ ఈ ముగ్గురు గూర్చి వారి పేర్లు తెలుపబడినవి.

కంస మహారాజు ధనుర్యాగము తలపెట్టే ముందు తన మంత్రివర్గ సహచరులతో అన్ని వివరాలు విపులముగా చర్చించబడినవి.

కృష్ణబలరాములు మధురకు తీసుకుని వచ్చిన తరువాత వారిని ఎలా సంహరించాలనే విషయము కూడా చర్చించబడినది. ధనుర్యాగ నిర్వహణమును గూర్చి అడుగడుగునా తీసుకొనవలసిన జాగ్రత్తల గూర్చి చర్చ సాగినది. శివధనస్సు ఉన్న శకటం మండపములో ఉంచి దాని చుటూ ట్టశకటమునకు గజము దూరమున గజము అంతరము కలిగి గజమున్నర ఎత్తుగల ఇనుపస్థంభాలు పాతి ఆస్థంభాలను కలుపుతూ లోహపు గొలుసులుతో కంచె ఏర్పాటు చేయబడినది ప్రజలు ఎవరును శకటం దగ్గరకుగాని ధనస్సు దగ్గరకుగాని పోవీలుకాకుండా చూడబడినది. సైనికులతో పగలు రాత్రి కాపలా ఏర్పాటు చేయబడినది. కొందరు ఉత్సాహవంతులైన పౌరులు ధనుస్సును దర్శనానంతరము ప్రసాద వితరణ కూడా చేసినారు. ఇలా ధనస్సు చుట్టూ కోలాహలంగా ఉండేది. ఇక యజ్ఞశాలలో పదహారు హోమకుండములు ఏర్పాటు చేయబడినవి. రుత్వికులు కూడా నిర్ణయించబడినారు. కంసుని మంత్రి వర్గ సహచరులలో ఒకడు, మహారాజా మనము బలరామకృష్ణులను తీసుకుని రావడానికి అక్రూరుని పంపుదామని అనుకున్నాము. కానీ వారు రావచ్చును, రాకను పోవచ్చును. అందువలన మనము బలరామకృష్ణులతోబాటు గోకులంలో యాదవులందరికి యజ్ఞము చూడడానికి ఆహ్వానిద్దాము. దానితో యాదవులకు ఏవిధమైన అనుమానము రాదు. బలరామకృష్ణులకొరకు తమరు రథమును ఇచ్చి అక్రూరుని పంపిన వారు, వారితోబాటు యాదవులు అందరు మధురకు రాగలరు. మంత్రివర్గ సమావేశములో నిర్ణయించిన విధముగా, మరి దేవఋషి నారుదలవారి

సూచన మేరకు కంసుడు అక్రూరుని పిలిచి నీవు ఈ నూతన రథమును తీసుకుని బృందావనానికి వెళ్లి బలరామ,కృష్ణులను ధనుర్యాగానికి మధురకు తీసుకుని రావలెను. అనగా అక్రూరుడు ఇది ఏమి నాభాగ్యము. మహారాజా నేను తమ ఆజ్ఞను శిరసావహించి బృందావనానికి వెళ్లి బలరామకృష్ణులను తోడుకొని వస్తాను. మరొక సంగతి నీవు యాదులు,యాదవ ప్రముఖులు అందరిని యాగము చూడడానికి రమ్మని నావైపునుండి ఆహ్వానించవలెను. మంత్రి వర్గ సహచరులలో మరొకరు మహారాజా నా సలహా ఏమనగా తమరు బలరామకృష్ణులను మల్లయుద్ధమును చేయుటకు చాణూర, ముష్టికులను ఉపయోగించదలచెనని తెలిసినది. నాసలహా ఏమనగా చాణూర, ముష్టికుడు తమరి సేవకులు బలవంతులు. క్రూరులు. కానీ మానవ మాత్రులు. వారు బలరామకృష్ణులను చూచి చిన్న పిల్లలు అనుకుని వారిలో మానవ సహజమైన దయ బయటకు వచ్చే అవకాశమును మనము కాదని అనలేము. అతుల బలవంతులు అయి కూడా వారు ఆపిల్లలను మట్టు పెట్టలేక పోవచ్చును . కనుక నా పూర్తి ప్రణాళిక ఏమనగా మనము త్వరగా క్షణాల మీద తయారు ఆయె కటకటాలను సిద్ధము చేయవలెను. బలరామకృష్ణులు యజ్ఞ వాటికకు యాదులందరితో కలిసి వస్తాడు. యజ్ఞ వాటిక ముందు ఉన్న మైదానములో వారు ప్రవేశించగానే మన సైనికులు వారిని రానిచ్చి వెనుకగా వస్తున్న యాదవులను కొంచము ఆపుతారు బలరామకృష్ణులు కొంచము ముందుకు రాగానే క్షణాలలో వేరొక జట్టుగా ఉన్న మనసైనికులు వారి చుట్టూ కటకటాల పంజరమును పేర్చుతారు. బలరామకృష్ణులు అందులో బందీలు అవుతారు. యాదవులు ఆ పంజరము చుట్టూ తిరుగుతూ హాహాకారాలు చేస్తారు. మనము అంతకు ముందు మన జంతు ప్రదర్శనశాలలో ఉన్న రెండు సింహాలకు రెండు రోజులుగా తిండి పెట్టకుండా ఉంచుతాము. వాటిని బలరామకృష్ణులు ఉన్న పంజరంలోకి వదులుతాము. వాటికి మానసిక శక్తి ఉండదు కనుక అవి బలరామకృష్ణులు పైపడి చంపి తమ ఆకలిని తీర్చుకుంటవి. అనగా కంస మహారాజు నీ ఆలోచనలో కొంత పస ఉన్నది. మనము ఆవిధముగా చేద్దాము. అంత కంస మహారాజు అక్రూరుని పిలిచి నీకు తెలుసు గదా

నేను ధనుర్యాగమును తలపెట్టినాను. అందుకు గాను నేను నంద మాహారాజు మరి యాదవ ప్రముఖులను మరి బృందావనంలో ఉన్న యాదవులందరిని యాగమునకు ఆహ్వానించదలచినాను. వారితో బాటు బలరామకృష్ణులను కూడా పిలువ దలచుకున్నాను. నీవు నా తరపున బృందావనమునకు పోయి వారినందరిని ఆహ్వానించవలెను. మరి నీవు ఒక రథమును తీసుకుని వెళ్ళి పిల్లలు ఇద్దరినీ రథములో తీసుకుని రాగలవు. అనగా అక్రూరుడు మహారాజా నాది ఏమి భాగ్యము. తమకు ఈవిధముగా ఉపయోగపడుతున్నందుకు నాకు ఆనందముగా ఉన్నది. అని రాజాజ్ఞను తీసుకుని గోకులంవైపు రథము తీసుకుని గోకులం వైపు బయలుదేరినాడు. అక్రూరుడు గోకులమునకు చేరి నంద మహారాజును దర్శించుకుని కంస మహారాజు ఆహ్వానమును తెలిపినాడు. సాయంకాలము బలరామకృష్ణులు ఇంటికి రాగానే విషయము తెలిపినాడు. పిల్లలు ఇద్దరును అక్రూరునికి పాదాభివందనము చేసినారు. అక్రూరుడు బలరామకృష్ణులను దర్శించి తన జన్మ ధన్యమయిందిగా భావించాడు. నంద మహారాజు సాయంకాలము యాదవులందర్నీ రచ్చ బండ దగ్గర సమావేశపరచినాడు. అంత అక్రూరుడు అందరిని ఉద్దేశించి కంస మహారాజు వారినందరిని ధనుర్యాగమునకు రావాలని తన ద్వారా ఆహ్వానమును పంపినాడని యాదవులందరు యాగములో పాల్గొనాలని కంస మహారాజు కోరిక, ఆజ్ఞ అని విన్నవించాడు. తాను బలరామకృష్ణులను రాజు పంపిన రథముపై మధురకు తీసుకుని వెడతానని, యాదవులందరు తమతమ వాహనాలపై మధురకు చేరాలని అన్నాడు. బాలరామకృష్ణులు మధురకు వెడుతున్నారని మరలా తిరిగి వస్తారో రారో అని గొల్లభామలు, గోపికలు, గొల్లకన్నెలు చింతించసాగినారు. ఆరాత్రి తెల్లవారు వరకు రాసలీలల్లో కృష్ణుడు వేణుగానము చేయగా అందరు తనివి తీరా నాట్యము చేసినారు. అలా రెండు రోజులు గడచినవి. రెండవరోజు అందరి హృదయాలు బరువెక్కినవి. కృష్ణుడు దూరము అయిపోతున్నాడనే ఆలోచనలో మునిగి పోయినారు. ఇక రాధ మనసు వర్ణించ శక్యము కాదు. కృష్ణుడు అందరిని ఓదార్చి నేను మధురలో యజ్ఞము చూచే నిమిత్తము వెడుతున్నాను. గోకులంలో యాదవులు అందరు కూడా మధురకు

వస్తున్నారు. కనుక మీరు ఇంతగా చింతించ అవసరము లేదు. అంత గోపికలు నీవు పుట్టినప్పటి నుండి గోకులమును వదలి పోలేదు. నీ లీలలతో మమ్మలను రక్షించినావు. నిన్ను వదలి ఇప్పటి వరకు ఒక్క క్షణము ఉండలేదు. యజ్ఞము తరువాత నేను యాదవులందరు తిరిగి వస్తాము మీరు చింతించవలదు. ఒక క్షణము నీవు కనిపించకపోతే మేము పడే అవస్థ అంత ఇంతా కాదు. నీవు మధురకు వెడుతున్నావనే ఆలోచనే మమ్మలను క్రుంగతీస్తున్నది. నేను తప్పక వస్తాను మీరు నిశ్చింతగా ఉండండి. అని కృష్ణుడు అందరికి భరోసా ఇచ్చినాడు. మరుసటి రోజు అందరి దగ్గర వీడ్కోలు తీసుకుని గొల్లభామల కళ్ళలో నీరు తిరుగుతుండగా బలరామకృష్ణులు రథము ఎక్కి అక్రూరునితో మధురకు బయలుదేరినారు. యాదవ వీరులంతా వారి వెనుక మధురకు బయలుదేరినారు. మధురకు చేరగానే అక్రూరుడు వారిని తన ఇంటికి రావలసినదిగా ఆహ్వానించాడు. కృష్ణుడు అది సరి అయినది కాదు. మమ్ములను తీసుకుని రావడానికి దూతగా వచ్చినారు. కనుక మేము మీ ఇంట్లో ఉండలేము. మేము మిగితా యాదవులతో కలసి విడిది కేంద్రాలలో వారితోబాటు ఉంటాము. మీరు మమ్ములను విడిది గృహము వద్ద దింపమని అనగా అందరును విడిది గృహాలకు చేరి విశ్రాంతి తీసుకున్నారు.

మరుసటి రోజు ఉదయాన కాలకృత్యములు తీర్చుకుని స్నానజపాదులు చేసి యాగశాలకు బయలుదేరినారు. దారిలో బలరామకృష్ణులు రాజు కొరకు తీసుకుని వెడుతున్న పూలదండలను తీసుకుని వేసుకున్నారు. గంధము పూసుకున్నారు. పూలదండాలు తీసుకుని వెడుతున్న కన్య చాలా అంద మయినది కానీ కీళ్ల వాతముతో సరిగా నడవ లేక తన అందమంతా కోల్పోయినది. కృష్ణుడు ఆమె భుజాలను పట్టి లేపి తన శక్తిని ధారపోసి ఆమె వాతాన్ని కుదిర్చినాడు. అంత ఆమె నిటారుగా నిలబడి ఏంతో అందమయిన కన్యగా కనబడసాగినది. ఆమె దగ్గర ఉన్న పూల దండలలో ఒకటి తాను మేడలో వేసుకుని మరొక దండ బలరాముని మేడలో వేసినాడు. బలరామకృష్ణులు నడచి వెడుతున్నారని తెలిసి నగర ప్రజలు దారికి ఇరు

వైపులా బారులు తీరినారు.

ధనుర్యాగమునకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయబడినవి. అందుకు గాను పదహారు యజ్ఞకుండములు ఏర్పాటు చేయబడినవి. ప్రతి యజ్ఞ కుండము ముందు రుత్వికులు మంత్రాలు చదువుతూ హవిస్సును అర్పించు చున్నారు. యాగశాల వాతావరణము ఎంతో గంభీరంగా ఉన్నది మంత్రాలతో, మంత్రం ఉచ్చారంతో ఎంతో పవిత్రముగా కనబడుచున్నది.

ముందుగా చేసిన ప్రణాళిక ప్రకారము బలరామకృష్ణులు యజ్ఞ వాటిక ముందున్న విశాలమైన మైదానమునకు రాగానే సైనికులు వారిని ముందుకు పోనిచ్చి యాదవులను ఆపినారు.

క్షణాలలో బలరామకృష్ణులు చుట్టూ కటకటాల పంజరము ఏర్పర్చబడినది యాదవులందరు కటకటాల పంజరం చుట్టూ తిరుగుతూ హాహాకారాలు చేయసాగినారు. ముందుగా అక్కడికి తేబడిన బోనులలో ఉంచిన సింహాలను వదిలినారు. బలరామకృష్ణులు వాటిని దగ్గరకు రానిచ్చి ఒక్కసారిగా వాటి వీపులపైకి ఎగిరి తమ బలమును సంధించగా సింహాలు రెండును వెన్నెముక విరిగి కూలబడిపోయి మరణించినవి. దానితోసైనికులు పరుగులు తీసినారు సైనికులు పారిపోగానే యాదవులు సింహపు బోనులను ప్రక్కకు జరుపగా ఆ కిటికీల గుండా కటకటాల పంజరం నుండి బయటపడినారు.

బలరామకృష్ణులు యజ్ఞ వాటికకు పోయి అక్కడ ఉన్న ధనస్సుకు నమస్కరించి ప్రదక్షణము చేసి అక్కడ ఉంచిన పూలను శ్రద్ధగా ధనస్సుకు సమర్పించి సైనికులు వారిస్తున్నా వినక కృష్ణుడు శకటం దగ్గరికి పోయి ధనస్సును ఎక్కుపెట్టి విరిచి వేసినాడు. ధనస్సు విరిగిన ధ్వని ఫెళ,ఫెళ మని మధురానగరిలో మారు మ్రోగినది. యాదవులందరును కృష్ణునికి ఒక్క మారుగా జయ, జయ ధ్వానాలు పలికినాను.

విల్లు విరిగిన భయంకర ధ్వని రాజా మందిరములో ఉన్న కంసుని చెవులలో కూడా పడినది. సైనికులు పరుగు పరుగున ధనస్సు విరిగిన

విషయము కంసునికి తెలిపినారు. చాలా సంవత్సరాల క్రింద ఒక జ్యోతిష్కుడు రాజును కలిసి కంస రాజేంద్ర నీ రాజ మందిరములో ఒక శివ ధనుస్సు ఉన్నది. దానిని నీవు ఎప్పుడు జాగ్రత్తగా చూడవలెను . దాని విషయము నీవు ఎట్టి అశ్రద్ధ చేయవలదు. ఒకవేళ ఆ ధనుస్సు సహజముగా విరిగిన, ఎవరన్నా విరిచిన, విరిగిన అదే నీకు ఆఖరి రోజు. అది మొదలుగా కంసుడు ఆ ధనుస్సు దగ్గరికి ఎవరిని రానిచ్చే వాడు కాదు. ధనుస్సు రాజ ప్రాసాదములో ఉన్నది అనే విషయము తప్ప ఇంత వరకు దానిని ఎవరు చూడలేదు. ఒకరోజు నారద మహాఋషి కంసునితో నీవు ఎవరెవరినో పంపి కృష్ణుని చంపే ప్రయత్నము చేసే బదులుగా బలశాలివి అయిన నీవే స్వయముగా కృష్ణుని సంహరించి వచ్చును కదా. అప్పుడు దేవఋషి నారదుని సలహా మేరకు ధనుర్యాగము పేరట కృష్ణుని రప్పించే ప్రణాళిక ను సిద్ధము చేసినాడు. కానీ నారదుల వారు నీ చావుకు నీవే ముహూర్తము పెట్టుకున మని అన్నదాని కంసుడు గ్రహించ లేకపోయినాడు. ధనుర్ భంగముతో దిక్కులు పిక్కటిల్లునట్లు ధ్వని వ్యాపించగా అందరు కకావికలు అయినారు. ఇది ధనుర్ భంగము ధ్వని అని కంసుడు అనుకుంటుండగా బలరామకృష్ణులు, యాదవులు రాజభవనములోనికి అడుగు పెట్టినారు. కంసుడు కృష్ణుని పోల్చుకుని నీవేనా కృష్ణుడవు ఇక నా చేతిలో నీకు చావు మూడినది. కృష్ణుడు ఎవరి చేతులో ఎవరి చావు ఉన్నది తెలుసుకున బోతున్నావు. ఒక్క సారిగా కంసుని సమీపించి కనురెప్ప పాటులో కంసుని డొక్కలో పొడిచాడు కంసుడు విల విల లాడా సాగినాడు కృష్ణుడు వాని కిరీటమును పడగొట్టి జుట్టు పట్టుకుని ఈడ్చి క్రింద పడవేసినాడు. అంత వాని పొట్ట పైకి ఎగిరి బలముగా వాని చాతిపై బలమైన గుద్దు గ్రుద్దినాడు. ఆ గ్రుద్దులకు కంసుడు రక్తము కక్కుకున్నాడు. కంసుడు పెద్ద మూల్గు మూలిగి ప్రాణాలను వదలినాడు. వాని పెద్ద దేహము నేలపై పడిపోయినది. పరుగు పరుగున చెలికత్తెలు రాణి వాసమునకు పరుగెత్తి, కంసుని రాణులకు విషయము తెలిపినారు. రాణులు పరుగు పరుగున రాజ భవనానికి వచ్చి శవ రూపమున ఉన్న తమ భర్త దేహముపైపడి విలపించసాగినారు. కృష్ణుడు వారిని ఓదార్చి కంస మహారాజు ఎన్ని అరాచకాలు చేసిన విషయము

మీకు తెలుసును. రాణులు, మరి భార్యలు మీపట్ల కూడా అమానుషముగా ప్రవర్తించేవాడు. మీరు ఓపికతో భరించారు. మీ ఓపికను కూడా వాడు తనకు అనుకూలముగా ఉపయోగించుకున్నాడు. మీరు ఇక విముక్తులు అయినారు. అందుకు సంతృప్తి పడండి. మిగితా జీవితమూ మీ అత్తా మామలను సేవించి శేష జీవితమూ గడపండి. ఇదే నా సూచన .

అంత శ్రీ కృష్ణుడు యాదవులారా, మధురావాసులారా ఇక మీ కష్టాలు తీరినవి. నేను చెరసాలకు వెళ్లి, ఉగ్రసేన మాహారాజు గారిని ,మరి రాణి పద్మావతి ,నాతల్లి దేవకీ దేవిని ,తండ్రి వసుదేవుని విడిపించుక వస్తాను. అని చెరసాలకు వెళ్లి తన స్వహస్తాలతో విడిపించి తీసుకవచ్చినాడు. వారందరికీ మంగళ స్నానాలు చేయించి ఉగ్రసేన మహారాజును తిరిగి మధుర రాజ్యానికి పట్టాభిషేకుని గావించాడు. కంసుని పార్థివదేహానికి అంత్యక్రియలు ఏర్పాటు చేసినాడు. గంధర్వుడు రాణి పద్మావతి శాపాన్ని అనుభవిస్తున్న వాడు కంసుని మరణముతో శాపవిమోచనము కలిగినది. సంతృప్తిని పొందినాడు. గంధర్వ లోకానికి ప్రయాణము అయి తన లోకానికి చేరి ఇకనుండి గంధర్వులు ఎవరు కూడా తమ శక్తి,యుక్తులను తనలాగా పాడు పనులకు ఉపయోగించరాదని గంధర్వ లోకములో శాసనము చేసినాడు. కంసుడు మరణించగానే ఉద్యానవనములో శిలారూపమున ఉన్న అంటుడు మామూలు మనిషిగా అయినాడు. రాజా ప్రసాదానికి వచ్చి కృషునికి నమస్కరించి తన ధన్యవాదములు తెలిపినాడు. ఉగ్రసేన మహారాజు తన పునః పట్టాభిషేక సమయమున తానూ ఇదివరకు లాగా ప్రజా రంజకముగా పరిపాలన చేస్తానని వాగ్దానము చేసినాడు.

స్వస్తి ప్రజాభ్య పరిపాలయంతాం న్యాయేన మార్గెన మహీన్ మహిషా గో బ్రహ్మణేభ్య శుభ మస్తు నిత్యం లోకా సమస్తా సుఖినో భవంతు.

అనుబంధము 12

దేవకీ దేవి స్వగతము మరి మనోవేదన

బలరామకృష్ణులు తమ దేవికీమాతను, వసుదేవుని తీసుకుని బృందావనానికి వెళ్ళినారు. బృందావనానికి చేరిన తరువాత నందుడు, యశోద, రోహిణి దేవకీ వసుదేవుడు వసుదేవుని మరి ఇద్దరు భార్యలు భద్ర, మధిర గోకులంలో ఒకచోట కూర్చుని కబుర్లు చెప్పసాగినారు. దేవకీ యశోద, మరి రోహిణి మీరు చాలా అదృష్టవంతులు పిల్లల చిన్నప్పటి అల్లరి, ఆటాపాటా మురిపాలు అన్ని అనుభవించారు. నేను మాత్రము పిల్లలుకనే యంత్రము లాగా ఎనిమిది మందిని కన్నాను. కానీ వీరి మురిపాలు ముచ్చట్లు బుల్లిబుల్లి నడకలు వారి ఆలనాపాలన చూసే, భాగ్యానికి నోచుకోలేదు. ఇలా లోకములో నాలా ఎందరు తల్లులు క్షోభ అనుభవిస్తున్నారో తెలియదు. కారణము ఏదయినా కావచ్చును. కారణ బూతులు ఎవరైనను కావచ్చును. కానీ క్షోభ అనుభవించేది తల్లి మాత్రమే వారు కాదు కదా! వారు పరిస్థితులను సృష్టించి తామే సరి అయిన మార్గములో నడుస్తున్నామని అనుకుంటారు, విర్రవీగుతారు కానీ తల్లి అనుభవిస్తున్న క్షోభను అర్థము చేసుకునరు, అందుకు ప్రయత్నము కూడా చేయరు. నాలాంటి తల్లులందరికి జన్మజన్మలకు కూడా ఇలాంటి అనుభవము రాకూడదని నేను ఆ పరమేశ్వరుని కోరుకుంటున్నాను ప్రార్థిస్తున్నాను. రోహిణి నీవు అదృష్టవంతురాలివి మేము కారాగారము నుండి వచ్చిన తరువాత నీకు సుభద్ర పుట్టినది. నీకు మరలా పిల్లల ముచ్చట్లు మురిపాలు మరొకసారి తీరుతున్నవి. ఎనిమిదిమందిని కన్నాను కనుక ఇక గర్భసంచి పిల్లలను కనే స్థోమత కోల్పోయి ఉంటుంది. ఇక ఈ జన్మలో నా కోరిక తీరు భాగ్యము లేనట్లే. మరుజన్మ ఉన్నదో లేదో తెలియదు. అప్పుడు కూడా తీరుతుందని నమ్మకము లేదు. నా క్షోభను ఎవరు అర్థము చేసుకున లేరు.

స్వస్తి




కృతికర్త
గణపతి శంకర్ రావు పట్వారి - శ్రీమతి ప్రతిభ